

19వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

మంగళవారం 24-02-2026 పేజీలు: 23


# ఆపరేషన్స్ లంగ్స్ 3.0 ప్రారంభం

- సెల్లార్ లలో ఆక్రమణల తొలగింపు - జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు..

2వ పేజీలో







# టౌన్ ప్లానింగ్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

- పని చేయడం ఇష్టం లేకపోతే సెలవు పెట్టి వెళ్లిపోండి

2వ పేజీలో



# ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

- విశాఖ లో పరీక్షల నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు - గంట ముందే పరీక్ష కేంద్రాలలోకి అనుమతి



6వ పేజీలో

# హత్య కేసును చేధించిన పోలీసులు..

3వ పేజీలో

★ పోలీసుల అదుపులో ఆరిలోవ హత్య కేసు నిందితుడు శివ ★ పట్టపగలే మహిళ దారుణ హత్య ★ ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు ★ సిపి,క్రైండీసీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు ★ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడి పట్టివేత ★ చోరీ సొత్తు స్వాధీనం ★ ఒక్క రంగ్ కాల్ ప్రాణం తీసింది..



# మార్చి 25న ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

- ఏ యూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు

2వ పేజీలో




# నర్సీపట్నంలో భారీ గంజాయి స్వాధీనం

4వ పేజీలో

➤ ఒక కోటి19, లక్షలు విలువైన168 కేజీల గంజాయి స్వాధీనం ➤ ఐదుగురు వ్యక్తులు అరెస్టు ఇద్దరి పరారు ➤ రెండు బొలోరో వాహనాలు కారు బైకు 9 సెల్ ఫోన్లు స్వాధీనం ➤ భారీ గంజాయి కేసును చేదించిన పోలీసులను అభినందించిన ఎస్పీ డిఎస్పి



# భోగాపురం రెవెన్యూపై

3 లో

# ఏసీబీ పంజా




- పేరు చిట్టిబాబు.. అవినీతిలో బడాబాబు
- రైతు నుండి మూడు లక్షలకు వేశాడు గేలం
- రూ.లక్ష తోనే చిక్కాడు వలయం

# ఉగాది నాటికి టిడ్కో ఇల్లు సిద్ధం అందించేందుకు చేయండి

- టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ బి.సునీల్ కుమార్ రెడ్డి

2వ పేజీలో



# ఆపరేషన్స్ లంగ్స్ 3.0 ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ లో పలు జోన్ల పరిధిలో ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా సెల్లార్ / స్టిల్ట్ ఫ్లోర్‌లలో ఆక్రమించిన 7 ఆక్రమణలను సోమవారం తొలగించడం జరిగిందని జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఎ.ప్రభాకర్ రావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఇటీవల కమిషనర్ సెల్లార్లు లో ఆక్రమణలు సహించేది లేదని , సెల్లార్లు పార్కింగ్ కే వాడుకోవాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించిన నేపథ్యంలో సోమవారం నుండి సెల్లార్ లో ఆక్రమణల తొలగింపు పర్వం మొదలైంది. మహా విశాఖ నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు నగర పరిధిలో ప్రజలు, వాహనదారులు రోడ్లపై, ఫుట్ పాత్ లపై, బహిరంగ ప్రదేశాలలో వారి వారి వాహనాలను పార్కింగ్ చేస్తున్నందు వలన రోడ్లు ఇరుకునకు గురై ట్రాఫిక్ నకు అంతరాయం కలుగుతున్నందున ప్రజలు, వాహనదారుల ఇబ్బందులకు గురవుతున్నారని, వారి సౌకర్యార్థం వాణిజ్య సముదాయాలు, పలు అపార్ట్మెంట్ లలో సెల్లార్ / స్టిల్ట్ ఫ్లోర్‌లను పూర్తిగా కేవలం వాహనాలు నిలుపుకొనే సౌకర్యార్థం ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో ఆపరేషన్ లంగ్స్ 3.0 నేడు ప్రారంభించి నాలుగు జోనులలో 7 సెల్లార్ / స్టిల్ట్ ఫ్లోర్ల ఆక్రమణలను జివిఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పోలీస్ వారి సహకారంతో తొలగించడం జరిగిందని ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి తెలిపారు. ఆపరేషన్ లంగ్స్ 3.0 లో భాగంగా సౌత్ జోనులో 31వ వార్డు దాబాగార్డెన్స్ లో ఒక కమర్షియల్ షాప్, ఈస్ట్ జోనులో 17వ వార్డు యం.వి.పి.కాలనీ, సెక్టార్-×లో ఒక కమర్షియల్ షాప్, వెస్ట్ జోనులో 90వ వార్డు గవరవీధిలో రెండు విజిటబుల్ షాప్, 91వ వార్డు లో బుచ్చిరాజుపాలెం మెయిన్ రోడ్ వద్ద క్లోజేడ్ గ్రిల్స్ ను, 66 వ వార్డు గాజువాక మెయిన్ రోడ్డు నందు రెండు ఆక్రమణలు లక్ష్మీ షాపింగ్ మాల్ వద్ద తాత్కాలిక టైలరింగ్ షాప్, జిబిఆర్ షాపింగ్ మాల్ వద్ద షట్టర్ మరియు గోడలను తొలగించడం జరుగిందని చీఫ్ సిటీ ప్లానర్ తెలిపారు. నగరం లో ఆపరేషన్ లంగ్స్ 3.0 లో లో భాగంగా సెల్లార్ / స్టిల్ట్ ఫ్లోర్ల ఆక్రమణలను తొలగించడం జరుగుచున్నందున, ఇప్పటికే పలు సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్‌లలో పార్కింగ్ కోసం కాకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న దుకాణాలను వెంటనే స్వచందంగా ఆక్రమణదారులు తొలగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా జోనుల సహాయక ప్రణాళిక అధికారులు, ప్రణాళిక విభాగం సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టౌన్ ప్లానింగ్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

– పని చేయడం ఇష్టం లేకపోతే సెలవు పెట్టి వెళ్లిపోండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. పని చేయాలనే ఆసక్తి లేకపోతే సెలవు పెట్టి వెళ్లిపోవాలని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులకు స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న ఫిర్యాదులకు సరైన పరిష్కారం చూపడంలో విఫలమవుతున్న పది మంది అధికారులను సోమవారం కలెక్టరేట్‌కు పిలిపించి సమీక్షించారు. రెండుసార్లు మెమోలు జారీ చేసినప్పటికీ పనితీరులో మార్పు కనిపించకపోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రజల నుంచి అందుతున్న వినతులను సమగ్రంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. ఇటువంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పనితీరులో తక్షణ మార్పు రావాలని, లేకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

# మార్చి 25న ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

– ఏ యూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు

విశాఖఎడ్యుకేషన్, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం 91,92 సంయుక్త స్నాతకోత్సవం మార్చి 25వ తేదీన నిర్వహించనున్నట్లు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు నోటిఫికేషన్ విడుదల చేశారు. 25వ తేదీన ఉదయం 11 గంటలకు బీచ్ రోడ్ లోని ఏయు కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఈ స్నాతకోత్సవం జరుగుతుందిని, గతంలో దరఖాస్తు చేసిన వారందరూ ఈ స్నాతకోత్సవంలో పట్టాలను అందుకోనున్నారు. స్నాతకోత్సవ పట్టాలను స్వీకరించే వారు ఉదయం 10 గంటలకు ప్రాంగణానికి చేరుకుని తమకు కేటాయించిన స్థానంలో ఆసీనులు కావాలని సూచించారు. కార్యక్రమం పూర్తయిన తరువాత విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ముఖ్య అతిథి తదితరులు వెళ్లే వరకు వీరంతా తమ కేటాయించిన స్థానాల్లో ఉండాలని సూచించారు.

# ఉగాది నాటికి టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయండి

– టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ బి.సునీల్ కుమార్ రెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్: నగరంలో పేద, మధ్య తరగతి వారికి ప్రభుత్వం అందించే టిడ్కో గృహాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు ఉగాది నాటికి అందించేందుకు చర్యలు చేపట్టాలని టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ బి.సునీల్ కుమార్ రెడ్డి జీవీఎంసీ, టిడ్కో అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో టిడ్కో గృహాల పురోగతిపై జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, అదనపు కమిషనర్ పి ఎమ్.సత్యవేణి ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ నగరంలో పేద మధ్యతరగతి వారికి ప్రభుత్వం అందించే టిడ్కో గృహాల నిర్మాణ పనులను వేగవంతం చేసి ఉగాది నాటికి మేళా నిర్వహించి లబ్ధిదారులకు అందించేందుకు సర్వం సిద్ధం చేయాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. నగరంలో 36 లే అవుట్ లలో ఇప్పటికే 16 లేఔట్ ల లో 7344 టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేయడమైనదని, మిగిలిన పలు లేఔట్లలో టిడ్కో గృహాలు ఉగాది నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు సర్వం సిద్ధం చేయలన్నారు. టిడ్కో గృహాలు, లే అవుట్లలో నిర్మాణాలలో లోటుపాట్లను, అడ్డంకులను జోనల్ కమిషనర్లు, ఏపీడీలు ద్వారా అడిగి తెలుసుకున్నారు. బ్యాంకర్లు, ప్రైవేట్ ఫైనాన్స్ ఏజెన్సీలు, కాంట్రాక్టర్లు టిడ్కో గృహాల నిర్మాణంలో అవసరమైన ప్రత్యేక కార్యచరణ త్వరితగతిన చేపట్టి ఉగాది నాటికి లబ్ధిదారులకు ఇల్లు అందించేందుకు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. బ్యాంకర్లు ప్రత్యేకంగా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసేందుకు సహకరించాలన్నారు. కొన్ని లేఔట్లలో తలెత్తిన సమస్యలు, అడ్డంకులను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని జోనల్ కమిషనర్లకు ఆయన తెలిపారు. అలాగే రద్దయిన టిడ్కో గృహాలకు సంబంధించిన లబ్ధిదారులు చెల్లించిన సొమ్ములను వాపసు ఇచ్చేందుకు నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. నిర్మాణంలోనున్న టిడ్కో ఇళ్ళకు మౌలిక వసతుల కల్పన విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే నివేదిక రూపంలో జివిఎంసి కమిషనర్ కు అందజేసినట్లయితే వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ టిడ్కో గృహాలు లే అవుట్ లోని సమస్యలు ,అడ్డంకులు, ఇతర మౌలిక సదుపాయాలు వెంటనే తెలియపరచాలని జోన్ల కమిషనర్లను ఆదేశించారు. టిడ్కో గృహాలను మేళాలో లబ్ధిదారులకు అందజేసేందుకు మార్చి మొదటి వారం నాటికే సర్వం సిద్ధం చేయాలని, ఆ దిశగా జోనల్ కమిషనర్లు ప్రత్యేక సమయం కేటాయించి సంబంధిత లేఔట్లను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులు రుణాలను మంజూరు చేసేందుకు బ్యాంకర్లతో నిత్యం సమీక్షలు నిర్వహించి లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలన్నారు. టిడ్కో ఇంజనీర్లు, జోనల్ కమీషనర్లు, మెప్మా సిబ్బంది, యుసిడి ఎపిడిలు సంయుక్త కార్యాచరణ చేపట్టి ఉగాది నాటికి మేళా లో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ళను అందజేసేందుకు సంసిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఇంజనీర్లు, జోనల్ కమీషనర్లు, మెప్మా సిబ్బంది, యుసిడి ఎపిడిలు, పలు బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఇంద్రజాలికుల దినోత్సవ వేడుకలు




ఆరిలోవ, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్: ప్రపంచ ఇంద్రజాలికుడు పద్మశ్రీ.సీనియర్ పి.సి.సర్కార్ జన్మదిన ఫిబ్రవరి 23న ప్రపంచ ఇంద్రజాలికుల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం చినగదిలి లోని ప్రభుత్వ బాలికల వసతి గృహం లో ప్రపంచ ఇంద్రజాలికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు తొలుత పి.సి.సర్కార్ చిత్రపటానికి సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశ రావు.హోమ్ సూపరింటెండెంట్ నయోమి.పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలికలు చదువు తో.పాటు కళలలో కూడా రాణించాలని. హితవు పలికారు బాలల్లో శాస్త్రియ, దృక్పథం, ఆలోచనలు పెంపొందించే దిశగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇంద్రజాలం మూఢ నమ్మకాలు రూపుమాపడం లో సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల పట్నం కు చెందిన సీనియర్ ఇంద్రజాలికుడు ఎస్.కె.అన్వర్ బాషా మేజిక్ ప్రదర్శన నిర్వహించారు. గాలి లో పావురాలను ..ఎగురవేయడం జాతీయ జెండాను.సృష్టించడం ఖాళీ పుస్తకం లో బొమ్మలు తదితర ప్రదర్శనలు బాలలను ఆకట్టుకున్నాయి. అన్వర్ మాట్లాడుతూ వచ్చే వేసవి లో ఉచిత మేజిక్ శిక్షణ తరగతులు బాల వికాస్ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తామన్నారు. తనంతరం అన్వర్ ను.శాలువతో జ్ఞాపికతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో హోమ్ బాలలు.సిబ్బంది డాక్టర్ బాబ్జి..మహాలక్ష్మి.సునీతా తదితరులు పాల్గొన్నారు.

# ఈస్ట్ కోస్ట్ రైల్వే - వాల్టెర్ డివిజన్ లో వినూత్న చర్య

– లోకోమోటివ్‌లపై వాణిజ్య ప్రకటనలు – నాన్‌ఫేర్ రెవెన్యూ పెంపు దిశగా అడుగు



విశాఖపట్నం ఫిబ్రవరి 23,మేజర్ న్యూస్ : ఈస్ట్ కోస్ట్ రైల్వే కు చెందిన వాల్టెర్ డివిజన్ నాన్‌ఫేర్ రెవెన్యూ వనరుల పెంపు దిశగా మరో వినూత్న చర్యకు శ్రీకారం చుట్టింది. పది డబ్ల్యూఏపీ-7 ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లపై వాణిజ్య ప్రకటనల ప్రదర్శనకు మూడు సంవత్సరాల కాలానికి (2028 వరకు) ఒప్పందం కుదుర్చుకుంది. ఢిల్లీకి చెందిన ఒక క్యాటరింగ్ అండ్ హాస్పిటాలిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్‌కు ఈ కాంట్రాక్టును ఈ-ఆక్షన్ ద్వారా అప్పగించారు. ఈ ఒప్పందం ప్రకారం ప్రతి లోకోమోటివ్‌పై సుమారు 38.56 చదరపు మీటర్ల విస్తీర్ణాన్ని కమర్షియల్ ప్రకటనల కోసం కేటాయించారు. అనుమతించిన డిజైన్ల ప్రకారం లోకోమోటివ్‌లు రంగురంగులుగా, ఆకర్షణీయంగా, అందంగా అలంకరించబడనున్నాయి. దీంతో రైళ్లు ప్రజలకు మరింత ఆకట్టుకునే విధంగా మారనున్నాయి. ఈ కాంట్రాక్ట్ ద్వారా సంవత్సరానికి రూ.7 లక్షలకు పైగా లైసెన్సింగ్ ఫీజు లభించనుండగా, మొత్తం ఒప్పంద విలువ రూ.26 లక్షలకు పైగా ఉందని అధికారులు తెలిపారు. ఇది డివిజన్ నాన్‌ఫేర్ రెవెన్యూ ఆదాయాన్ని గణనీయంగా పెంచనుంది. ఈ సందర్భంగా వాల్టెర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా మాట్లాడుతూ, రైల్వే ఆస్తులను వినూత్నంగా వినియోగిస్తూ, భద్రతా ప్రమాణాలు మరియు ఆపరేషనల్ సామర్థ్యాన్ని కాపాడుతూ ఆదాయ వనరులను విస్తరించడం డివిజన్ లక్ష్యమని తెలిపారు. రోలింగ్ స్టాక్‌ను డైనమిక్ అడ్వర్టైజింగ్ ప్లాట్‌ఫార్మ్‌లుగా మార్చడం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేస్తూ, భారతీయ రైల్వే విస్తృత దృష్టికి అనుగుణంగా నాన్‌ఫేర్ రెవెన్యూ పెంపునకు తోడ్పడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు..

★ పోలీసుల అదుపులో ఆరిలోవ హత్య కేసు నిందితుడు శివ ★ పట్టపగలే మహిళ దారుణ హత్య ★ ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు ★ సిపి,క్రైండీసీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు ★ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడి పట్టివేత ★ చోరీ సొత్తు స్వాధీనం ★ ఒక్క రంగ్ కాల్ ప్రాణం తీసింది..

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

అరిలోవ లో పట్టపగలే హత్య.. విలువైన నగలు, నగదు చోరీ.. పోలీసులకు ఎటువంటి ఆధారం దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడు.. సవాల్ గా మారిన ఈ కేసును ఛాలెంజింగ్ గా తీసుకున్న పోలీసులు. పోలీసుల కన్నుగప్పి పది రోజులు పాటు వివిధ ప్రాంతాలలో తిరుగుతూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న నిందితుడు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎట్టకేలకు హత్య కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసిన పోలీసులు. ఈ కేసులో అద్భుత ప్రతిభ కనబరిచిన పోలీస్అధికారులకు ఉన్నత అధికారుల ప్రశంసలు. విశాఖ ఆరిలోవ ప్రాంతంలో ఈనెల 11వ తేదీన కాపు లక్ష్మీ అనే మహిళ దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. నిందితుడు పట్టపగలు ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో ఆ ఇంట్లోకి ప్రవేశించి ఆమెను దారుణంగా హత్య చేసి విలువైన బంగారు నగలు, భారీ మొత్తంలో నగదు దోచుకుని, ఆ ఇంటి నుంచి దర్జాగా బయటకు వచ్చి తప్పించుకున్న విషయం స్థానికంగా ఉన్న సిసి కెమెరాలలో రికార్డయింది. ముఖానికి మాస్క్ వేసుకోవడం వల్ల నిందితుడు ఎవరన్నది నిర్ధారించడం పోలీసులకు కష్టమయ్యింది. విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఈ కేసును సీరియస్ గా తీసుకున్నారు. వేగవంతంగా దర్యాప్తు సాగించి,ఈ కేసును ఛేదించి , నిందితుడిని అరెస్టు చేయాలని సిపి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.దీంతో డీసీపీ (క్రైమ్స్) కే.లత మాధురి, ద్వారక ఏసిపి అన్నెపు నరసింహమూర్తి, సీఐ సిహెచ్ మల్లేశ్వర రావు తో పాటు క్రైమ్ సీఐ చక్రధర్, ఎస్సైలు రాందాసు, హరికృష్ణ,ఆరిలోవ సిఐ భద్ర రావు ల నేతృత్వంలో ప్రత్యేక బృందాలు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాయి. సీసీటీవీ ఫుటేజ్, టవర్ డంప్, సి డి ఆర్ అనాలసిస్ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడు ఎవరన్నది గుర్తించడంతోపాటు హత్య చేసిన తర్వాత నుంచి పది రోజులపాటు ఎక్కడెక్కడ తిరిగాడన్నది నిర్ధారించడం జరిగింది. పోలీసులకు సవాల్ గా మారిన ఈ కేసును పది రోజుల తర్వాత ఎట్టకేలకు ఛేదించడం జరిగింది. నిందితుడు నేరం చేసిన తర్వాత ధన్ బాద్, కాశి, ఢిల్లీ వంటి ప్రాంతాలకు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. ఈనెల 22న రాత్రి విశాఖ రైల్వే స్టేషన్ లో అతనిని అదుపులోకి తీసుకున్నట్లు విశాఖ పోలీస్ అధికారులు వెల్లడించారు. విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, కోనేరు గట్టు గ్రామానికి చెందిన వంజరాపు శివ గంగరాజు అలియాస్ టాటూ శివ (34) ను నిందితుడిగా పోలీసులు గుర్తించారు. పోలీసులు విచారణలో వీరిద్దరికి ముందే పరిచయం ఉన్నట్లు తేలింది. ఒక రాంగ్ ఫోన్ కాల్ మృతురాలు కాపు లక్ష్మి అలాగే నిందితుడు శివ మధ్య స్నేహం పెరగడానికి కారణం అయింది. కొన్నాళ్లుగా వీరి మధ్య స్నేహం కొనసాగుతూ ఉంది. ఆన్లైన్ గేమ్స్ కు బానిస గా శివ భారీగా డబ్బు నష్టపోవడం జరిగింది.రూ.25 లక్షల రూపాయల మేరఅప్పులు కూడా చేయవలసి వచ్చింది. తనకు పరిచయం ఉన్న కాపు లక్ష్మి తనకు ఆర్థికంగా సహాయం చేస్తాదని భావించి నేరుగా ఆమెను కలిసి మాట్లాడటం జరిగింది. అతనికి ఆర్థికంగా సహాయం ఆమె నిరాకరించడంతో, ఇక చేసేది లేక ఆమెపై దాడి చేసి గొంతు నులిమి దారుణంగా హత్య చేశాడు. అనంతరం నగలు, నగదు అక్కడి నుంచి దోచుకెళ్లాడు. మృతురాలి భర్త తాను సాయంత్రం ఇంటికి వచ్చి చూసిన తర్వాత ఆమె విగత జీవిగా పడి ఉండటం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. తర్వాత రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిని పట్టుకునేందుకు వేట ప్రారంభించారు. ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి సుమారు రూ. 5,05,000 ల నగదు, ఒక బంగారు గొలుసు (సుమారు 16.10 గ్రాములు), బంగారు లక్ష్మీదేవి రూపులు, నల్ల పూసల దండ, బంగారు గాజులు, ఉంగరాలు, నేరానికి ఉపయోగించిన సెల్ ఫోన్ , మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. క్లిష్టమైన ఈ కేసును తక్కువ సమయంలో ఛేదించిన సిఐ చక్రధర్ రావు, ఎంవిపి, ద్వారక, ఆరిలోవ పోలీస్ స్టేషన్ల క్రైమ్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.




అరిలోవ హత్య.. చిక్కుముడి వీడింది..!!





# భోగాపురం రెవెన్యూపై ఏసీబీ పంజా

– తాసిల్దార్ కార్యాలయంలోనే ఏసీబీకి చిక్కిన వీఆర్వో చిట్టిబాబు

భోగాపురం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్: జిల్లాలో ఏ మారుమూల గ్రామాన్ని పరిశీలించిన అవినీతి ఊబిలో కూరుకుపోయిన భోగాపురం మండలం మరో మారు వెలుగులోకి వచ్చింది. ఓ రైతు భూములను మ్యుటేషన్ చేసేందుకు రూ 3 లక్షలకు పైగా డిమాండ్ చేసిన వీఆర్వో చివరికి లక్ష రూపాయలను రైతు నుండి తీసుకుంటుండగా నేరుగా ఏసీబీకి చిక్కి ఈ అవినీతి బాబు చిట్టాను బట్టబయలు చేశారు. అధికారులు తెలియజేసిన వివరాల ప్రకారం.. భోగాపురం మండలం సవరవిల్లి వీఆర్వో గా పని చేస్తున్న అంబటి రామ పైడిచిట్టిబాబు ఈయన చాకివలస సచివాలయ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టారు. మ్యుటేషన్ చేసేందుకు ఓ రైతు ఈయనను సంప్రదించగా రూ.3 లక్షలకు పైగా డిమాండ్ చేయడంతో రైతు కంగుతున్నాడు. కాళ్ళు, వేళ్ళు పట్టుకొని బ్రతిమాలగా చివరగా రూ.2.40 లక్షల ఒప్పందం కుదుర్చుకున్నాడు. మంగళవారం నేరుగా ఆ రైతు భోగాపురం తాసిల్దార్ కార్యాలయంలోనే వీఆర్ఓకి రూ.లక్ష రూపాయలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. అదే క్రమంలో అక్కడే ఉగ్ర సింహరూపంలో ఉన్న ఏసీబీ పంజా ఒక్కసారిగా వీఆర్వో పై పడి అవినీతికి ఆద్యం పోస్తున్న వీఆర్వో చిట్టిబాబును రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈయన గతంలో గుర్ల మండలంలో వీఆర్వోగా పనిచేసే ఇక్కడికి బదిలీపై వచ్చారు. వచ్చిన ఏడాదిలోని ఈయనపై ఇలాంటి అవినీతి మరకలు ఎన్నో వచ్చాయి. సవరవిల్లి గ్రామానికి చెందిన ఓ మహిళకు సంబంధించి భూ రికార్డులను సరి చేసేందుకు ఎక్కువ మొత్తాన్ని అడిగినట్లు బాధితురాలు నేరుగా ఫిర్యాదు చేసిన పరిస్థితి ఉంది. చాకివలస రెవెన్యూలో పలు భూలావాదేవీలకు సంబంధించి కొంతమంది రైతుల వద్ద నుంచి డబ్బులు గట్టిగా వసూలు చేసినట్లు పలువురు రైతులు సైతం ఆరోపిస్తున్నారు. భోగాపురంలో విమానాశ్రయం రావడంతో భూములకు రెక్కలు ఎప్పుడైతే పెరిగాయో దండుకో దోచుకో అన్నచందంగా రెవెన్యూ లో దిగువ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు కూడా వడి వట్టడం షరా మామూలుగా మారింది. ఇటీవలే డిప్యూటీ తాసిల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు ఆరోపణలు ఇంకా టేబుల్ మీద ఉంటుందని ఈ అవినీతి జలగ ఇలా ఆరాటం పడడంపై పలువురు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఈయనతో పాటు మండలంలో మరో ముగ్గురు వీఆర్వోలు దందా పెచ్చు మీరుతోందని, వీటన్నిటికీ ఉన్నతాధికారుల అభయహస్తం చాటునే జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.



# నేడు ఏయూ లో హెల్మెట్ ఫర్ లైఫ్ కార్యక్రమం



విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 23, మేజర్న్యూస్: ప్రజలలో హెల్మెట్ ధారణ ప్రాధాన్యతను తెలియజేస్తూ, ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను రక్షించే విధంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం సామాజిక బాధ్యతగా నేడు హెల్మెట్ ఫర్ లైఫ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య హరనాథ్ తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద నుంచి బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీలో భాగంగా వాహనం నడిపే వ్యక్తి, వెనకాల కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ ధరిస్తారు. హెల్మెట్ ధరించాల్సిన బాధ్యత, ఆవశ్యకతను సమాజానికి చాటి చెప్పే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం 11 గంటలకు ఏయూ పరిపాలన భవనం వద్ద ర్యాలీ ప్రారంభమై సిరిపురం కూడలి, ఆల్ ఇండియా రేడియో, రామకృష్ణ బీచ్ మీదుగా ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు వరకు సాగుతుంది . ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొంటారు.




# నర్సీపట్నం లో భారీగా గంజాయి స్వాధీనం

**- ఒక కోటి19, లక్షలు విలువైన168 కేజీల గంజాయి స్వాధీనం - ఐదుగురు వ్యక్తులు అరెస్టు ఇద్దరి పరారు - రెండు బొలేరో వాహనాలు కారు బైకు 9 సెల్ ఫోన్లు స్వాధీనం - భారీ గంజాయి కేసును చేదించిన పోలీసులను అభినందించిన ఎస్పీ డిఎస్పి**









**నర్సీపట్నం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ. నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ పర్యవేక్షణలో నర్సీపట్నం నియోజకవర్గ నాతవరం మండలం వెదురుపల్లి గ్రామం వద్ద కేడీపేట. నాతవరం పోలీసులు భారీ గంజాయి ను స్వాధీనం చేసుకున్నామని నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసుకు సంబంధించి వివరాలు డి.ఎస్.పి వెల్లడించారు. కేడీపేట ఎస్సై రిషికేశ్వరరావుకు అందిన సమాచారం మేరకు ఏజెన్సీ ఒరిస్సా ప్రాంతం కోటిపల్లి నుండి తమిళనాడు రాష్ట్రానికి గంజాయి సరఫరా జరుగుతుంది అని పోలీసులకు అందిన సమాచారం మేరకు పై అధికారులకు సమాచారం అందించి పటిష్ట నిఘాతో గంజాయి ముద్దాయిలను పట్టుకున్నామని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. ముందస్తు ఒప్పందం ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి 168 కేజీలు గంజాయిను. రవాణా చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నారని వారికి సప్లై చేయడానికి ప్రత్యేక అరలు తయారు చేయించిన రెండు బొలేరో వాహనాలలో ప్రత్యేక అరలు అమర్చి బైకు కారుతో పైలెట్గా వెళుతూ పట్టుబడ్డారని తెలిపారు. ప్రధమ ముద్దాయి గా ఉన్న గుళ్ళుపల్లి హరిబాబు బీఎస్సీ కంప్యూటర్స్ చదివి మంచి తెలివితేటలతో వ్యవహరిస్తూ గంజాయిని స్మగ్లింగ్ చేస్తున్నాడని తెలిపారు. ముద్దాయి హరిబాబు గంజాయి వ్యాపారం లో లాభాలు పొంది బొలెరో వాహనాలను కొనుగోలు చేసి అరలుగా తయారు చేయించి దావీదుకు. బొంజు బాబుకు. ఇచ్చి ప్రథమ ముద్దాయి వాయిదాలు చెల్లిస్తున్నాడని తెలిపారు. గతంలో గంజాయి కేసులో ముద్దాయిగా అరెస్టై జైల్లో ఉన్న హరిబాబు ఏజెన్సీ ప్రాంతాల వ్యక్తులతో సంబంధాలు పెట్టుకుని జైలు నుంచి బయటకు వచ్చి ఏజెన్సీ వారి పేరు మీద కీప్యాడ్ సెల్ ఫోన్లు కొనుగోలు చేసి గంజయి వ్యాపారం నిర్వహిస్తున్నాడని తెలిపారు. హరిబాబు ఇప్పటికీ 12సార్లు గంజాయి రవాణా చేసినట్లు విచారణలో తేలిందని తెలిపారు. ఒరిస్సా ప్రాంతంలో కేజీ పదివేల రూపాయలకు కొనుగోలు చేసి తమిళనాడులో 50000 కు అమ్ముతున్నాడని తెలిపారు. బొలెరో వాహనాలలో ఒక వాహనంలో 40 ప్యాకెట్లు మరొక వాహంలో 40 ప్యాకెట్ లు లు మొత్తం 80 ప్యాకెట్లను ప్రత్యేకంగా తయారు చేయించిన బొలెరో వాహనాలలో అరలలో అమర్చి గంజాయి రవాణా చేస్తూ ఐదుగురు వ్యక్తులు.నాతవరం మండలం వెదురుపల్లి వద్ద పట్టు పడ్డారని ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేశామని ఇద్దరు వ్యక్తులు పరారు అయ్యారని వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. మొత్తం ప్రాపర్టీ విలువ ఒక కోటి 19 లక్షలు కాగా. రెండు బోలేరో వాహనాలు. కారు. బైకు 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో గుల్లిపల్లి హరిబాబు. బోండా ప్రభాకర్ రావు వంతల దావీదు. కొర్ర బొంజు బాబు. వంతల దుర్గారావు ఉన్నారు. పరారీలో ఉన్నవారు మాచవరపు ప్రసాద్ వంతల ఏలియా ఉన్నారని వారిని త్వరలోనే పట్టుకుంటామని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. ముద్దాయిల పీడీ యాక్ట్ ద్వారా ఆస్తులు జప్తు చేస్తామని డిఎస్పి తెలిపారు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిని డీఎస్పీ శ్రీనివాసరావు అభినందించారు. ఎస్పీ త్వరలో జరిగే రివ్యూ మీటింగ్ లో సిబ్బందిని సత్కరిస్తారని తెలిపారు. ఆపరేషన్ లో నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్. రేవతమ్మ కేడీపేట ఎస్సై రిషికేశ్వరరావు. నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు. హెచ్ సి గిరిబాబు. పోలీస్ సిబ్బంది కిషోర్ శరత్ సత్యనారాయణ వరహాలు నరేష్. సహదేవుడు తదితర సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

## ఎం వి ఆర్ తనయుడు రాజేష్ ను కలసిన గౌరీ పరమేశ్వరి ఉత్సవ కమిటీ సభ్యులు



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** కశింకోటలోని గైరమ్మ జాతర ఘనంగా నిర్వహించిన నేపథ్యంలో ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న గౌరీ పరమేశ్వరుల దేవాలయంలో కొలువై ఉన్న.. గౌరీపరమేశ్వరుల అనుపు మహోత్సవాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తికావడంతో ఆలయ ప్రతినిధులు సోమవారం పట్టణంలోని నరసింగ రావుపేట పరిధిలో గల ఎం వి ఆర్ ప్రధాన కార్యాలయానికి విచ్చేసి, ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్ )తనయుడు ముత్యాల రాజేష్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసారు.పండుగను విజయవంతంగా నిర్వహించడంలో ఎం వి ఆర్ ఇచ్చిన భరోసాకు, సహకారానికి వారు రాజేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.గౌరమ్మ పండుగను ఈసారి ఎంతో భక్తి శ్రద్ధలతో, గ్రామ ప్రజల ఐక్యతను ప్రతిబింబించేలా నిర్వహించామని ఆలయ ప్రతినిధులు రాజేష్ బాబు కు తెలిపారు. పండగలో యువత, మహిళలు, పెద్దలు అందరూ కలిసి పాల్గొనడం విశేషమని చెప్పారు. దీనిలో భాగంగా కమిటీ సభ్యులు రాజేష్ బాబుకు సాలువా కప్పి జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు వేగి వెంకట్రావు, వేగి గోపి, పెంటకోట రాము, సాయి సతీష్, దొరబాబు లతో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

**- భూసంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించాలి - పి జిఆర్.ఎస్ కు-175, రెవెన్యూ క్లినిక్ కు- 256 అర్జీలు : జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని. పి జి ఆర్ ఎస్, రెవెన్యూ క్లినిక్ లకు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం-1 , 2 లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్ లు జిల్లాలో వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజను, మండల, గ్రామ స్థాయి లలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారు నికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖ కు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 175, రెవిన్యూ క్లినిక్ లో 256 అర్జీలు మొత్తం 431 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి, బి జె ఆర్ ఎస్, ఎన్ ఎ ఓ బి, ఎ పి ఐ ఐ సి, ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, మనోరమ, రామ మాణి, అనిత, సిపిఓ జి. రామారావు, డ్వామా, మెప్మా, ఐ సి డి ఎస్, గృహ నిర్మాణ పథక సంచాలకులు శిస్టు రవీంద్ర, కె సరోజినీ, సూర్య లక్ష్మి, శ్రీనివాస్, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి.సుదీర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు



# ఇంటర్ విద్యార్థి అదృశ్యం

**- ఆచూకి తెలిసిన వారు సమాచారం ఇవ్వాలి - బాలుడి కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు**

**కశింకోట(అనకాపల్లి), ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తాళ్లపాలెం గ్రామానికి చెందిన మంత్రి భవాని శంకర్ (తండ్రి: అర్జున్ రావు) అనే బాలుడు అదృశ్యమైన విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మనోజ్ కుమార్ తెలిపారు. మంత్రి భవాని శంకర్ ప్రస్తుతం అనకాపల్లిలోని నారాయణ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడన్నారు. ఈ నెల 19వ తేదీన కాలేజీకి వెళ్లిన అనంతరం సాయంత్రం ఇంటికి తిరిగి రాలేదు. అప్పటి నుండి అతని గల్లంతైన విషయమై కుటుంబ సభ్యులు గ్రామ పరిసర ప్రాంతాలలో, బంధువుల ఇళ్లలో అన్వేషించినప్పటికీ ఆ బాలుడు కనిపించలేదు. దీనితో అతని తండ్రి అర్జున్ రావు కశింకోట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. బాలుడి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి శోధన చర్యలు చేపట్టబడుతున్నామన్నారు. ఎవరైనా మంత్రి భవాని శంకర్ గురించి సమాచారం తెలిసిన పక్షంలో సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా కశింకోట పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందిగా ప్రజలను కోరడమైనదన్నారు.






## రెండో రోజు పోటెత్తిన భక్తులు





**చీపురుపల్లి ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్) :** శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర రెండోరోజు సోమవారం భక్తులు పోటెత్తారు. ఉదయం ఐదు గంటల సమయంలో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ మండపంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ మండపంలో రామలింగాపురం గ్రామ బృందం ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. జాతర సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## అంగన్వాడీ వర్కర్లకు సంక్షేమ పథకాలు వర్తింప జేయాలి



**గుర్ల,ఫిబ్రవరి23 (మేజర్ న్యూస్) :** అంగన్వాడీ వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప జేయాలని,తమ డిమాండ్ల నెరవేర్చాలని అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. సిఐటియు నాయకులు అంబల్ల గౌరినాయుడు మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్లుకు సంక్షేమ పథకాలు అమలు లో అన్యాయం చేశారని తక్కువవేతనం తీసుకొని శ్రమ ఎక్కువ అవుతుందని. గుర్తు చెసారు. ప్రభుత్వం వారి శ్రమను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని, అలాగే గ్రాడ్యుటి ని అమలు చేయాలని,మే నెల లో వేసవి సెలవులు ను వర్తింపజేయాలన్నారు.ప్రభుత్వం వెంటే స్పందించి అంగన్వాడీ వర్కులు డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా అంగన్వాడి లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వరలక్ష్మీ. అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు రహదారిపై విద్యుత్ కాంతుల ప్రారంభం చేసిన ఎమ్మెల్యే బేబి నాయన



**రామభద్రపురం మేజర్ న్యూస్ :** రామభద్రపురం మేజర్ పంచాయతీ బైపాస్ రహదారి వద్ద పంచాయతీ నిధులతో 10 లక్షలు వెచ్చించి సర్పంచ్ విద్యుత్తు లైట్లను ఏర్పాటు చేశారు ఈ పనులను ఎమ్మెల్యే బేబీ నాయనా ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో బైపాస్ రహదారి వద్ద కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రహదారి పక్కన విద్యుత్ లైట్లు గ్రామాల్లో సిసి రోడ్లు కాలువలు కోట్లాది రూపాయలతో నిర్మాణం చేయడం జరిగిందన్నారు మారుమూల ప్రాంతాల్లో తారు రోడ్లు నిర్మాణం చేయడం జరిగిందన్నారు రామభద్రపురం మేజర్ పంచాయతీలో చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని పంచాయతీ పాలకవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు చింతల చిన్నమ్మ తల్లి వెంకటి రామినాయుడు, నల్ల భాస్కర్ రావు కేతిరెడ్డి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి - సభాస్థలిని పరిశీలించిన కలెక్టర్





**చీపురుపల్లి, (విజయనగరం), మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ నెల 28 న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కోసం సీఎం జిల్లాకు రానున్న నేపథ్యంలో, చీపురుపల్లి మండలం రావివలస సమీపంలోని పైలపేట వద్ద ఏర్పాటు చేయనున్న సభా ప్రాంతాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. అందుకు అధికారులు సిద్ధం చేసిన మ్యాపులను, ఆ ప్రాంతాన్ని, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్,. ఏఎస్పీ సౌమ్యలత, ఇతర అధికారులతో చర్చించి, గ్రామ సమీపంలోని లేఅవుట్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని, అక్కడికి దగ్గరలోని ఖాళీ స్థలంలో బహిరంగ సభను నిర్వహించాలని సూచించారు. అలాగే ఈ ప్రాంతాన్ని కలుపుతూ ప్రతిపాదించిన, నిర్మాణంలో ఉన్న రహదారులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యటనలో ఇంచార్జి ఆర్డీవో ప్రమీల గాంధీ, పీఆర్, ఆర్ అండ్ బి ఎస్ఈలు శ్రీనివాసరావు, కాంతిమతి, రెవెన్యూ, పోలీసు, సర్వే శాఖ అధికారులు, మండల అధికారులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల జూట్ మిల్ కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల నియోజకవర్గంలోని చారిత్రాత్మక నెల్లిమర్ల జూట్ మిల్ కార్మికుల దీనస్థితిపై నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సోమవారం అసెంబ్లీలో గళమెత్తారు. స్పీకర్ ద్వారా కార్మిక శాఖ మంత్రి వసంశెట్టి సుభాష్ దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకువెళ్లారు. వారికి తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం రాకముందు ఏర్పాటు చేసిన నెల్లిమర్ల జ్యూస్ మిల్ వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తుంది. ఈ మిల్లు గత కొన్నేళ్లుగా సరైన నిర్వహణ లేక కునారిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారిన తర్వాత మిల్లును తెరిపించినప్పటికీ, అక్కడ కనీసం ఒక జనరల్ మేనేజర్ కూడా లేకపోవడం శోచనీయమన్నారు. గత పదేళ్లుగా దాదాపు 1600 మంది కార్మికులకు పీఎఫ్, గ్రాట్యుటీ చెల్లింపులు చేయలేదని సభదృష్టికి తెచ్చారు. బకాయిలు రాక ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటికే 100 మంది కార్మికులు మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. కార్మికుల వేతనం నుండి ఈఎస్ఐ కట్ చేస్తున్నప్పటికీ, యాజమాన్యం ఆ సొమ్మును చెల్లించకపోవడం వల్ల కార్మికులకు మెడికల్ సదుపాయాలు అందడం లేదని మండిపడ్డారు. బెనిఫిట్స్ ఇవ్వకుండా కార్మికులను రకరకాలుగా వేధిస్తున్నారని, 2000 మంది కార్మికుల సమస్యలు వినే నాధుడే లేదని ఆమె చెప్పారు. ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, కార్మిక శాఖ ద్వారా విచారణ జరిపించి వేల కుటుంబాలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి విజ్ఞప్తి చేశారు.

# మాధవమ్మ నిధులు కొవ్వాడలో అభివృద్ధి పరుగులు

### కోట్ల ఇలాకాలో రూ.2 కోట్ల విలువైన సిసి రహదారులు, డ్రైన్లు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** స్వర్ణ రాష్ట్రం 2047 కి పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలని కూటమి ప్రభుత్వం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పటికీ కొవ్వాడ పంచాయతీ మాత్రం మౌలిక సదుపాయాలతో పాటు సిసి రహదారులు డ్రైన్ల విషయంలో మాత్రం శత శాతం అభివృద్ధి చెందిందనే చెప్పుకోవాలి. కొవ్వాడ పంచాయతీలో రాజకీయాల కతీతంగా నా పంచాయతీ ప్రజలు అభివృద్ధి చెందాలన్నా ఉద్దేశంతో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆశీస్సులతో ఉపాధి హామీ నిధుల ద్వారా రూ.2 కోట్ల విలువైన సిసి రహదారులతో పాటు కాలులను కూడా నిర్మాణాలు చేపట్టి పంచాయతీ రూపురేఖలే జనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచు కోట్ల రఘు మార్చేస్తున్నారు. గతంలో రఘు తన సొంత నిధులతో నిస్వార్ధంగా పలు రహదారులను, స్మశానాలను అభివృద్ధి చేసి ప్రజల తమన్ననలను పొందిన రఘు తాజాగా రెండు కోట్ల విలువైన సిసి రహదారులతో పాటు డ్రైవింగ్ అభివృద్ధి పనులు పరుగులు పెట్టించడం ద్వారా రాష్ట్రంలో ఉన్న పల్లెలకే రోడ్ మోడల్ గా నిలిచిపోతున్నారు. పంచాయతీని సుందరీకరణ గల గ్రామంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో వీధులను వెడల్పు చేసి రహదారులను నిర్మించడమే కాకుండా కల్లాలకు సైతం రహదారులను నిర్మించి ఆదర్శ గ్రామంగా రఘు అభివృద్ధికి నాంది పలుకుతున్నారు. పంచాయతీలో ఏ మూల చూసినా రహదారి లేదు అన్న భావన రాకుండా మొత్తం పంచాయతీ యావత్తు 20 నుంచి 30 కిలోమీటర్ల మేర రహదారులతోపాటు డ్రైన్లను నిర్మించి పంచాయితీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడంతో రఘు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కొవ్వాడతోపాటు న నెల్లిమర్ల నియోజకవర్గం మొత్తం కొవ్వాడ పంచాయతీ అభివృద్ధి పనులను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రఘు చేపడుతున్న అభివృద్ధి పనులు వలన పంచాయతీలో ఉన్న వీధులతో పాటు తమ పంట పొలాలకు కూడా రహదారులు నిర్మించడం వలన భూములకు విలువ పెరగడమే కాకుండా రఘు అందిస్తున్న సేవలు తరతరాలుగా గుర్తుండిపోతారని స్థానికులు హర్షాత్రేఖాలను వ్యక్తం చేస్తున్నారు.





# మహిళా పోలీస్ స్టేషన్‌కు ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన అంబేద్కర్

**మధురవాడ, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో మహిళల భద్రతకు మరింత బలాన్ని చేకూర్చే కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర పోలీసు విభాగంలో ఇటీవల జరిగిన అధికారుల బదిలీలు, నియామకాల నేపథ్యంలో విశాఖ మహిళా పోలీస్ స్టేషన్‌కు అసిస్టెంట్ పోలీస్ కమిషనర్‌గా సి. హెచ్. అంబేద్కర్ సోమవారం ఉదయం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలే ముగ్గురు డీఎస్పీలకు పోస్టింగులు ఇస్తూ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేయగా, ఆ క్రమంలోనే ఈ నియామకం జరిగింది. ఏడాది గా ఇంచార్జ్ వ్యవస్థతో కొనసాగుతున్న మహిళా పోలీస్ స్టేషన్‌కు పూర్తి స్థాయి అధికారి రావడం హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే అంబేద్కర్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు. మహిళలపై జరుగుతున్న నేరాల విచారణలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదు మా దృష్టిలో ముఖ్యమే. బాధిత



మహిళలకు న్యాయం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటాం. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరికి ఆత్మవిశ్వాసం కలిగించే విధంగా వ్యవహరిస్తాం, అని అంబేద్కర్ పేర్కొన్నారు. మహిళలపై వేధింపులు, కుటుంబ హింస వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. మహిళా భద్రతను బలోపేతం చేయడంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు, సలహా శిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కేసుల పరిష్కారంలో పారదర్శకత, వేగం, సున్నితత్వం అనే మూడు అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. పూర్తి స్థాయి ఏసీపీ బాధ్యతలు చేపట్టడంతో మహిళా పోలీస్ స్టేషన్ పనితీరు మరింత మెరుగుపడుతుందని నగర ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మహిళా బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా కొత్త అధికారి ముందుకు సాగనున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి.

# ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

**పెద గంట్యాడ, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లాలో సోమవారం నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సుమారు 81,000 మందికి పైగా విద్యార్థులు 85 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నారు. కఠిన నిబంధనలు, పటిష్టమైన ఏర్పాట్లు, ఒక్క నిమిషం రూల్‌తో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు కొనసాగాయి. ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. విశాఖపట్నంలో 85 కేంద్రాల్లో, 40,165 మంది ప్రథమ, 40,836 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 81,001మంది పరీక్షలు రాస్తున్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని స్పష్టం చేశారు. దీంతో చాలా మంది విద్యార్థులు ఇంటి నుంచి పరీక్ష కేంద్రాల వద్దకు త్వరగా బయలుదేరినప్పటికీ ట్రాఫిక్ ఇబ్బందులు తప్పలేదు. నగరంలోని చాలా ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీ కారణంగా విద్యార్థులు ప్రయాణిస్తున్న బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు చిక్కుకుపోయాయి. ఒకపక్క పరీక్ష సమయం అవుతుండగా, మరోపక్క ట్రాఫిక్ లో ఇరుక్కున్న వాహనాలు కారణాంగా తాము ఈరోజు పరీక్షలు రాసే అవకాశం లేదంటూ వాపోయారు. అయితే చాలా మంది విద్యార్థులు ఇంటి నుంచి త్వరగా బయలుదేరడంతో ట్రాఫిక్ లో ఆలస్యం అయినప్పటికీ అనుకున్న సమయానికే పరీక్ష కేంద్రాలకి చేరుకోవడం జరిగింది. దీంతో హమ్మయ్య అంటూ వారు ఊపిరి పీల్చుకోవడం జరిగింది. ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో ఉదయం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలంటూ తల్లిదండ్రులు విన్నవించుకుంటున్నారు. అలాగే ఒక్క నిమిషం లేట్ అయితే పరీక్ష కేంద్రాలలోకి రానివ్వబోమంటూ ఆదేశాలు ఇవ్వడం సరికాదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా జరిగేలా ప్రభుత్వం ,పోలీస్ యంత్రాంగం, విద్యాశాఖ తగు చర్యలు తీసుకోవాలంటూ అభ్యర్థిస్తున్నారు. ఇదిలా ఉండగా మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, క్యాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించేది లేదని తేల్చి చెప్పడంతో వాటిని వెనుక తీసుకెళ్లడానికి విద్యార్థులు ఎవరు సాహసించలేదు. అల్లూరి సీతారామరాజు జిల్లాతో కలిపి, పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, సీసీ కెమెరాల నిఘా, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. పరీక్షలను పారదర్శకంగా, నిక్కచ్చిగా నిర్వహించేందుకు ప్రత్యేక ఫ్లయింగ్



స్క్వాడ్లు పర్యవేక్షిస్తున్నాయి. అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఈ పరీక్షలు కొనసాగుతున్నాయి. తెల్లవారు 7 గంటల నుంచి పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల సందడి నెలకొంది. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభం కావాల్సి ఉండగా, అభ్యర్థులను గంట ముందు నుండే కేంద్రాల్లోకి అనుమతించారు. ఈ ఏడాది పరీక్షలను ఎటువంటి మాల్ ప్రాక్టీస్ లేదా లీకేజీలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖ అన్ని చర్యలు తీసుకుంది. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రవాణా శాఖ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. రీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘాతో పాటు, ఇన్విజిలేషన్ ప్రక్రియను కూడా ఉన్నతాధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత కోసం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, ఏవైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించాలని అధికారులు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1537 పరీక్షా కేంద్రాలలో సుమారు 10.57 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది ఫలితాలను కూడా రికార్డు సమయంలో విడుదల చేసేందుకు బోర్డు ప్రణాళికలు సిద్ధం చేసింది.

## సౌత్ జోన్ చెస్ విజేతలుగా తమిళనాడు జట్లు



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయు) ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా గత మూడు రోజులగా జరుగుతున్న దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం (చెస్) పోటీలను సోమవారం ముగిసాయి. పోటీలలో దక్షిణ భారత దేశం నుంచి 80 విశ్వవిద్లాయాల జట్లు పాల్గొనగా తమిళనాడు విశ్వవిద్యాలయాల జట్లు పూర్తి ఆధిపత్య కనబరిచి వరస స్థానాలలో విజయం సాధించాయి. పోటీలలో అన్ని రౌండులు పూర్తి అయ్యేసరికి యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ ప్రథమ విజేతగా, ఎస్.ఆర్.ఎమ్ విశ్వవిద్యాలయం ద్వితీయ విజేతగా, భారతీయార్ విశ్వవిద్యాలయం తృతీయ స్థానంలో, పెరియార్ విశ్వవిద్యాలయం నాలుగవ స్థానంలో నిలిచాయి. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం కేంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తీక్, లక్ష్మీభాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పిజికల్ ఎడ్యుకేషన్ డీన్ (గాల్వియర్) కృష్ణకాంత్ సాహు విజేతలకు బహుమతులు అందజేశారు. పోటీలకు ఛీఫ్ ఆర్బిట్రేటర్‌గా జి.వి.కుమార్, సహయ ఆర్బిట్రేటర్‌లుగా ప్రసాద్, శ్రీకాంత్‌లు వ్యవహరించారు. ఈ పోటీలకు లక్ష్మీభాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పిజికల్ ఎడ్యుకేషన్ డీన్ (గాల్వియర్) కృష్ణకాంత్ సాహు పరిశీలకులుగా వ్యవహరించారు. గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరక్టర్ జి.శ్రీనివాస్, గీతం క్రీడా విభాగం సీనియర్ మేనేజర్ కె.తపశ్వి విజేతలను అభినందించారు.

# తాసిల్దార్‌కి మూట ముట్టిందా...?

### - 123 ప్రభుత్వ భూమి కబ్జా వెనుక హస్తము ఎవరిది..?

### - తాసిల్దారు చుట్టూ తిరుగుతున్న కబ్జా వ్యవహారం

### - పెందుర్తిలో గోపీల గోలెంటో..?



**పెందుర్తి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** పెందుర్తి తాసిల్దారు కార్యాలయం పరిధి ప్రకాష్ నగర్ 97వ వార్డు పెందుర్తి పోలీస్ స్టేషన్ దిగువదారి,తాసిల్దార్ కార్యాలయమునకు కూత వేటు దూరంలో సర్వే నెంబరు 123 ప్రభుత్వ స్థలంలో నిర్మాణం కొనసాగుతుంది గతంలో 10-10-2024 ఈ స్థలము పార్కు స్థలమని 38 మందితో సంతకాలు చేసి పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ నిర్మాణాన్ని గత తాసిల్దార్ నిలిపివేయడం జరిగినది ఇప్పుడు ఈ ప్రభుత్వ స్థలంలో నిర్మాణం ఎలా కొనసాగుతుందని స్థానికులు ప్రశ్నిస్తూ ఉన్నారు ఇప్పుడున్న తాసిల్దార్ కబ్జా రాయులకు పూర్తి సహాయ సహకారాలు అందించారని స్థానికులు వాదన కొంతమంది స్థానిక పాత్రికేయులతో ఈ కబ్జా కి తెరలేపినట్టు విశ్వాసనీయ సమాచారం పెందుర్తి తాసిల్దార్ వెంకట అప్పారావు123 సర్వే నెంబరులో జరుగుతున్నవంటి నిర్మాణాన్ని నిలుపువేసామని నోటీసులు జారీ చేశామని తెలిపిన మాటల్లో వాస్తవం లేదని తాసిల్దార్ బూటకం మాటలు తెలియపరిచారని నేడు ఇక్కడ నిర్మాణం జరుగుతున్న ఎందుకు మౌనం వహిస్తున్నారు అన్న సంగతి ప్రజలు తెలియపరచాలని ఈ కబ్జా వెనక తాసిల్దార్ హస్తం ఉందా అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ ఆస్తులు కాపాడవలసిన రెవెన్యూ యంత్రాంగం కబ్జారాయులకు అండదండలు అందిస్తే రాజ్యాంగ బద్ధమైన ఉద్యోగాల సైతం తాకట్టు పెడుతున్న ఇటువంటి అధికార తీరు చూసి స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పెందుర్తి రెవిన్యూ పరిధిలోగల ప్రభుత్వ భూములు ఇంకెన్ని మాయమైపోతాయో అని స్థానికులు అంటున్నారు ఈ యొక్క తాసిల్దార్ పనితీరు అసంతృప్తిగా ఉందని స్థానికులు తెలియపరుస్తున్నారు జిల్లా కలెక్టర్ ఆర్డీవో 123 ప్రభుత్వ భూమి లో జరుగుతున్న కబ్జాను నిలిపివేసి ప్రభుత్వ భూమిని స్వాధీన పలుచుకోవాలని కబ్జాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కలెక్టర్,ఆర్డీవోను ను డిమాండ్ చేస్తున్నారు

# ఘనంగా కవలల దినోత్సవం



**పెద గంట్యాడ, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** నగరంలో ఉన్న ఫ్రైడ్ సమావేశ మందిరంలో ఆదివారం కవలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామ--లక్ష్మణ సోదరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 50 మంది కవలలు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై సందడి చేశారు. అంతర్జాతీయ కవలల దినోత్సవం సందర్భంగా ఒక్కచోట చేరిన కవలలు తమ ప్రతిభను ప్రదర్శించారు. ర్యాంప్ వాక్, క్యాట్ వాక్ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఒకే తరహా దుస్తుల్లో, ఒకే శైలిలో అలంకరించుకున్న కవలలు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. చిన్నారుల నుంచి యువత వరకు అన్ని వయసుల కవలలు పాల్గొని ఆటపాటలతో ఉత్సాహాన్ని నింపారు. వేదికపై నిర్వహించిన వినోద కార్యక్రమాలు హాజరైన వారిని కట్టిపడేశాయి. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుటుంబ సభ్యులు, ఆహ్వానితులు, నిర్వాహకులు ఈ వినూత్న వేడుకను మరపురానిదిగా మార్చారు. కవలల మధ్య స్నేహబంధాలను బలోపేతం చేయడం, పరస్పర పరిచయాలను పెంపొందించడం ఈ వేడుక ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

# ఎవరిని కలసిన ఎర్రన్న పేరే ముందు : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**- శ్రీకాకుళంలో వాడవాడలా ఎర్రన్న 69వ జయంతి.**

**- జోహార్ ఎర్రన్న అంటూ నినదించిన సిక్కోలు.**

**- ఎర్రన్న ఆశయ సాధనకు కృషి చేస్తున్నా : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.**

**- సాగునీరు, ఉపాధి జిల్లాకు చేరువ చెయ్యడమే ఎర్రన్న ఆశయం.**

**- ఆ దిశగా విశేష కృషి, త్వరలో ఫలాలు.**



**శ్రీకాకుళం ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ :** గల్లీ నుండి డిల్లీ వరకు.. ఎర్రన్న స్థానం ఎప్పుడూ ప్రత్యేకమైనది అని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. తన తండ్రి దివంగత ఎర్రంనాయుడు 69వ జయంతి సంధర్భంగా శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా జరిగిన పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. తొలుత తన స్వగృహంలో ఎర్రంనాయుడు చిత్రపటానికి అనంతరం, ఎనబై అడుగుల రహదారి, ఏడు రోడ్ల కూడలి, ప్రజా సదన్ కార్యాలయం, సింహద్వారం కూడలి, పెద్దపాడు కూడలి, నిమ్మాడ కూడలి లో ఎర్రంనాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నిమ్మాడ లోని ఎర్రన్న ఘాట్ లో కుటుంబ సభ్యులతో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జోహార్ ఎర్రన్న నినాదాలతో శ్రీకాకుళం జిల్లా మారుమ్రోగింది. ఈ సందర్భంగా మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. ఎర్రన్న జ్ఞాపకాలను తమ భుజాలపై మోస్తున్న ఆయన అభిమానులకు ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఎర్రన్న నాయకత్వం ఎప్పుడూ ఆదర్శప్రాయం అని.. ఆయన రాజకీయ ప్రవేశంతో ఎన్నో మార్పులు చూశామని అన్నారు. ఆయన జీవితం ఓ రాజకీయ పాఠం అని తెలిపారు. ఆయన వారసత్వం నేను తీసుకుని వస్తే..అశేషంగా అభిమానాన్ని చూపారని అన్నారు. ఎర్రన్న కోసం పెద్ద పెద్ద నాయకులు ఎప్పుడూ తలచుకుంటూ ఉండేవారని.. తాను ఇప్పుడు ఎవరిని కలిసినా ఆ జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ మొదటి ప్రాధాన్యత నా తండ్రికి ఇస్తూ ఉండటం గర్వంగా ఉందని అన్నారు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి.. దేశ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి సాధించిన వ్యక్తి ఎర్రంనాయుడు అని అన్నారు. శ్రీకాకుళం జిల్లా రైతులకు సాగునీటినీ చేరువ చెయ్యడంలో విశేష కృషి చేశారని అన్నారు. నేరేడు బ్యారేజి పై విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఇదే అంశంపై ఆయన ఆశయాన్ని నేరవేర్చేందుకు తను కృషి చేస్తున్నానని.. ఇప్పటికే కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సి.ఆర్ పాటిల్ తో కూడా భేటీ అయ్యానని, పరిస్థితి వివరించామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఆ దిశగా విశేషంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగుతున్నాయని, టిబ్యునల్ కోర్టు తీర్పు అమలు కోసం కూడా ప్రయత్నాలు ముమ్మరం చేశామని అన్నారు. ఖచ్చితంగా కూటమి హయాంలోనే నేరేడు బ్యారేజి ప్రారంభోత్సవం చేసి తీరుతామని స్పష్టం చేశారు. అదేవిధంగా జిల్లాకు పరిశ్రమలు తీసుకురావడం ద్వారా అభివృద్ధి, ఉపాధి చేరువ అవుతాయని ఎర్రంనాయుడు నమ్మేవారని.. ఆ ఆశయాలకు కొనసాగింపుగా నేడు అనేక పరిశ్రమలను జిల్లాకు తీసుకువస్తున్నామని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో రేర్ ఎర్త్ కారిడార్ ప్రకటన ద్వారా మొదటి లబ్ధి పొందేది శ్రీకాకుళం జిల్లా అని.. ఆ ప్రాజెక్టులను శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. పోర్ట్ పనులు కూడా ఫస్ట్ షిప్ బెర్త్ చేసి శరవేగంగా పనులు జరుపుతున్నామని తెలిపారు. ఎర్రంనాయుడు ఆశయాలు అయిన సాగునీరు, ఉపాధి కోసం తాము ముందుకు వెళ్తున్నామని అన్నారు. గత



అయిదేళ్ళ అస్తవ్యస్త పాలన నుండి.. నేడు రెడ్ కార్పెట్ తో గూగుల్ లాంటి సంస్థలు వచ్చి చేరాయని.. దానికి కారణం చంద్రబాబు నాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, ఎర్రంనాయుడు అభిమానులు, స్థానికులు విశేషంగా పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి సిపిఐ పోరాటం




**శ్రీకాకుళం ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:** శ్రీకాకుళం జిల్లా సమగ్ర అభివృద్ధికి సిపిఐ దశల వారి పోరాటం నిర్వహిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ అన్నారు. సోమవారం శ్రీకాకుళం సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం లండ వెంకటరావు అధ్యక్షతన జరిగింది. అనంతరం డేగా ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ఆఫ్షోర్, వంశధార, నాగావళి వంటి సాగునీటి ప్రాజెక్టులు పాలకులు నేటి వరకు పూర్తి చేయకపోవడం తీవ్ర అన్యాయమని అన్నారు. జిల్లాలో తక్కువ వ్యయంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే జిల్లా సమగ్ర అభివృద్ధి జరిగి రైతులకు, వ్యవసాయం మీద ఆధారపడే రైతు కూలీలకు ఉపయోగపడి వలసల నివారణకు జిల్లా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడేదని తక్షణమే జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని అన్నారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని ఈ జిల్లాని అభివృద్ధి పదం లో నడపడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించయని అని అన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉంటే జిల్లాలో ఉన్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన వచ్చేవని, ప్రభుత్వము ఆ దిశగా అడుగులు వేయలేదని విమర్శించారు. పలాసలో జీడి, కొబ్బరి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా లో సుమారుగా 400 చిన్న పెద్ద జీడి పరిశ్రమలు ఉన్నాయని వాటిపైన వేలాదిమంది ప్రత్యక్షంగా పరోక్షంగా కార్మికులు జీవనం సాగిస్తున్నారు గాని వారికి కనీస వేతనం కానీ, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలు ప్రభుత్వాలు కల్పించడం లేదని దుయ్యబట్టారు. మందస, వజ్రపు కొత్తూరు మండలాల ఉద్దాన ప్రాంతంలో రైతుల నుండి కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో 1500 ఎకరాల భూమిని సమీకరించి ఎయిర్పోర్ట్ నిర్మాణాన్ని చేపట్టడం అన్యాయమని, పచ్చని ఉద్దానం ప్రాంతంలో ఇలాంటి విధ్వంసకర కార్గో ఎయిర్పోర్ట్ ప్రతిపాదనను విరమించుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇల్లు నిర్మించుకోవడానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామన్న హామీ ఇంతవరకు నెరవేర్చకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో మెడికల్ మాఫియా ఆగడాలకు హద్దు లేదని దీనికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆందోళనకు పిలుపునిచ్చిందని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మెడికల్ మాఫియా నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర రాష్ట్ర బడ్జెట్లో పెండింగ్ ప్రాజెక్టులకు, వ్యవసాయ రంగానికి సరిపడా నిధులు కేటాయించలేదని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి అప్పులు తప్ప పెద్దగా కేటాయింపులు లేవని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి, కొన్న శ్రీనివాస్, బొత్స సంతోస్ పాల్గొన్నారు




# అక్రమ నిర్మాణాలపై కలెక్టర్‌కు ధర్మాన కృష్ణచైతన్య ఫిర్యాదు



**- పంచాయతీ, మండల స్థాయి అధికారుల స్పందించడం లేదు..**

**- కలెక్టర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి..**

**శ్రీకాకుళం ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్ :** నరసన్నపేట మండలంలో జరుగుతున్న అక్రమ కట్టడాలను అడ్డుకోవాలని కోరుతూ వైకాపా యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య సోమవారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ను కలిసి విన్నవించారు. కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మండలంలోని పలు ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. అనంతరం గ్రీవెన్స్ హాల్ బయట విలేకరులతో మాట్లాడుతూ.. తామరపల్లి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కోట్ల రూపాయల విలువైన స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా, నరసన్నపేట పట్టణం నడిబొడ్డున ఉన్న 'రాతికర్ర' చెరువు సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా మూడు అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అక్రమ నిర్మాణాలపై స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని ఆయన అసహనం వ్యక్తం చేశారు. "స్థానిక అధికారులు పట్టించుకోకపోవడంతో గతంలోనే జాయింట్ కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశాం. నియోజకవర్గ స్థాయి నేతలందరం వచ్చి వివరించినా ఆ కట్టడాలను అడ్డుకోవడంలో యంత్రాంగం విఫలమైంది. అందుకే నేరుగా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశాం" అని తెలిపారు. వ్యవస్థలపై తమకు నమ్మకం ఉందని, జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయిస్తారని, ఆశిస్తున్నట్లు కృష్ణచైతన్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళీధర్, రాష్ట్ర పొందర కూరాకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు ఖ జన గుప్తా, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, సర్పంచ్ ముచ్చ గణేష్,మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు, వార్డు సభ్యులు రఘుపాత్రుని బుజ్జి , బంకుపల్లి శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కోస్తా పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తాం

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**రణస్థలం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** రణస్థలం మండలం కోస్ట పంచాయతీలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం నిర్వహించామని టి.డి.పి. సీనియర్ నాయకులు పిసిని జగన్నాథం నాయుడు తెలిపారు. పంచాయతీ పరిధిలోని నాలుగు గ్రామాల్లో నిలిచిపోయిన రోడ్ల నిర్మాణాలు, మరమ్మతు పనులను పూర్తి చేయడానికి చర్యలు ప్రారంభించామన్నారు. గ్రామ పెద్దల సమక్షంలో పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి కోష్ట పంచాయతీని అభివృద్ధిలో ముందంజలో నిలపడానికి పనులు చేపడుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిసిని అసిరినాయుడు , ఎక్స్ ఎంపీటీసీ పైడి అప్పుడు దొర , యువ నాయకుడు పిసిని హరికృష్ణ . పిసిని. అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎర్రం నాయుడు జయంతి వేడుకలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ టౌన్ టీడీపీ మాజీ అధ్యక్షుడు గుమ్మడి సింహాద్రి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో సిక్కోలు ముద్దుబిడ్డ మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ కింజరాపు ఎర్రం నాయుడు 69వ జయంతి వేడుకలను పెద్ద కాపు వీధి సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలు వేసి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ నీటి సంఘం అధ్యక్షుడు మజ్జి జయశంకర్ మాట్లాడుతూ ఎర్రంనాయుడు జిల్లాకి ఎన్నో సేవలందించారాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి బొమ్మలాట స్వర్ణ రాణి, మాజీ ఎంపిటిసి లాస్ గణపతిరావు, టిడిపి కార్యకర్తలు కరినేన్న గణేష్ , దుమ్ముద దుర్గారావు గుమ్మడి ఉమామహేశ్వరరావు, పామోటు పెంటమనాయుడు, సిరిపురపు రాంబాబు, దుప్పాడ నారాయణరావు, మహంతి దుర్గారావు, పామోటు వీరయ్య, దుప్పాడ దుర్గారావు, గుమ్మడి శంకర్రావు, గుమ్మడి దుర్గారావు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం, ఫిబ్రవరి 23 :మేజర్ న్యూస్ :** జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా గదులను సందర్శించి, విద్యార్థులకు కల్పించిన వసతులను స్వయంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాల నిఘా ఉండాలని, మాల్ ప్రాక్టీస్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, గదుల్లో వెలుతురు, ఫ్యాన్లు సరిగ్గా ఉండేలా చూడాలని ఆదేశించారు.

విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని, నిమిషం నిబంధన అమల్లో ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం మరియు ప్రాథమిక చికిత్స కిట్ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం కేంద్రంలో ఏర్పాటుచేసిన సౌకర్యాల పట్ల విద్యార్థులతో ముచ్చటించి వివరాలు తెలుసుకున్నారు. ఈ తనిఖీలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

## డిఎస్పీ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీలు





**పాలకొండ, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు పాలకొండ పట్టణ పోలీస్ స్టేషన్ల పరిధిలోని బస్ స్టాండ్‌లు, పార్సెల్ కేంద్రాలు, వాణిజ్య సముదాయాలు, జనసంచారం ఉన్న పలు చోట్ల డాగ్ స్క్వాడ్,బిడి టీం సిబ్బంది సహాయంతో పాలకొండ డీఎస్పీ రాంబాబు పర్యవేక్షణలో పోలీస్ అధికారులు,సిబ్బంది సోమవారం బాంబ్ డిస్పోజల్ (బిడి) టీం సిబ్బంది ప్రత్యేక పరికరాలతో,అనుమానస్పద వస్తువులను తనిఖీలు నిర్వహించారు. ప్రజల్లో భద్రతాభావం కల్పించడం మరియు ఎలాంటి అపరిచిత ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టారు.

బస్టాండ్లు, వాణిజ్య సముదాయాలు, జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో , పార్సిల్స్, లగేజ్లను, డాగ్ స్క్వాడ్ సాయంతో అనుమానాస్పద వస్తువులు, వాహనాలు మరియు సంచులను పరిశీలించారు. బిడి టీం ఆధునిక పరికరాలతో ప్రదేశాలను తనిఖీ చేసి ఎలాంటి పేలుడు పదార్థాలు లేకుండా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు కట్టడిలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎవరైనా అనుమానితులు/నిందితుల జాడ తెలుసుకోవడం కోసం బస్టాండ్లు రైల్వే స్టేషన్లు ఇతర జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానితులు/ పాత నేరస్తులు/ కొత్త వ్యక్తులు / ప్రదేశాలకు – పరిస్థితులకు సంబంధం లేని వ్యక్తులు ఎవరైన ఉంటే వారు అక్కడ ఎందుకు ఉన్నారు...?, ఎక్కడ నుండి వచ్చారు...?ఎక్కడికి వెళ్తున్నారు..?, ఏ పని కోసం వెళ్తున్నారు...?, ఎవర్ని కలవడానికి వెళ్తున్నారు...?, ప్రస్తుతం ఎక్కడ వుంటున్నారు..? వంటి పలు కోణాల్లో విచారిస్తూ తనిఖీలు నిర్వహించారు. ఈ విధంగా పాలకొండలో భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టం చేస్తూ పలు చోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అనుమానితులను పరిశీలించడం జరిగింది.ప్రజలు కూడా ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా/ కొత్తగా కనిపించినా వెంటనే స్థానిక పోలీస్ వారి దృష్టికి గానీ, 112 నంబర్ ద్వారా పోలీస్ వారికి సమాచారం అందించాలని డిఎస్పీ రాంబాబు సూచించడం జరిగింది.

# బాల్యవివాహాలు ఫోక్సో యాక్ట్‌పై విద్యార్థులకు అవగాహన

**- మహిళలకు అండగా వన్ స్టాప్ సెంటర్ - సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ జి.శాంతి**




**పాచిపెంట, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** మహిళలకు అండగా వన్ స్టాప్ సెంటర్ నిలబడుతుందని సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ జి.శాంతి పేర్కొన్నారు. సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలంలో వేటగాని వలస గిరిజన ఆశ్రమపాఠశాల, పాంచాలీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పిల్లలకు జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థిని, విద్యార్థులకు వ్యక్తిగత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా బాల్యవివాహాలు వలన కలిగే నష్టాలు మరియు నివారణ, ఫోక్సో యాక్ట్ పై అవగాహన, టీనేజ్ గర్భాల వలన కలిగే నష్టాలు, పోలీస్ సేవలు, మహిళలపై జరిగే వేధింపులు, వన్ స్టాప్ సెంటర్ సేవలు, మిషన్ వాత్సల్య సేవలు కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వన్ స్టాప్ సెంటర్ సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ మరియు పారామెడికల్, బాలల సంరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు ఔట్రీచ్ వర్కర్, సోషల్ వర్కర్ పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలకు బాల్య వివాహాలు కోసం మరియ బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడం కోసం పిల్లలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. చైల్డ్ మ్యారేజెస్ ప్రొహిబిషన్ ఆక్ట్ 2006 గూర్చి, పోక్సో చట్టం కోసం, చైల్డ్ లేబర్ కోసం వివరంగా చెప్పడం జరిగింది. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్, మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 181 కోసం తెలియజేయడం జరిగింది. వన్ స్టాప్ సెంటర్ సేవలు (వైద్య, న్యాయ, రక్షణ, కౌన్సిలింగ్, ఆశ్రయం) కోసం బాలికలకు పర్సనల్ హైజైనిక్ కోసం, యూవీ కోసం, సైబర్ నేరాలు, రక్తహీనత కోసం, అలాగే వ్యక్తిగత ముస్తాబు గూర్చి తెలియజేయడం జరిగింది. దీనిలో స్థానిక అంగన్వాడీ సిబ్బంది, ఆశ వర్కర్ కమిటీతో కలిసి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలి

**– ఎంఈఓలు జామి నారాయణ స్వామి, పి.జోగారావులు**

**– ఉల్లిభద్ర జడ్పీ హైస్కూల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు శిక్షణ**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు సేవాభావముతో పాటు చక్కని నడవడిక అలవాటు చేసు కుని మంచి సమాజ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని కొమరాడ మండల విద్యాశాఖ అధికారి జామి నారాయణస్వామి అన్నారు.మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని 15 మండ లాలకు చెందిన స్కౌట్స్ మరియు గైడ్స్ విద్యార్థులకు సోమవారం శిక్షణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న కొమరాడ మండల విద్యాశాఖ అధికారి జామి నారాయణస్వామి మాట్లాడుతూ స్కౌట్స్ మరియు గైడ్స్ కు ప్రస్తుతం నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ సేవాభా వము మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంచే ఒక అద్భుతమైన కార్యక్రమ మని పేర్కొన్నారు. మండల విద్యా శాఖ అధికారి పి జోగారావు మాట్లా డుతూ స్కౌట్స్ మరియు గైడ్స్ విద్యార్థులు సమాజ సేవకులుగా దేశానికి సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉల్లి భద్ర జిల్లా పరిషత్తు ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయులు పి సిహెచ్ శ్రీనివాసరావు, మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏగేటి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో సైన్స్ సమగ్ర మహోత్సవం





**సీతానగరం ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డా.ఎన్ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ సూచన మేరకు జిల్లాలో గల అన్ని పాఠశాలలో సైన్స్ సమగ్ర మహోత్సవం-2026 వేడుకలు భాగంగా పాఠశాల స్థాయిలో సీతానగరం మండలం కేజీబీవీ,జోగింపేటలో ఘనంగా నిర్వహించారు. 20 కి పైగా నిత్య జీవితానికి అన్వయం అయ్యే ప్రాజెక్ట్స్ రెడీ చేసి, ఎక్సహిబిట్ చేయడం జరిగింది. పార్వతీపురం ఉప విద్యాశాఖధికారి రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అన్నీ ప్రాజెక్ట్స్ విన్నుత్నం గా చేసారని, ఇలా రోజు లైఫ్‌లో ఉపయోగ పడే ఆవిష్కరణలు ఇంకా చేయాలనీ అన్నారు. మండల విద్యాశాఖ అధికారిలు సూరిదేవుడు, ముప్వల వెంకటరమణ, పాఠశాల ప్రిన్సిపాల్ జొన్నాడ సంధ్య, ఇంచార్జి శైలజ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఓఎస్ఆర్ కార్యక్రమంపై పంచాయతీ సిబ్బందికి శిక్షణ



**బాడంగి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** పంచాయతీల అభివృద్ధి, రికార్డు నిర్వహణలో పారదర్శకతను పెంపొందించేందుకు ఓఎస్ఆర్ కార్యక్రమంపై పంచాయతీ కార్య దర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు నేడు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఎస్.రామకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్య దర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇన్‌చార్జ్ డిజిటల్ అసిస్టెంట్లు తప్పనిసరిగా హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పంచాయతీ పరిపాలనలో ఆధునిక విధానాల అమలు, రికార్డుల సమర్థ నిర్వహణ, సేవల పారదర్శకతకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## అనస్థీషియా ప్రొఫెసర్ డా.మల్లంపాటి శేషగిరిరావుకూ నివాళి



**విజయనగరం, మేజర్ న్యూస్ :** తెలుగు తేజం,ప్రపంచ స్థాయిలో అనస్థీషియా విభాగంలో కీర్తి గడించిన డాక్టర్ మల్లంపాటి శేషగిరి రావు తన 85వ ఏట తనువు చాలించిన సందర్భంగా జెమ్స్ వైద్య కళాశాల అనస్థీషియా విభాగంలో, విభాగాధిపతి, మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి. జి.శంకరరావు తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకరరావు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో జన్మించిన డాక్టర్ శేషగిరిరావు, ఆంధ్రా మెడికల్ కాలేజీలో చదువు పూర్తి చేసి భారత్, అమెరికాల్లో వృత్తి బాధ్యతలు చేపట్టారని తెలిపారు..ఆయన కనుగొన్న శ్వాస నాళ స్థితి మూల్యాంకనం అనస్థీషియా రంగంలో మేలి ముద్రగా పేర్కొన్నారు. ఆయన పేరుతో మల్లంపాటి స్కోరింగ్ గా ప్రసిద్ధి గాంచిన ఈ మూల్యాంకనం ప్రపంచ వ్యాప్తంగా అనస్థీషియా వైద్య విద్యార్థులకు ముఖ్య పాఠ్యాంశంగా గుర్తింపబడడం, దశాబ్దాలుగా నేటికీ కొనసాగడం భారతీయులకు, తెలుగువారికి గర్వకారణమని డివిజి అన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రొఫెసర్లు,వైద్య విద్యార్థులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

### – జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, మేజర్ న్యూస్ :** జిల్లావ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కె.ఎల్. పురంలోని శ్రీ లక్ష్మీగణపతి జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న గదులను సందర్శించి, వారికి కల్పించిన వసతులపై అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. మాల్ ప్రాక్టీస్‌కు ఎక్కడా అవకాశం లేకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని, నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు వంటి కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పరీక్షల నిర్వహణలో ఏవైనా లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు.

# ప్రతీ వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### – బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు



**రామభద్రపురం, ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్) :** వాహనచోదకులు వివిధ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు సూచించారు. మండల కేంద్రంలో సోమవారం డైనమిక్ వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వాహనదారులు మద్యంతాగి వాహనాలు నడపరాదని తెలిపారు. అలాగే హెల్మెట్ విధిగా ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం నేరమని అన్నారు. గతంలో కాకుండా ప్రస్తుతం రోడ్డు భద్రతా నియమాలు పాటించనివారిపై జరిమానాలు కాకుండా జైలు శిక్షలు అమలు చేస్తున్నామని, ప్రతీ వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతీ వాహనదారుడు లైసెన్సు, సిబుక్, ఇన్సురెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో గంజాయి, ఇతర మత్తు పదార్థాలు నిరోధించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా గ్రామాల్లో నిఘా కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. వీటిపై నిరంతరం గ్రామాల్లో ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నామని, యువత గంజాయి జోలికి వెళ్లకూడదని తెలిపారు. దీనివలన వారి జీవితాలతోపాటు కుటుంబాల పరువు కూడా పోతుందని తెలిపారు. ఇప్పటికే ఈ గంజాయి నిర్మూళనకు కొట్టక్కి వద్ద చెక్ పోస్టు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. అలాగే గిరిజన గ్రామం ఎనుబరువు గ్రీన్ఫీల్డ్ రోడ్డుపై కూడా మరో చెక్ పోస్టు ఏర్పాటు చేశామని, గంజాయి విక్రయించినా, వి నియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని, ఇందులో పాల్పడిన వ్యక్తుల ఆస్తులు కూడా జప్తు చేస్తామని హెచ్చరించారు. అలాగే విద్యార్థినిలు, మహిళలపై దాడులు చేసే వారిపై కూడా చర్యలు చేపడతామని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిని వదలబోమని తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ వెలమల ప్రసాదరావు, ఏఎస్ఐ అప్పారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రావివలస, పైలపేటలో పర్యటించిన జిల్లా కలెక్టర్

### సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన



**చీపురుపల్లి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ :** మండలం రావివలస పంచాయతీ, పైలపేట గ్రామాలను జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, అధికారులు కలిసి సోమవారం పర్యటించారు. ఈనెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడానికి రానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్, అధికారులు ముఖ్యమంత్రి సభ నిర్వహించే స్థలాన్ని, గ్రామస్తులతో సమావేశం, టీడీపీ కార్యకర్తలతో సమావేశం తదితర వేదికలను ఏర్పాటు చేయడానికి కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే ముఖ్యమంత్రి పర్యటనకు హాజరయ్యే వివిఐపి, విఐపి వాహనాల పార్కింగ్ కు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ చర్చించారు. అనంతరం కలెక్టర్ పైలపేట గ్రామంలో పింఛన్ లబ్ధిదారులతో మాట్లాడారు. కలెక్టర్ వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, ఏ ఎస్పీ సౌమ్యలత, చీపురుపల్లి ఆర్డీవో ప్రమీల గాంధీ, డీఎస్పీ ఎన్ రాఘవులు, చీపురుపల్లి డివిజన్ అభివృద్ధి అధికారి కొత్తకోట హేమ సుందర్, చీపురుపల్లి సీఐ జి శంకర్రావు, జిల్లా రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ కాంతిమతి, అధికారులు, సర్పంచ్ మణికంఠ, టీడీపీ అధికార ప్రతినిధి మొగసాల రమేష్, నాయకులు రౌతు కాము నాయుడు, పైల త్రినాధ, దన్నాన రామచంద్రుడు, తాసిల్దార్ ధర్మరాజు, ఎంపీడీవో ఇప్పలవలస సురేష్, ఇతర శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## 7వ రోజుకు చేరుకున్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఉద్యోగుల సమ్మె



**రామభద్రపురం, ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్) :** ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఉద్యోగులు చేస్తున్న సమ్మె సోమవారంతో 7వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16 నుంచి బ్యాంకు ఉద్యోగులు నిరవదిక సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మె కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బ్యాంకు రుణాలు రెన్యువల్ చేయకపోవడంతో తమపై అధిక వడ్డీ భారం పడుతుందని రైతులు వాపోతున్నారు. అలాగే బ్యాంకుల నుంచి అందుతున్న సేవలు నిలిచిపోవడంపై ఆందోళన వ్యక్తవ ఎవుతోంది. కొత్త రుణాలు మంజూరు చేయకపోవడం, బ్యాంకుల ద్వారా ఇస్తున్న ఎరువులు నిలిచిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని కోరుతున్నారు. దీనిపై రామభద్రపురం పీఏసీఎస్ సీఈవో చింతల వాసుదేవరావు మాట్లాడుతూ తమ డిమాండ్లు పరిష్కరించాలని గత ఆరు నెలల నుంచి వివిధ దశల్లో ఉద్యోగులు నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని తెలుపుతున్నారు. ముఖ్యంగా 2019 నుంచి చేరిన ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, జీవో నెంబరు 36ను సవరణ చేయాలని, రూ.20 లక్షలతో హెల్త్ ఇన్సురెన్స్ వర్తింపజేయాలని, పెండింగ్లో ఉన్న 2 పీఆర్సీలు వెంటనే విడుదల చేయాలని, ఇతర ఉద్యోగుల మాదిరిగానే పీఏసీఎస్ ఉద్యోగులు వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లు నెరవేర్చాలని లేకపోతే ఆమరణ నిరాహారదీక్ష చేపట్టడానికి వెన కాడబోమని హెచ్చరించారు.

# రాజాంలో శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి శతాబ్ది జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన





**బొబ్బిలి, ఫిబ్రవరి 23: మేజర్ న్యూస్ :** రాజాం శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారిని రాష్ట్ర పండుగగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ప్రకటించడం పై బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) హర్షం వ్యక్తం చేసారు. పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర మహోత్సవాలు రాజాం పట్టణంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పండుగగా ప్రభుత్వ గుర్తింపుతో ఉత్సవాలకు మరింత గౌరవాన్ని తీసుకొచ్చింది.

బొబ్బిలి రోడ్డులో వెలసిన ఈ దేవాలయం ఉత్తరాంధ్రలో ప్రత్యేకమైన ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. అలాగే రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీ ఆహ్వానం మేరకు శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) నిన్న ఈ జాతరలో పాల్గొనడం జరిగింది. విజయనగరం జిల్లా గౌరవ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే కావలి గ్రీష్మ తదితరులు జాతరలో పాల్గొన్నారు.

# అంగన్వాడీల ఉద్యమానికి కార్మిక సంఘాల మద్దతు



**చీపురుపల్లి ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్) :** వైసీపీ గత ఐదేళ్ల పాలనలో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు చేపట్టిన అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్‌కు మద్దతు పలికిన అప్పటి ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం నాయకులు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామంటూ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్న కనీసం అంగన్వాడీ సమస్యల పైన బడ్జెట్ సమావేశాల్లో ఎందుకు నోరు మెదపలేదని జిల్లా సిఐటియు నాయకులు అంబల్ల గౌరి నాయుడు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చీపురుపల్లిలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత పాలకుల మాదిరిగానే ప్రస్తుత పాలకులు కూడా అంగన్వాడీలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఈనెల 25, 26, 27 తేదీలలో భారీ నిరసన కార్యక్రమాలతో పాటు మార్చి 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు. అంగన్వాడీల వేతనాలను కనీసం రూ.26 వేలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పెండింగ్లో ఉన్న 18, 10 మినీ వర్కర్ల అర్హతలు, అభ్యర్థన మేరకు విధి విధానాల రూపొందించి ప్రధాన కేంద్రంగా మార్చాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకించి అంగనవాడిలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు. అదేవిధంగా గ్రాట్యూటీ అమలపై విధివిధానాలతో కూడిన నిర్ణయాలు తీసుకొని వైద్య సెలవులు కూడా ఇవ్వాలని కోరారు. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మే నెలకి సంబంధించి వేసవి సెలవుల జీతంతో పాటు లబ్ధిదారులకు అందజేస్తున్న సరుకులను కూడా పెంపుదల చేయాలని కోరారు. అంగన్వాడీలకు అందజేస్తున్న మెనూ చార్జీలతో పాటు ఉచిత గ్యాస్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండలంలోని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు నాగమణి, మాలతి, పలువురు అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో జిల్లా యువతకు ఉపాధిఇవ్వాలి : భీశెట్టి

## రౌండ్ టేబుల్ సమావేశంలో స్వచ్ఛంద సంస్థల తీర్మానం



**బొబ్బిలి, ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్) :** విజయనగరం జిల్లాలో త్వరలో ప్రారంభం కానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం లో విజయనగరం జిల్లా యువతీ యువకులకు తమ అర్హత కలిగిన ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా పౌరవేధిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం బొబ్బిలి ఎస్.ఎస్.ఎస్.డిగ్రీ కళాశాల్లో జరిగిన జిల్లా పౌర వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోగాపురం విమానాశ్రయంలో జిల్లా యువతకు ఉపాధి కావాలి అనే అంశంపై స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2,750 ఎకరాల్లో 4,592 కోట్ల రూపాయలతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో కార్గో టెర్మినల్‌తో సహా నిర్మిస్తున్న ఈ అంతర్జాతీయ విమానాశ్రయం జిల్లా అభివృద్ధికి గేమ్ ఛేంజర్ కానున్నదని భీశెట్టి అన్నారు.

విమానాశ్రయం వలన ప్రత్యక్షంగా పదివేల మందికి పరోక్షంగా ఇరవై వేల మంది కి ఉపాధి అవకాశాలు ఉంటాయని,జిల్లాలో ని యువతకు విమానాశ్రయం లోని ఆన్ గ్రౌండ్ స్టాఫ్,పెయింటర్లు,వెల్డర్లు,ఎలక్ట్రికల్,డ్రైవర్లు హౌస్కీపింగ్ తదితర విభాగాల్లో పనికల్పించేందుకి తగిన శిక్షణ ఇవ్వాలని,ఏడాది కి 60 లక్షల మంది తో ప్రయాణాలు ప్రారంభమయ్యే విమానాశ్రయం లో దశలవారీగా 1.80 కోట్ల మంది ప్రయానిస్తారనే అంచనా ఉందని జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, పట్టించుకోకపోతే యువత నష్ట పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో సాయి స్ఫూర్తి సేవా సంఘం అధ్యక్షుడు సాయి,బీజేపీ నాయకులు అనీల్, రైతు సంఘం నాయకుడు వేమిరెడ్డి లక్ష్మునాయుడు,మాతృ భూమి సేవా సంఘం ఇప్పలవలస గోపి,అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ అసోసియేషన్ అధ్యక్షుడు మమ్ముల తిరుపతి రావు,పౌర వేదిక వర్కింగ్ అధ్యక్షుడు పిడకల ప్రభాకర రావు, ప్రధాన కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు,జగదీష్, బోర రమేష్, కాలేజీ అధినేత ఆర్.వాసుదేవరావు,డాక్టర్ శ్రీరాములు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, మేజర్ న్యూస్ :** ఈ నెల 28న ఎన్. టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి చీపురుపల్లి మండలం రావివలస గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తున్నారని, వారి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎవరికి కేటాయించిన విధులను వారు సక్రమంగా, సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. సోమవారం కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ముఖ్యమంత్రి గతసారి పింఛన్ల పంపిణీకి దత్తి వచ్చేటప్పుడు చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని, ఈసారి ఎటువంటి పొరపాటుకీ తావివ్వకూడదని అన్నారు. ప్రధానంగా బందోబస్తు, శాంతి భద్రతల విషయాలు పోలీసు శాఖ వారు చూసుకోవాలని తెలిపారు. హెలిపాడ్, వేదిక వద్ద ఏర్పాట్లు, అన్ని డిపార్ట్మెంట్ల సమన్వయంతో చీపురుపల్లి ఆర్.డి.ఓ చూసుకోవాలని, అలాగే వాహనాలకు, స్టాఫ్‌కు అవసరమగు డ్యూటీ పాస్ లను జారీ చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో రహదారులన్నీ గుంతలు లేకుండ చూడాలని, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, శాఖాధికారులకు ఆదేశించారు. ఎన్. టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కోసం ముఖ్యమంత్రి ఇళ్ళవద్దకు వెళ్లి అందిస్తారని, అక్కడ లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడతారని, అందుకు అవసరమగు ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండేలా చూడాలని డి.ఆర్.డి.ఏ పి.డికు ఆదేశించారు. ముఖ్యమంత్రి సెక్యూరిటి టీమ్‌కు భోజనం, నివాస ఏర్పాట్లను విజయనగరం ఆర్.డి.ఓ పర్య వేక్షించాలన్నారు.

ప్రజా వేదిక వద్ద 3 వేల మందికి సీటింగ్ ఏర్పాట్లు, పోలీస్ వారి సహకారంతో ఆర్.డి.ఓ, విజయనగరం చూడాలన్నారు. మార్గదర్శి, అర్హులైన బంగారు కుటుంబాల తో ముఖ్యమంత్రితో ముఖాముఖి ఏర్పాటు చేయాలని ముఖ్య ప్రణాళికా ధికారికి సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన పూర్తయ్యేంత వరకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, విద్యుత్ శాఖ అధికారులు వేదికల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ ఎస్.ఈకి ఆదేశించారు. మంచి కండిషన్‌లో ఉన్న అంబులెన్స్ వాహనాలు, అత్యవసర వైద్యానికి వైద్యులు, మందుల తో వేదిక సమీపంలో సేఫ్ హౌస్ ను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి ఆదేశించారు. కాన్వాయ్ వాహనాలను ఏర్పాటు చేయాలని డి.టి.ఓ కు, ఫైర్ సామగ్రిని సిద్ధంగా ఉంచాలని ఫైర్ అధికారికి,తాగు నీటి సరఫరా ఉండేలా చూడాలని ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారికి ఆదేశించారు. ఫుడ్ ఏర్పాట్లను చేయాలని జిల్లా పౌర సరఫరా అధికారికి, పారిశుధ్యం, టాయిలెట్లు ఏర్పాటు విజయనగరం మున్సిపల్ కమిషనర్కు, డి.పి.ఓకు ఆదేశించారు. సింగల్ ఆఫీసర్ కాంటాక్ట్ కోసం సి.పి.ఓ ను సంప్రదించాలని, అధికారులంతా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జె.సి సేదు మాధవన్, డి.ఆర్.ఓ మురళి, సి.పి.ఓ బాలాజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అన్ని వివరాలతో సిద్ధంగా ఉండాలి: డీడీఓ



**చీపురుపల్లి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీ, సచివాలయం ఉద్యోగులు అందరూ అన్ని సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలని డివిజన్ అభివృద్ధి అధికారి కొత్తకోట హేమసుందరరావు సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ నెల 28న రావివలస పంచాయతీ పర్యటనకు రానున్న నేపథ్యంలో పంచాయతీకి సంబంధించిన అన్ని వివరాలతో సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఎంపీడీఓ ఐ సురేష్ తో కలిసి రావివలస గ్రామ సచివాలయ సిబ్బందితో సోమవారం సమావేశమయ్యారు. పంచాయతీ పరిధిలో పింఛన్ల వివరాలు, సంక్షేమ పథకాలు అందుకుంటున్న లబ్దిదారులు, ఇతర అన్ని శాఖల పురోగతి వివరాలను సిద్ధం చేయాలన్నారు. వివరాల నమోదులో సిబ్బంది ఏమరుపాటుగా వ్యవహరించోద్దన్నారు. వివరాల నమోదులో పలు సూచనలు చేశారు. వీరి వెంట సర్పంచ్ పనస మణికంఠ, తదితరులున్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు

# దరఖాస్తులు ఆహ్వానం

## ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు




**మెరకముడిదాం ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్) :** 2026-2027 విద్యా సంవత్సరమునకు గాను ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్లో ఆరవ తరగతిలో ప్రవేశం అయ్యేందుకు ప్రవేశ పరీక్ష కొరకు 12-2-2026 న నోటిఫికేషన్ విడుదల చేశారు అని ఈ పరీక్షను12-4-2026 తేదీన మండలంలో గల ఆయా మోడల్ స్కూల్ లో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకూ నిర్వహించనున్నట్లు ఎల్ కోట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ పరీక్ష ఆన్లైన్ ద్వారా జరుగుతుంది 5వ తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఈ పరీక్ష నిర్వహించ బడుతుందని తెలిపారు. 5 వ తరగతి విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ పాఠశాలలో బోధనా మాధ్యమం ఇంగ్లీషు లోనే ఉంటుందని, బోధన కొరకు ఎటువంటి రుసుం పాఠశాలలో వసూలు చేయబడవని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ స్పష్టం చేసారు. ఓసి, బిసి కులాలకు చెందిన విద్యార్థులు 1-9-2014, 31-8-2016 మధ్య జన్మించి ఉండాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు అయితే 1-9-2012 నుండి 31-8-2016 మధ్య వయసు కలవారు ఉండాలన్నారు. దరఖాస్తు చేయగోరే విద్యార్థులు 2024 25-2025-26 సంవత్సరములలో గుర్తింపు పొందిన పాఠశాలలలో చదువుతూ 5వ తరగతి నుండి ప్రమోషన్ పొందే విద్యార్థులు అయి ఉండాలన్నారు. 23.2 .2026 నుండి 3.3. 2026 మధ్యలో www.cse.ap.gov.in లేదా www.apms.aplss.inలో దరఖాస్తు రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. బీసీ, ఓసి విద్యార్థులకు 200 రూపాయలు ప్రవేశము, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 125 రూపాయలను చెల్లించాలన్నారు. ఇతర వివరాల కొరకు జిల్లా లేదా మండల విద్యాశాఖ అధికారి వారిని సంప్రదించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలి

**- వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ టి.శ్రీనివాసరావు**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రతినెల నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరమును ప్రజలు వినియోగించు కోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు. గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ఆప్తాల్మిక్ అధికారి టి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంలో తనిఖీలు నిర్వహించిన అనంతరం కంటి ఆపరేషన్‌ల నిమిత్తం గుర్తించిన 12 మందిని విజయనగరం పుష్పగిరి కంటి ఆసు పత్రికి సోమవారం తరలించారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వ హించి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్‌లు చేయించుకున్న వారికి రవాణా సౌక ర్యంతో పాటు ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని డాక్టర్ తిరుమలప్రసాద్ తెలిపారు. ప్రతి నెల నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరమును ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఎన్ జగదీశ్వరి, చింతాడ ఉదయకుమారి, దాసరి మృత్యుంజయరావు, పొన్న గంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**పార్వతీపురం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త,అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 09 ఫిర్యాదులు అందాయి. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతీ సోమవారం జరిగే ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ సిఐ ఆదాం, ఎస్సై రమేష్ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సైన్స్ సమగ్ర మహోత్సవ్

**- సృజనాత్మకతను పెంపొందిం చడమే ఏటిఎల్ ప్రధాన లక్ష్యం - గురుకుల కళాశాల ప్రిన్సిపల్ అరసాడ రజనీకుమారి**





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురు కుల పాఠశాల మరియు కళాశాలలో సైన్స్ సమగ్ర మహోత్సవ్-2026 కార్యక్రమంలో భాగముగా సోమ వారం గురుకుల పాఠశాలలో చదు వుతున్న విద్యార్థులు పలు ప్రాజెక్ట్ లను తయారు చేసి ప్రదర్శించారు. ఈమేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరి యు కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారి ఆధ్వర్యంలో గురు కుల పాఠశాల స్థాయిలో సైన్స్ ఎగ్జి బిషన్ నిర్వహించారు.రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలల నుండి ప్రాజె క్టులను విద్యార్థులచే తయారు చేయించి ఆన్ లైన్ కాంపిటేషన్ నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా గరుగుబిల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళా శాల విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ రజనీకుమారి వెల్లడించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలి కల గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ రజనీకుమారి మాట్లాడుతూ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞా నాన్ని పెంపొందించుకు నేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణ పట్ల అదేవిధంగా సృజనాత్మకతను వెలికి తీసే విధంగా తీర్చిదిద్దడానికి కావలసిన నైపుణ్యాలు మరియు విద్యార్థుల్లో ఆవిష్కరణ, సృజనా త్మకత మరియు వ్యవస్థాపక సంస్కృతిని ప్రోత్సహించేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్ లు ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. పాఠ శాల స్థాయి నుంచే విద్యార్థులకు టెక్నాలజీని పరిచయం చేయడం ద్వారా భవిష్యత్తులో మేకింగ్ ఇండియా, డిజిటల్ ఇండియా రంగాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయని ప్రిన్సిపాల్ రజనీకుమారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి లక్షుమమ్మ, గురుకుల కళాశాల ఉపాధ్యాయులు మరడాన శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# 27 నుండి అపరాల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం : జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్

**విజయనగరం (మేజర్ న్యూస్) :** జిల్లాలోని అపరాల సాగుదారులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ తెలిపారు. దీనిపై సోమవారం తమ ఛాంబర్ లో నిర్వహించిన సమావేశంలో, జిల్లాలో పెసలు, మినుముల కొనుగోలుకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించారు. మార్కెట్‌లో మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తోందన్న రైతుల విన్నపాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ అయినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ డి.ఎం ఎన్.వెంకటేశ్వర రావు, డి.ఆర్.డి.ఏ పీడీ శ్రీనివాస పాణి, వ్యవసాయశాఖ, సివిల్ సప్లై అధికారులు మరియు ఎఫ్.పి.ఓ ప్రతినిధులు పాల్గొన్నారు.



### జిల్లాలో 199 మందికి

# అక్రిడిటేషన్ల జారీకి కమిటీ ఆమోదం

**- జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అధ్యక్షతన జరిగిన తొలి విడత సమావేశం**

**- పలు అంశాలపై సూచనలు చేసిన కమిటీ సభ్యులు**



**పార్వతీపురం, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో వివిధ హోదాల్లో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులు 199 మందికి తొలి విడతలో అక్రిడిటేషన్లు మంజూరు చేస్తూ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఆమోదం తెలిపింది. జిల్లా కలెక్టర్ మరియు కమిటీ ఛైర్మన్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం కమిటీ సమావేశం జరిగింది. మెంబర్ -కన్వీనర్&జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.బాలమన్ సింగ్‌తో పాటు కమిటీ సభ్యులైన మీడియా ప్రతినిధులు,అధికారులు ఎ.కిశోర్ కుమార్, డి.సోమరాజు పట్నాయక్,కె.వి.వి.దుర్గారావు, యామాల ఈశ్వరరావు, జి.శ్రీనివాసరావు, జి.గోపాలరావు,ఎం.రమేష్, జి.నాగేశ్వర రావు, ఆర్.సుధాకర్ రావు, ఎ.సోమశేఖర్, బి.రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కరరావు, కార్మిక శాఖ సహాయ కమిషనర్ పి.సువర్ణ, గృహనిర్మాణ సంస్థ ప్రోజెక్టు డైరక్టర్ ప్రతినిధి, ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.లక్ష్మణ రావులు సమావేశంలో పాల్గొన్నారు. జీ.ఓ.ఎం.ఎస్. నెం.84లోని నిబంధనల మేరకు పెద్ద దినపత్రిక లయిన ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, వార్త, ప్రజాశక్తి, విశాలాంధ్ర, సాక్షి, సూర్య పత్రికల్లోని 111 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్లు మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. శాటిలైట్ ఛానల్స్ అయిన ఈటివి, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, టివి 5, టివి 9, సాక్షి, 10 టివి, 99 టివి, మహా న్యూస్, సీవీఆర్ న్యూస్, బిగ్ టీవీ, ప్రైమ్ 9 ప్లస్, హెచ్ఎం టీవీ, రాజ్ న్యూస్, బిఆర్కె న్యూస్, ఐన్యూస్, 6 టివి, ఎన్ టీవీ, భారత్ టుడేల్లో పనిచేస్తున్న 71 మందికి కమిటీ ఆమోదం తెలిపింది. ఆల్ ఇండియా రేడియోకు ఒకటి, సమాచార శాఖకు 6 అక్రిడేషన్లు మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. చిన్న పత్రికలకు ఆరు అక్రిడేషన్లు మంజూరుకు, కమిటీ సభ్యులైన 4గురు ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. ముందుగా కన్వీనర్&సమాచార శాఖ సహాయ సంచాలకులు కె.బాలమన్ సింగ్ అజెండా అంశాలను కమిటీకి వివరించారు. దరఖాస్తుల పరిశీలన, ఆమోద ప్రక్రియ, ఇతర అంశాలను తెలిపారు. తొలి విడతలో భాగంగా ప్రింట్ ఒ ఎలక్ట్రానిక్ మీడియా నుంచి ఫిబ్రవరి 22వ తేదీ వరకు 238 దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా అందాయని చెప్పారు. ఇదిలా ఉండగా సోమవారం జరిగిన సమావేశంలో 220 ప్రతిపాదించగా..199 కి కమిటీ ఆమోదం లభించింది. వివిధ కారణాల వల్ల 21 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులందరికీ నిబంధనల ప్రకారం అక్రిడేషన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో తీసుకోవాల్సిన కొన్ని అంశాలను జర్నలిస్టులు ప్రతిపాదించగా సమాచార శాఖ డైరెక్టర్ దృష్టికి, రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ దృష్టికి తీసుకెళ్లాలని కన్వీనర్ ను కలెక్టర్ ఆదేశించారు. పూర్తిస్థాయి జర్నలిస్టు కానివారికి అక్రిడిటేషన్ల జారీపై కమిటీ పూర్తిస్థాయి దృష్టి సారించాల్సి ఉందన్నారు. ఉద్యోగులు, లాయర్లు, టీచర్లుగా పనిచేసే వారు ఉన్నట్లయితే వారి సమాచారం తెలిపితే వారి అక్రిడేషన్ నిలుపుదల చేస్తామన్నారు. పోలీసు కేసులు నమోదై ఉన్న జర్నలిస్టుల విషయంలో నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్‌ను కమిటీ సభ్యులు దుశ్శలువా కప్పి సత్కరించారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన పట్టణ సిఐ నారాయణరావు



**బొబ్బిలి ఫిబ్రవరి 23: మేజర్ న్యూస్ :** బొబ్బిలిలో సోమవారం ఉదయం జరిగిన ఇంటర్ పరీక్షా కేంద్రాలను పట్టణ సిఐ కె.నారాయణరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలిలో ఏడు కళాశాల లో ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి అని తెలిపారు. తమ సిబ్బందితో పరీక్ష కేంద్రాలలో పకడ్బందీగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు.

# హిక్కింవలస పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం నిల్

**– బోరుబావి నుంచి మురుగునీరు వస్తున్నా పట్టించుకోని అధికారులు – అధికారులకు తెలియజేసినప్పటికి చర్యలు శూన్యం**

**– మధ్యాహ్న భోజన పథకం వంటకు తప్పని ఇబ్బందులు – ఇంటి నుంచి త్రాగునీటిని తెచ్చుకుంటున్న విద్యార్థులు**







**గరుగుబిల్లి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం పంచాయతీ పరిధిలోని హిక్కింవలస గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులు త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ మండల అధికారులకు కనీసం చలనం లేకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకముకు సంబంధించి గ్రామంలోని మంచినీటి పథకం నుంచి నీటిని తెచ్చి వంట చేస్తున్నారు. హిక్కింవలస గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గడిచిన కొద్ది సంవత్సరాల నుంచి త్రాగునీరు నిమిత్తం విద్యా ర్థులు ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్న కనీస బాధ్య తను మండల అధికారులు విస్మరించారు. బోరు బావి ఉన్నప్పటికీ త్రాగునీటికి ఇబ్బందులు తప్పడం లేదు.ప్రస్తుతం బోరుబావి నుంచి మురుగు నీటితో పాటు కిలుము వాసన వస్తుండడంతో త్రాగునీటిని విద్యార్థులు తమ ఇంటి నుండి తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంచినీటి సౌకర్యం కల్పించాలని పలు మార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ నేటి వరకు చర్యలు శూన్యమని పేర్కొంటున్నారు. విద్యార్థుల త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మండల అధికా రులు పట్టించుకోకపోవడం దూరంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో త్రాగునీటి సమస్యను మండల అధికారులు పరిష్కరించని యెడల పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తెలియజేయడం జరుగుతుందని విద్యార్థులు తల్లిదండ్రులు తెలియజేశారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలి : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి







**పార్వతీపురం, ఫిబ్రవరి 23: మేజర్ న్యూస్ :** పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకరరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి యం.సుధారాణితో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం ఏదో మొక్కుబడిగా కాకుండా ప్రతి ఫిర్యాదును వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్య అంటూ మన దగ్గరకు వచ్చిన వారికి సరైన పరిష్కారం చూపించడమే ప్రధాన ద్యేయంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమయపాలన, ప్రజాస్పందన, పారదర్శకత మీదే పరిపాలన ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతి అధికారి చిన్న చిన్న ఫిర్యాదులకు కూడా సత్వరం స్పందించి అర్జీదారులకు పరిష్కారం చూపించగలిగితే అర్జీదారుల్లో విశ్వాసం పెరుగుతుందన్నారు. అర్జీదారులు తమ సమస్యలను పూర్తి వివరాలతో అధికారులకు సమర్పించాలని సూచించారు. ప్రజా సమస్యలను సత్వరమే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు ప్రభుత్వం మీద మరింత నమ్మకం పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పిజిఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తుల్లో కొన్ని పార్వతీపురం మండలం బొడ్డవలస గ్రామ సర్వే నంబర్ 56 లో గల భూమిని వేరే వారు ఆక్రమణ చేసి, మమ్మల్ని బెదిరిస్తున్నారని వారిపై చర్యలు తీసుకుని మాకు రక్షణ కల్పించాలని బొడ్డవలస గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు. సాలూరు మండలం చంద్రపువలస గ్రామానికి చెందిన సింగారపు.ఈశ్వరరావు వ్యవసాయ భూములకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతూ కలెక్టర్ కు దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శిర్లు యాత్రకు సర్వం సిద్ధం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** శ్రీశ్రీశ్రీ శిర్లు పోతన్న స్వామివారి యాత్ర మహోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం మహా శివరాత్రి అనంతరం వచ్చే అష్టమి తిధినాడు నిర్వహించటం, గత కొన్ని శతాబ్దాల కాలంనుండి ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగానే ఈఏడాది ఫిబ్రవరినెల 24వతేదీన నిర్వహించనున్న శిర్లు పోతన్నస్వామివారి జాతరను, అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు నిర్వాహకులు అన్నిఏర్పాట్లను చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం స్వామివారికి కుంకుమపూజలు, హోమం, అన్నప్రసాదసమర్పణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి చరిత్ర ప్రజలకు వివరించేలా ఎంతో ప్రసిద్ధి చెందిన జమికులపాట కార్యక్రమాన్ని రాత్రి 9 గంటలకు బైరిపురం వాస్తవ్యులచే బుర్రకథ రూపంలో ప్రదర్శించనున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు ఆలంకరణలు చేపట్టారు. మంగళవారం తెల్లవారుజాము నుండే స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. ఉదయం నుండి స్థానికులు, బంధువులు ఇరుగు, పొరుగు కుటుంబాలనుండి సేకరించిన "జోగి"ని స్వామివారికి అప్పగించి, తమమొక్కులు చెల్లించుకుంటారు. స్థానిక సిర్లిపోతన్న వీధిలోగల స్వామివారిజలయం వద్ద జరిగే ఈకార్యక్రమాలతో పాటు, మంగళవారంనాడు మహాజాతర కూడా జరగనుంది. ఈ కార్యక్రమాలను పురస్కరించుకుని పట్టణంతోపాటు, సమీప గ్రామాలకు చెందిన ప్రజలుకూడా వేలసంఖ్యలో జాతరలో పాల్గొనటం ఆనవాయితీగా వస్తోంది. దీనిని దృష్టిలో ఉందుకొని ఈఏడాది కూడా వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ కొల్లి చెల్లంనాయుడు( భీమ) ఆధ్వర్యంలో కమిటీసభ్యులు స్థానికులు అన్నిఏర్పాట్లను సమకూర్చుకుంటున్నారు. ఇదిలా ఉండగా అష్టమితిధికి ఐదు రోజుల ముందునుండే ఆలయ పూజారి ఒంటినిండా చందనం పూసుకుని స్వామివారి అవతారంలో చేత వెమలిపించములు పట్టుకొని తలపై పాలజంగి ధరించి గ్రామంలో ప్రతివీధిని సందర్శిస్తారు. ఆసమయంలో స్థానికులు అత్యంత భక్తి, శ్రద్ధలతో పాల జంగిడిలో నగదు, బియ్యం వంటి కానుకలను స్వామివారికి సమర్పిస్తారు. ఇలా సేకరించిన బియ్యం, ధనంతో అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించటం కూడా జరుగుతుంది. సోమవారం రాత్రి పూర్తిజాగారం పాటించి ఆ జాగారం సమయంలో స్వామివారి చరిత్రనుమరోమారు జమికుల పాటరూపంలో ప్రదర్శించి భక్తులకు స్వామివారి చరిత్రను వివరిస్తారు. ఈమొత్తం కార్యక్రమంలో పాలజంగిడి ప్రదర్శనతోపాటు, సింధూరం కుండపంట ఆత్యంత ప్రధానమైనవిగా వీటిని వీక్షిస్తే మోక్షం సిద్ధిస్తుందనే నమ్మకంతో ఈ ప్రాంతప్రజలు అత్యంత భక్తి, ప్రపత్తులతోమెలుగుతారు. ఏడాదిలో ఒకే ఒక్కరోజుమాత్రమే జరిగే ఈయాత్రకు పాలకొండ మండలంతోపాటు, పరిసర మండలాలలోకూడా అత్యంత విశ్వాసం, ప్రాచుర్యం కలగలిసి ఉందటంలో ఏమాత్రంసందేహం లేదు. ఈఏడాది జరిగే కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## నేడు సిమెంటు రహదారి పనులకు శంకుస్థాపన

**– రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేష్ వెల్లడి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలోని ఆయా వీధులలో సిమెంటు రహదారుల నిర్మాణాలకు సంబంధించి మంగళవారం శంకుస్థాపన చేయనున్నామని గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తెలిపారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ స్థానిక విలేకరులతో మాట్లాడారు.గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచాయతీలోని ఆయా వీధులలో సిమెంట్ రహదారులు నిర్మాణం నిమిత్తం కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈమేరకు గ్రామంలోని గుంట్రెడ్డి అప్పలనాయుడు ఇంటి నుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు సిమ్మెంటు రహదారి మరియు పక్కా కాలువలు నిర్మాణం నిమిత్తం 3 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయన్నారు. అదేవిధంగా బొంతాడ జంగము నాయుడు ఇంటి నుంచి బోను రామినాయుడు ఇంటి వరకు సిమెంటు రహదారి నిర్మాణం నిమిత్తం 3 లక్షల 50 వేల రూపాయలు నిధులు మంజూరు జరిగాయని తెలిపారు. సిమెంట్ రహదారుల పనులు ప్రారం భానికి సంబంధించి మంగళవారం శంకుస్థాపన చేయనున్నామని సర్పంచ్ బొంతాడ మహేష్ పేర్కొన్నారు.

## పూర్వవిద్యార్థుల కలయిక అపూర్వం



**చీపురుపల్లి ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్) :** 60 ఏళ్ల కిందట ఎస్ఎస్ఎల్సి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి ముందుకు రావడం ముదావహ మని చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని డి ఉమామహేశ్వరి అన్నారు. అరవయ్యేళ్ళ కిందట ఎస్ఎస్ఎల్సి చదివిన 1964–65 బ్యాచ్ మొదలుకొని 1968–69 బ్యాచ్ వరకు ఐదు బాచ్ లు 75 – 80 ఏళ్ల వయస్సుగల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆహ్వానకమిటీ కన్వీనర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎంవిఎస్ఎన్ రాజు అధ్యక్షత వహించారు. ఈ సభలో పాల్గొన్న విద్యార్థులకు నాడు బోధన చేసిన ఉపాధ్యాయులు పి.ఆనందసాగర్, బి.ఉమామహేశ్వర రావు, పాఠశాల హెచ్ఎం ధనుకొండ ఉమామహేశ్వరిలను ఘనంగా సత్కరించారు. ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులను నిర్వాహక కమిటీ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో యు రాంబాబు, ఎస్ చిట్టికృష్ణారావు, పి.మోహనరావు, కింతలి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి సారి అందజేసిన విశ్వ బ్రాహ్మణ సంఘం



**చీపురుపల్లి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి సోమవారం సారీ సమర్పించారు. చీపురుపల్లి పట్టణంలో హడ్కో కాలనీ నుంచి విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కుటుంబ సభ్యులతో కలిసి మేళతాళాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సారిని సమర్పించారు. ఈ సందర్భంగా వివిధ రకాల స్వీట్లు, పండ్లు, పువ్వులు అమ్మవారికి కానుకగా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ శ్రీ కింజరాపు ఎర్రంనాయుడు 69వ జయంతి

**- ఘనంగా నివాళులర్పించిన ఎంపీ కలిశెట్టి కూటమి నాయకులు**



**రణస్థలం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** స్వర్గీయ కింజరాపు యర్రం నాయుడు 69వ జయంతి సందర్భంగా సందర్భంగా విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఎచ్చెర్ల నియోజకవర్గశీ ముఖ్యనాయకులతో కలిసి రణస్థలం మండలం, జె. ఆర్. పురం సూర్య పబ్లిక్ స్కూల్ వద్ద ఉన్న మాజీ కేంద్ర మంత్రివర్యులు, పెద్దలు, గౌరవనీయులు స్వర్గీయ శ్రీ కింజరాపు ఎర్రంనాయుడు గారి విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో రణస్థలం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు లంక శ్యామ్ , టిడిపి సీనియర్ నాయకులు డీజీమ్ ఆనంద్ రావు , పిసిని జగన్నాథం నాయుడు , లంక నారాయణ రావు , ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి భానుజీ నాయుడు, డిజిఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహానేత ఎర్రన్న 69వ జయంతి వేడుకలు



**సారవకోట ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:**సారవకోట మండల టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ఎర్రన్న జయంతి వేడుకలలో ఎర్రన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిస్తూ ఆయన విశిష్ట సేవలను స్మరించుకున్న మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ . ఈ సందర్భంగా కత్తిరి వెంకటటరమణ మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుండి ఎదిగి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిన గొప్ప ప్రజానాయకుడిగా ఎర్రం నాయుడు చరిత్రలో నిలిచిపోతారని సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోద్దిన రత్నాల నాయుడు,సురవరపు తిరుపతిరావు, పట్ట ఉమామహేశ్వరరావు, చీడి వెంకటరమణమూర్తి, దువ్వార జయరాం,సాదు అప్పలనాయుడు,కుంచి రాము,తర్ర నారాయణరావు,బోయిన రవి, నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తలసిల రఘురాం కుటుంబానికి మాజీ స్పీకర్ పరామర్శ



**ఆమదాలవలస, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:**వైసిపి అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కార్యక్రమాల నిర్వహణ రూపకర్త తలశిల రఘురామ్ తండ్రి తలశిల చంద్రశేఖర్ ఇటీవల పరమపదించిన విషయం విధితమే .ఈ నేపథ్యంలో సోమవారం విజయవాడ లో రఘురామ్ నివాసానికి వెళ్లిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం దివంగత చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రఘురామ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా నిలబడాలని ఆత్మస్థైర్యం నింపే మాటలు చెప్పారు. కుటుంబానికి ఎదురైన ఈ అపార లోటును భర్తీ చేయలేనిదేనని పేర్కొంటూ, ఇలాంటి కష్టకాలంలో అందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు, సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు, రణస్థలం ఎంపీపీ పిన్నింటి సాయి, రాష్ట్రా ఇంటలెక్చువల్ కార్యదర్శి పిల్లల రామకృష్ణ, కొత్తూరు మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత నేతకు మనస్ఫూర్తి నివాళి

**- కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మంత్రి అచ్చెన్నాయుడు**

**- కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు**



**శ్రీకాకుళం ఫిబ్రవరి23 మేజర్ న్యూస్:** ప్రజాసేవను ప్రాణంగా భావించిన మహోన్నత నాయకుడు కింజరాపు ఎర్రన్నాయుడు తనకు అన్నయ్యగానే కాదు, మార్గదర్శకుడిగా, జీవితానికి దిక్సూచిగా నిలిచారని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం దివంగత నేత ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా విజయవాడలోని మంత్రి అచ్చెన్నాయుడు క్యాంప్ కార్యాలయంలో శ్రీకాకుళం జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులతో కలసి ఎర్రన్నాయుడు విగ్రహానికి మంత్రి అచ్చెన్నాయుడు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం నిస్వార్థంగా పోరాడిన ఆయన అడుగుజాడల్లో నడవడం తనకు గర్వకారణమని, అలాంటి మహానేతకు తమ్ముడిగా పుట్టడం తన జీవితంలో అత్యంత అదృష్టమని భావోద్వేగంతో పేర్కొన్నారు. ఆయన చూపిన ధైర్యం, నిబద్ధత, ప్రజాహితం పట్ల అంకితభావం ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని, ఆయన ఆశయ సాధనకే తన ప్రతి శ్వాస అంకితం చేస్తానని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఎర్రన్నాయుడు నాయకత్వంలో శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందన్నారు. గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతులు, సాగునీటి ప్రాజెక్టులు, విద్యా, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపడంలో ఆయన ప్రత్యేక శైలి ఉండేదని గుర్తుచేశారు. ఢిల్లీలో ఉత్తరాంధ్ర స్వరంగా అభివృద్ధి కోసం ఎర్రన్నాయుడు గళం విప్పారని, రాష్ట్ర ప్రయోజనాల కోసం, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి న్యాయం జరగాలనే దృఢ సంకల్పంతో ఆయన పోరాడారని చెప్పారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలోనూ ప్రజా సంక్షేమాన్ని ముందుంచుకుని నిర్ణయాలు తీసుకున్న నాయకుడని కొనియాడారు.

### రాజకీయాల్లోకి స్ఫూర్తి నిచ్చిన మహానేత

ఎర్రన్నాయుడు నాయకత్వం స్ఫూర్తిగా తీసుకుని ఎంతో మంది యువకులు రాజకీయాల్లోకి వచ్చారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే తపన, నిబద్ధత, నిజాయితీ ఆయన వ్యక్తిత్వంలో అంతర్లీనంగా ఉన్నాయని చెప్పారు. ఆయన చూపిన మార్గం ఈ తరానికి ఆదర్శమని అభిప్రాయపడ్డారు.

### అలాంటి మహానేత నా అన్నగా ఉండటం నా అదృష్టం

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు భావోద్వేగానికి లోనై మాట్లాడుతూ, అలాంటి గొప్ప , ప్రజాహిత నాయకుడు నా అన్నగా ఉండటం నా జీవితంలో గొప్ప అదృష్టం. ఆయన ఆశయాలు, విలువలు, ప్రజాసేవా దృక్పథం నాకు ఎప్పటికీ మార్గదర్శకం అని అన్నారు. ఎర్రన్నాయుడు గారి ఆశయ సాధన కోసం తాను నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలంతా ఎర్రన్నాయుడు సేవలను స్మరించుకున్నారు. ఆయన అభివృద్ధి దృష్టి, దూరదృష్టి నాయకత్వం, ప్రజలతో ఉన్న అనుబంధం గురించి కొనియాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి, కూన రవికుమార్, బెందాలం అశోక్, గొండు శంకర్, గౌతు శిరీష, మామిడి గోవిందరావు, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జోగి రమేష్ ను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని



**-ప్రతీకార చర్యలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయటం తగదని హితువు**

**ఆమదాలవలస, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ :**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగి రమేష్‌ను మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆదివారం ఇబ్రహీంపట్నంలోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. కూటమి ప్రభుత్వ ప్రతీకార చర్యల వల్ల జోగి రమేష్, ఆయన కుటుంబ సభ్యులు పడిన ఆవేదనను, ఎదుర్కొన్న ఇబ్బందులను ఈ సందర్భంగా తమ్మినేని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాధ్యత గల ప్రతిపక్షంగా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే హక్కు తమకు ఉందని, కానీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురి చేస్తోందని మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో అనవసర రాద్ధాంతం చేసి ప్రభుత్వం అబాసుపాలైందని, అలాగే ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలను జోగి రమేష్ సమర్థవంతంగా ఎండగట్టారని గుర్తు చేశారు. ఈ కారణంతోనే ఆయనను టార్గెట్ చేస్తూ 'రెడ్ బుక్' రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడితే కూటమి సర్కార్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, జోగి రమేష్ కుటుంబానికి వైఎస్సార్సీపీ శ్రేణులన్నీ అండగా ఉంటాయని తమ్మినేని సీతారాం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దుంపల రామారావు, సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాంబాబు, రణస్థలం ఎంపీపీ పిన్నింటి సాయి, రాష్ట్రా ఇంటలెక్చువల్ కార్యదర్శి పిల్లల రామకృష్ణ, కొత్తూరు మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యం పి హెచ్ డవలపర్స్ అధినేత కు సత్కారం



**కొత్తూరు ఫిబ్రవరి 23(మేజర్ న్యూస్ ):**హైదరాబాద్ కు చెందిన ఎంపిహెచ్ డవలపర్స్ అధినేత, మరియు సామాజిక వేత్త బామిడి రాజును మండల పరిషత్ నేత దేశం పార్టీ నాయకులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు ముఖ్య అతిధిగా హజరైన కార్యక్రమంలో సన్మానించారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన బామిడి రాజు మెట్టూరు బిట్ త్రీ పాఠశాల ఆవరణలో స్వామి వివేకానంద విగ్రహాన్ని బామిడి రాజు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే అనుచరుడు గా ఉంటూ ఆయన స్ఫూర్తి మేరకు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న రాజు విద్యార్థులకు స్ఫూర్తి ఇచ్చేందుకు విగ్రహం నెలకొల్పారు. ఈ సందర్బంగా వైస్ ఎంపిపి లోతుగెడ్డ మాట్లాడుతూ వివేకానంద సూక్తులు ఆయన ఆశయాలు విద్యార్థులు అలవరచు ఉన్నత శిఖరాలకు చేరుకొంటారని అన్నారు. విగ్రహం ఏర్పాటు చేసిన రాజుకు పాఠశాల సిబ్బంది, గ్రామపెద్దలు, విద్యార్థులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యల్ తులసీ వర ప్రసాదరావు , కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ యం వై గోవిందరావు,సర్పంచ్ కోయిలాపు శ్రీనివాసరావు, సంజీవ రావు, వాలి పల్లి వెంకట రమణ, చింతాడ రామస్వామీ, పడ్డ లోకేష్ , హనుమాన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



**నరసన్నపేట ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు విద్యార్థులు తల్లిదండ్రులు ఉరుకులు పరుగుల మధ్య సోమవారం ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాల భద్రతా ఏర్పాట్లను ఎస్సై బి. గణేష్ పరిశీలించారు. ఇటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. నరసన్నపేట పట్టణంలోని సంపత్ సాయి జూనియర్ కళాశాల వద్ద ఉదయం 8 గంటలకే విద్యార్థుల కోలాహలం నెలకొంది. పట్టణంలోని అన్ని కళాశాల వద్ద ఈ హడావుడి కనిపించింది.

## జోనల్ స్థాయి అబాకస్ లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ



**నరసన్నపేట ఫిబ్రవరి 24 మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణం నేతాజీ వీధిలోని విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు జోనల్ స్థాయి అబాకస్ పోటీలలో ప్రతిభ చాటారు. ఆదివారం విజయనగరంలో నిర్వహించిన ఈ పోటీలలో పాఠశాలలో 2వ తరగతి చదువుతున్న కాపురారం చౌదరి మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఇదే పోటీలలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థుల వివరాలు మొదటి తరగతి చదువుతున్న గంగిట్ల శశాంక్ జిల్లాస్థాయి ఫస్ట్ ప్రైజ్, పిసా కార్తీషా సెకండ్ ప్రైజ్, రెండవ తరగతి చదువుతున్న కాపురారం చౌదరి థర్డ్ ప్రైజ్, 3వ తరగతి చదువుతున్న కలివరపు అశ్విన్ ఫస్ట్ ప్రైజ్, 4వ తరగతి చదువుతున్న మైలుపల్లి శ్యామ్ కార్తీక్ ఫస్ట్ ప్రైజ్, బొజ్జల మోహిత్ సెకండ్ ప్రైజ్, సాధించి సత్తా చాటారు. అబాకస్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విజ్ఞాన్ విద్యానికేతన్ యాజమాన్య సభ్యులు కలివరపు రామకృష్ణ, బాడాన నారాయణరావు, ఇప్పిలి రవికుమార్, పంగ సత్యం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## జేఈఈ మెయిన్స్ లో ప్రతిభ చాటిన శ్రీ జ్ఞాన జ్యోతి పూర్వ విద్యార్థులు





**నరసన్నపేట ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ :** నరసన్నపేట పట్టణంలోని శ్రీ జ్ఞాన జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలో 10వ తరగతి విద్యను పూర్తి చేసి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గొల్లంగి అరవింద్ 98.230 పర్సంటేల్, కురుమిని హేమ సుందర్ 96.729 పర్సంటేల్ సాధించి తమ సత్తా చాటారు. పూర్వ విద్యార్థులైన వీరు ఇరువురి ఫలితాలు తమకెంతో ఆనందాన్ని కలిగించిందని పాఠశాల యాజమాన్య సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులను అభినందిస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్పొరేట్ పాఠశాలల కంటే మిన్నగా ఆరువ తరగతి నుండి ఐఐటి విద్యను అందించడం వల్ల తమ పాఠశాలలో చదువుకున్న ఇరువురి విద్యార్థులు జేఈఈ మెయిన్స్ పరీక్షల చెత్త చాటారని, ఉత్తమ విద్యార్థులు అందించడమే శ్రీ జ్ఞాన జ్యోతి విద్యా సంస్థ ప్రత్యేకతని, నరసన్నపేట పరిసర ప్రాంత విద్యార్థులకు ఐఐటి విద్యను అందించేందుకు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిరంతరము తమ ప్రయత్నం కొనసాగుతూ ఉంటుందని పాఠశాల యాజమాన్య సభ్యులు వెలమల భాస్కరరావు, బోర రామారావు, పాగోటి లక్ష్మి, తర్ర సత్యనారాయణ అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# సత్ప్రవర్తనతో మెలగాలి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:**ముద్దాయిలు జైలులో సత్ప్రవర్తనతో మెలగాలని, శిక్షా కాలం ముగిసిన తర్వాత సమాజంలో మంచి వ్యక్తులుగా గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి కె. హరిబాబు హితవు పలికారు. చట్టపరమైన చిక్కులతో ఇబ్బంది పడుతున్న వారు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని ఆయన సూచించారు. సోమవారం అంపోలులోని జిల్లా కారాగారాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీల కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన, వారికి అందుతున్న ఆహారం, ఆరోగ్య సదుపాయాలు జైలులో పారిశుద్ధ్యాన్ని స్వయంగా పరిశీలించారు. వంటశాలను తనిఖీ చేసి, ముద్దాయిలకు నాణ్యమైన ఆహారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జైలర్ దివాకర్ నాయుడు, కారాగార సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రన్నాయుడు ఆశయాలను కొనసాగిద్దాం



**- సిక్కోలంటే ఎర్రన్న ఎర్రన్న అంటే సిక్కోలు**

**- కేంద్ర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు**

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** సిక్కోలు ముద్దుబిడ్డ, సిక్కోలు ఘన కీర్తిని ఢిల్లీలో చెరగని ముద్ర వేసుకున్న మాజీ కేంద్రమంత్రి, దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు ఆశయాలను కొనసాగిద్దామని, సిక్కోలంటే ఎర్రన్న ఎర్రన్న అంటే సిక్కోలు అని కేంద్ర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడులు అన్నారు. సోమవారం ఎర్రన్నాయుడు 69వ జయంతి సందర్భంగా తమ స్వగ్రామం నిమ్మాడలో ఎర్రన్నాయుడు ఘాట్ వద్ద మంత్రులు కుటుంబసభ్యులుతో చేరుకుని నివాళులు అర్పించారు. మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎస్పీ కింజరాపు ప్రభాకర్ తదితరులు ఎర్రన్నాయుడు ఘాట్ వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే టిడిపి నేతలు బోయిన గోవిందరాజులు, వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, బగాది శేషగిరి, పినకాన అజయ్‌కుమార్, మల్ల బాలకృష్ణ, చంద్రశేఖర్,చౌదరి బాబ్జి. ధనలక్ష్మి, పీఎంజే బాబు, పార్లమెంటరీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, మెండ దాసునాయుడు తదితరులు నివాలులర్పించారు. అలాగే కోటబొమ్మాళి టిడిపి పార్టీ కార్యాలయంలో గల ఎర్రన్నాయుడు విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్ ఆద్వర్యంలో టిడిపి నాయకులు పూలమాలలువేసి నివాలులర్పించారు. అలాగే మండలంలోగల అన్ని గ్రామాల్లో ఆయా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా నిమ్మాడలో ఏర్పాటు చేసిన స్టేట్ బ్యాంకును ఆయన ప్రారంబించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేంద్రమంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అప్పలరాజు, ఎంపీడీవో ఫణీంద్రకుమార్, బ్యాంకు అధికారులు ఉన్నారు.

## లోతుగెడ్డ ఆధ్వర్యంలో ఎర్రన్న జయంతి వేడుకలు

**కొత్తూరు ఫిబ్రవరి 23(,మేజర్ న్యూస్ )** కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు 69 వ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన కొత్తూరు లో దేశం నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎర్రం నాయుడు చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు . పేద బడుగు వర్గాల ప్రజలు అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని అన్నారు .ఆంధ్రప్రదేశ్ వాని ఢిల్లీ లో ాూఅఅఙజవతీయిుతీఎ, పార్టీ కి సేవలు చేశారని అన్నారు కార్యక్రమంలో యల్ తులసీ వర ప్రసాదరావు, సర్పంచ్ పుచ్చ అప్పారావు, లోతుగెడ్డ ఆనందరవు, కోయిలాపు సంజీవరావు, వడమ శ్రీనివాసరా వు సీపాన అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రజానేత ఎర్రన్నాయుడు : సలాన



**మెలియాపుట్టి. ఫిబ్రవరి 23. మేజర్ న్యూస్:**ప్రజా సేవలో తిరుగులేని నిబద్దత, నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు కింజరాపు ఎర్రన్నాయుడు అని కోసుమాల పిఎసిఎస్ అధ్యక్షుడు సలాన మోహనరావుఅన్నారు. సోమవారం మెలియాపుట్టి వేణుగోపాల స్వామి ఆలయ లో ఎర్రం నాయుడు జయంతి వేడుకలు మండల టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రం నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేశారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సలాన మాట్లాడుతూ ....ప్రజా సమస్యలపై ఎర్రము నాయుడు స్పందించే విధానం, అనేక క్లిష్టమైన సమస్యలపై పోరాటం నేటి తరానికి ఆదర్శనీయమని కొనియడారు. ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరచిపోని ప్రజా నాయకుడు అని తెలిపారు. రాష్ట్రానికి, తనని నమ్ముకున్న ప్రజలకి న్యాయం చెయ్యాలనే బలమైన సంకల్పం ఉంటే భాష అసలు సమస్యే కాదంటూ దిల్లీ రాజకీయాల్లో ఎర్రన్న చెరగని ముద్ర వేసారని గుర్తు చేసుకున్నారు. ఉత్తరాంధ్ర ముద్దు బిడ్డ ఎర్రన్నాయుడు ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, భాస్కర్ గౌడ్, ఏరుసు శ్రీనివాస్ రెడ్డి, ఏరుసు కృష్ణారావు, రేఖాన వాసు, బసవ భాస్కరరావు, బసవ పరమేశ్వర రెడ్డి,కృష్ణారావు మాస్టారు, కదంబల పైడిరాజు, పడాల శ్రీను, ఎల్లం నాయుడు ,సయ్యద్ సిలార్, వసంత్ కుమార్, దుక్క జోగారావు ,మాడుగుల భానుజీరావు ,రామరాజు ఎన్ మనోజ్ ,భాస్కరరావు, మనోజ్, వెంకట్ ,తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 4న జల దీక్షలు




**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** కొండపేట లిఫ్ట్ మరమ్మతులు చేయాలను కోరుతూ మార్చి 4వ తేదీన జగన్నాధపురం లో జల దీక్షలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు సిఐటియు జిల్లా కార్యదర్శి హెచ్ ఈశ్వర రావులు పిలుపునిచ్చారు. రైతు కన్నీరు ఆగాలంటే వంశధార నీరు రావాలని అన్నారు. కోటబొమ్మాలి మండలం జగన్నాధపురం గ్రామ యువజన సంఘం కార్యాలయంలో జరిగిన కోటబొమ్మాలి మండలం కొండపేట లిఫ్టు ఇరిగేషన్ జల సాధన కమిటీ విస్తృతస్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కొండపేట ఎత్తిపోతల పథకం నాసిరకం పనులు వలన 2019లో ప్రారంభిస్తే 2020కే మరా మత్తులకుగురై నీరు ఆగిపోయిందని దీంతో రైతాంగం తీవ్రమైన నష్టానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కొండపేట లిఫ్టు పరిధిలో 22 గ్రామాలు లలో 2500 ఎకరాలు కు సాగునీరు అందక సరైన పంటలు పండక రైతాంగం వలసలు వెళ్ళవలసి వచ్చిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు లేక రైతాంగం పంటల పండగ పెట్టిన పెట్టుబడికి వడ్డీలు కట్టలేక అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు, ఎన్నికల్లో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు గారు అధికారంలోకి వచ్చిన వెంటనే లిఫ్ట్ మరమ్మత్తులు చేసి నీరు ఇస్తామన్నా హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొండపేట లిఫ్ట్ బాగుచేసి వెంటనే నీరు ఇవ్వాలని కోరుతూ లిఫ్టు పరిధి గ్రామాలలో చైతన్య సభలు, అధికారులకు వినతి పత్రాలు, సంతకాలు సేకరణ చేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో లిఫ్ట్ ఇరిగేషన్ జల సాధన కమిటీ సభ్యులు. సనపల నారాయణరావు గుంట అప్పన్న జి అప్పలరాజు సనపల ఖజానారావు జి లక్ష్మణరావు సింగూరు విశ్వనాథం గుంట దాలయ్య ఎస్ స్వాతి శ్యామలమ్మ నాగమణి రోహిణి కుసుమ సూరమ్మ మాణిక్యము జయమ్మ పున్నమ్మ భాగ్యం తేజమ్మ తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి సమస్యను తీర్చండి



**నరసన్నపేట ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:**నరసన్నపేట నియోజకవర్గ పరిధిలోని సారవకోట మండలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని , మూడు మండలాల్లో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. సోమవారం జీరో అవర్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి సరఫరా కోసం ప్రారంభించిన ప్రాజెక్టు గత ప్రభుత్వ కాలంలోనే ప్రారంభమైనప్పటికీ, నిధుల కొరత, పరిపాలనా కారణాలతో పనులు నత్తనడకన వలన పనులు ఆగిపోయాయని అన్నారు. ప్రస్తుతం పనులు మళ్లీ ప్రారంభమైనప్పటికీ, ప్రాజెక్టు అమలులో ప్రధాన సమస్యగా భూగర్భ జలాల కొరత ఉందని, ముఖ్యంగా సారవకోట ప్రాంతంలో భూగర్భ జలాలు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అక్కడి ప్రజల్లో కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నట్లు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, కొండ ప్రాంతం కావడంతో గ్రౌండ్ వాటర్ అందుబాటులో లేకపోవడం సమస్యను మరింత తీవ్రమైందని అన్నారు.అలాగే జలుమూరు మండలంలో కూడా భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయాయి అని అన్నారు. నరసన్నపేట మండలంలోని ఐదు పంచాయతీల్లో భూగర్భ జలాల తప్పు, పోలాకి మండలంలో ఉప్పునీరు మాత్రమే లభిస్తోందని, దీనివల్ల తాగునీటి ఉత్పత్తి చేయడం సాధ్యం కాక ప్రజలు శుద్ధమైన నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో సమీపంలో ఉన్న గొట్టా బ్యారేజ్ రిజర్వాయర్ నుంచి ప్రొటెక్టెడ్ డ్రింకింగ్ వాటర్‌ను నియోజక వర్గానికి సరఫరా చేయాలని ప్రజల తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గొట్టా బ్యారేజ్ నుంచి నీటి సరఫరా కల్పిస్తే నియోజకవర్గంలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు

## అంగన్వాడీలు రిలే నిరాహార దీక్ష



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదురుగా సోమవారం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు రిలే నిరాహార దీక్ష చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు నిరసనలు తెలియజేస్తున్న సందర్భంగా కోటబొమ్మాళిలో కూడా ఐసిడిఎస్ పిఓ ఆఫీస్ వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టామన్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కనీస వేతనాలు, పెండింగ్లో ఉన్న సూపర్వైజర్ పోస్టులు, వేసవి సెలవులు, తదితర అన్ని పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు. గొండు నీలన్న, అంగన్వాడి ప్రాజెక్టు నాయకులు యం.లక్ష్మీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిన కూటమి ప్రభుత్వం




**- జాబ్ క్యాలెండర్ హామీ ఏమైంది?**

**పాతపట్నం మేజర్ న్యూస్: ఫిబ్రవరి 23:**అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు ఆకాశమంత ఆశలు చూపి, గద్దెనెక్కిన తర్వాత వారిని నట్టేట ముంచడం చంద్రబాబు నాయుడు వెన్నతో పెట్టిన విద్య అని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో మరియు ప్రచార సమయంలో ప్రతి ఏటా జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రగల్భాలు పలికారు. ఇప్పుడు ఫిబ్రవరి ముగుస్తున్నా దాని ఊసే లేకపోవడం నిరుద్యోగులను వంచించడమే. హామీ ఇచ్చినప్పుడు లేని ఇబ్బందులు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయి? నిరుద్యోగ యువత ఓట్లతో గెలిచి, ఇప్పుడు వారికి మొండిచేయి చూపడానికి సిగ్గు అనిపించడం లేదా? అని ప్రశ్నించారు.గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో జగన్ చెప్పిన విధంగా లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులకు అండగా నిలిచారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టడమే కాకుండా, కొత్త నోటిఫికేషన్ల విషయంలో కాలయాపన చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది యువత కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు ఖర్చు చేస్తూ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం మాట మార్చడం వల్ల వారి భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలను మోసగించడంలో టీడీపీ కూటమి ప్రభుత్వం మరోసారి తన నైజాన్ని రుజువు చేసుకుంది. ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే మెగా డీఎస్సీతో పాటు అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి. లేనిపక్షంలో నిరుద్యోగుల పక్షాన వైఎస్ఆర్సీపీ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** సిక్కుల సింహం కింజరాపు ఎర్రంనాయుడు జన్మదినం సందర్భంగా శ్రీ శిమ్మి నాయుడు చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో మండలం తిలారు గ్రామం వారి ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి,విశాఖపట్నం సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ ఒప్తమోలజిస్ట్ జి.అరుణ 80 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించగా 35 మందికి కేటరాక్ట్ సర్జరీ కి ఎంపిక చేశారు ఇంకా 2 కంటి పొరకి, 1 కంటి నరలకి, 2 కంటి నల్ల గుడ్డు, 1 చిన్న పిల్లలో ఇబ్బందులకి, రెఫర్ చెయ్యడం జరిగింది అంతే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ యం. మనీషా, తర్ర రామ క్రిష్ణ , ఎంపీపీ , తర్రా జనార్ధన్ రావు, ఆసుపత్రి వైద్య సిబ్బంది మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారికి ముఖ్యంగా పేదలకు వైద్య సేవలు చేరువ చేయాలనే ముఖ్య ఉద్దేశం తో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సర్జరీ కి ఎంపికైన వారందరికీ శంకర్ కంటి ఆసుపత్రి,విశాఖపట్నం బస్ ద్వారా తీసుకొనివెళ్లి ,ఆపరేషన్ చెసి మళ్లి తిరిగి బస్ లో తిరిగి తీసుకొని రాబడును, ఈ కార్యక్రమం లో క్యాంప్ కోఆర్డినేటర్ సీహెచ్. అశ్విని కుమార్ వైద్య సిబ్బంది దీపికా పాల్గొన్నారు.

## అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన



**మెలియాపుట్టి. ఫిబ్రవరి 23. మేజర్ న్యూస్:**ప్రతి ఒక్కరు చదవడం ,రాయడం నేర్చుకోవాలని (సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లెటర్స్ లిటరసీ, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం. నందిగాం) కౌన్సిలర్ జోగేంద్ర నాయుడు అన్నారు.సోమవారం మెలియాపుట్టి ఉపాధి హామీ పనులు వద్ద వేతనదారులకు అక్షరాస్యత ,సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ ఫోన్ కు వచ్చిన అనవసరపు కాల్స్ స్వీకరించవద్దని బ్యాంకుల నుంచి అని చెప్పి ఓటిపిలు అడిగితే చెప్పవద్దని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాములమ్మ, రామారావు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ చాణుక్య, మెట్లు దల్లి సుమలత రెడ్డి, సుధీర్ ,వేతన దారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ఏటీఎఫ్ సభ్యులు సోమవారం నిమ్మాడలో కేంద్ర పౌరవిమానాయానశాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ఏటీఎఫ్ పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని పార్లమెంటు సభ్యులకు వినతి పత్రం అందజేయటం జరుగుతుందని అందులో భాగంగా వినతి పత్రం అందజేశామని ఆయన తెలిపారు. కేంద్రప్రభుత్వంలో మాట్లాడి ఉపాధ్యాయులకు టెట్‌నుంచి మినహాయింపు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చల్ల కేశవరావు , శ్రీనివాసరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ స్థాయిలో తులసి మిశ్రో ప్రతిభ



**ఎల్ ఎన్ పేట ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:**మాతృ భాష దినోత్సవం సందర్భంగా లక్ష్మీ నర్సు పేట క్లస్టర్ స్థాయిలో ఉక్తలేఖనం మరియు వ్యాసరచన పోటీలు యందు మోడల్ ప్రాథమిక పాఠశాల, లక్ష్మీ నర్సు పేట నందు 5 వ తరగతి చదువుతున్న తులసి మిశ్రో ప్రథమ స్థానంలో నిలిచింది.తులసీ మిశ్రో ను మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి, ఉపాధ్యాయులు లయన్.ఎం.కె.మిశ్రో,ఎన్. రామారావు,పి.లక్ష్మణరావు, టి.ఉపేంద్ర లు బహుమతులు అందజేసి,అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి -విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



**పలాస, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:**ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి.సోమవారం పలాస డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారిణి. వెంకటేష్ పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించబడుతున్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు.పరీక్షా హాళ్ళు,ప్రత్యేక అవసరాల (పిహెచ్) గదులు,కంట్రోల్ రూమ్,సీసీ కెమెరాల పనితీరు,త్రాగునీటి సదుపాయాలు మరియు ఇతర మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించారు.పరీక్షలకు ఎటువంటి అవకతవకలు,చీటింగ్, స్లిప్పులు లేదా నిబంధనల ఉల్లంఘనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పరీక్షా నిర్వహణ ప్రశాంతంగా,నియమ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతున్నట్లు ఆర్డీఓ వెంకటేష్ తెలిపారు. ఈయన వెంట పలాస ఎంఈఓ శ్రీనివాసరావు ఉన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడిట్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 294 మంది విద్యార్థులు మొదటి ఇంటర్ పరీక్ష రాయాల్సి ఉండగా 11మంది గైర్హాజరు అయ్యారని డీవో ప్రసన్నకుమార్ తెలిపారు. 11 మంది ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు. పరీక్ష కేంద్రంలో మంచినీటి సౌకర్యంతో పాటు పీహెచ్ సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

## కూటమి ప్రభుత్వం లో ఉపాధి హామీ పథకానికి తూట్లు



**పలాస, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:**కూటమి ప్రభుత్వం లో ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచిందని పలువురు ఉపాధి కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం పలాస మండలం బొడ్డపాడు సచివాలయ అధికారి సుజాతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎఐసిసిటియు జిల్లా నాయకులు కుత్తం దృశ్యం మాట్లాడుతూ కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం వాటాతో ఉపాధి హామీ కార్మికులకు పని కల్పించాల్సి ఉండగా నేడు ఆ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కార్మికులకు పనులు కల్పించలేని పరిస్థితి ఎదురయిందని మండిపడ్డారు. గతంలో సంక్రాతి నాటికే ఉపాధి కార్మికులకు పనులు ముమ్మరంగా కల్పించే వారిని,నేడు పనులు కల్పించకపోవడంతో మళ్లీ యువకులు వలస బాట పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 1,25,000 కోట్ల బడ్జెట్ నుండి 86 వేల కోట్ల కి బడ్జెట్ తగ్గించి అంచెలంచెలుగా ఉపాధి హామీ పథకం ఎత్తివేయడానికి కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జిల్లా వ్యాప్తంగా పనులు కల్పించాలని లేనియెడల ఉపాధి కూలీలను కదిలించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిలభారత మహిళా సంఘం నాయకులు పోతనపల్లి సుందరమ్మ తో పాటు ఉపాధి కార్మికులు కే కవిత బి భువనేశ్వరి, కే కళావతి,ఎం మోహినమ్మ, ఊర్వశి, గున్నమ్మ, వై జానకమ్మ, ఎం వల్లమ్మ,టి నిర్మల, రామారావు, రాజారావు,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎం. ఈ. ఓ



**నరసన్నపేట ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:** నరసన్నపేట బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు సోమవారం పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులకు అమలవుతున్న వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలవుతున్న తీరును పరిశీలించారు. మెరుగైన ఫలితాలు సాధనకు ఉపాధ్యాయులు అవలంబించవలసిన పద్ధతులను ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షలు రాసే విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుల బోధనలను విద్యార్థులు తప్పక అవలంబించాలని, ఉత్తమ మార్కులు సాధించేందుకు అవసరమైన సలహాలు విద్యార్థులు ఖండించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యలు సాధనకు అంగన్వాడీ లు ధర్నా



**కొత్తూరు ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్):** అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐసిడియస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా సంఘాల నేత సిర్ల ప్రసాదరావు మాట్లాడుతూ వేతనాలు పెంచాలని, ఇంతవరకు డి ఎ , గాని పి ఆర్ సి అమలు చేయడం లేదని అంగన్వాడీ లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ లకు బాలింతలు , గర్భిణులకు యఫ్ ఆర్ యస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ లకు ఇచ్చిన సెల్ ఫోన్ లు సరఫరా చేసి నాలుగు సంవత్సరాలైందని , ట్యూజి బి ర్యామ్ తో ఫోర్ జి బి నెట్ వర్క్ కలిగిన ఫోన్ లతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ పెంచాలని కోరారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నేతలు కే బోడెమ్మ , పద్మావతి, ధనలక్ష్మి ,నిర్మల రాజేశ్వరి , వాణి,ఉత్తర కళావతి, హేమలత , అమ్మాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తలశిల కుటుంబానికి ధర్మాన కృష్ణదాస్ పరామర్శ



**పోలాకి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్** :వైకాపా అధినేత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం పితృవియోగం పట్ల మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల మరణించిన రఘురాం తండ్రి తలశిల చంద్రశేఖర్‌కు నివాళులర్పించేందుకు సోమవారం విజయవాడలోని వారి నివాసానికి కృష్ణదాస్ వెళ్లారు. అక్కడ చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం రఘురాంను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కృష్ణదాస్ మాట్లాడుతూ.. చంద్రశేఖర్ మరణం ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులందరూ మనోధైర్యంతో ఉండాలని, తమ వంతు అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. తరలివచ్చిన నేతలు ఈ పరామర్శలో కృష్ణదాస్‌తో పాటు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే టెక్కలి, ఆమదాలవలస నియోజకవర్గాల వైఎస్‌ఆర్సీపి సమన్వయకర్తలు పేరాడ తిలక్, చింతాడ రవి, రణస్థలం పార్టీ అధ్యక్షులు గొర్లె శ్రీనివాస్ తదితరులు చంద్రశేఖర్‌కు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## అంగన్ వాడి కార్మికుల రిలే దీక్ష



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:-** సమస్యలు పరిష్కారించాలని కోరుతూ మండల కేంద్రంలో సీఐటీయు అద్వర్యలో అంగన్వాడీ కార్మికులు సోమవారం రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సూర్య నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం అయిన అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. కనీస వేతనం రూ 26.వేలు చెల్లించి, మినివర్కర్ల కు.మెయిన్ వర్కర్లుగా మార్చాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ సెలవులు మంజూరు చేసి, గ్రాడ్యుటి అమలు చేయాలినీ చెప్పారు. సూపర్ వైజర్ పోస్టులు భర్తీ చేసి మే నెలాంత వేసవి సెలవులు ఇవ్వాలన్నారు. ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలి..ప్రిస్కూల్ బలోపేతనం చేసి, తల్లికి వందనం పథకం అమలు చేయాలని ఆయన కూటమి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కె కొండమ్మ,జి పవిత్ర, టిసత్యవతి,వి రాద, లలిత,కె నీలమ్మ, అధికసంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

## దివిస్ ఆధ్వర్యంలో పాఠశాలలో వైద్య శిబిరం



**భీమిలి, ఫిబ్రవరి 23,మేజర్ న్యూస్:** చిప్పాడ దివిస్ లేబరేటరీ లిమిటెడ్ ప్రతి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించే వార్షిక ఆరోగ్య శిబిరం సొమవారం రోజున పెద్దనాగమయ్యపాలెం పంచాయితీ లో చిన్న నాగమయ్యపాలెం మండల ప్రాథమిక ఉనత పాఠాశాల నందు నిర్వహించారు. భీమిలి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కళ్యాణి పెద్ద నాగమయ్యపాలెం మండల ప్రాథమిక ఉన్నత పాఠాశాల , చిన్న నాగమయ్యపాలెం మండల ప్రాథమిక ఉన్నత పాఠాశాల ,పాతపాలెం ఎంపీపీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు 60 మందికి వైద్య పరీక్షల నిర్వహించారు ప్రతి విద్యార్థిని పరీక్షించి వారికి అవసరమైన మందులను దివిస్ వారిచే ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణి మాట్లాడుతూ చిన్న పిల్లలు తరచుగా వస్తున్న కాలానుగుణ మరియు అనారోగ్య సమస్యల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియపరిచారు. అనంతరం ఫస్ట్ ఎయిడ్ కిట్ సి ఎస్ ఆర్ మేనేజర్ డి సురేష్ కుమార్ చేతులమీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కే నరసింహ , వైద్య సిబ్బంది, రాముడమ్మ రత్నం, అంజలి ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు బీమా సౌకర్యాలు 2లక్షల ఇన్సూరెన్స్



**హుకుంపేట. ఫిబ్రవరి 23(సూర్య.. మేజర్ న్యూస్ ):**అంగన్వాడీ కార్యకర్తలకు ఉపయోగపడేలా ఆంధ్రప్రదేశ్లోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనను రాష్ట్రంలోని అంగన్వాడీలకు వర్తింపజేయనున్నారు. ఈ మేరకు ఏపీ స్త్రీ శిశు సంక్షేమ శాఖ చర్యలు చేపట్టింది. ఈ నిర్ణయంతో అంగన్వాడీ కార్యాకర్తలకు లబ్ధి చేకూరుతుందని అధికారులు చెప్తున్నారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన :-మరోవైపు అంగన్వాడీ కార్యకర్తలకు అనుకోకుండా ఏదైనా ప్రమాదం వాటిల్లితే ప్రమాద బీమా చెల్లించేలా ఈ పథకం తీసుకువచ్చారు. 18ఏళ్ళ నుంచి 50 ఏళ్ళ వయసు మధ్యలో ఉన్నవారికి ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన వర్తింపజేస్తున్నారు. ఈ పథకం లబ్ధి పొందటం కోసం అంగన్వాడీ కార్యకర్తలు.. ఏడాదికి రూ. 436 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఏదైనా ప్రమాదం జరిగినా, సహజ మరణం సంభవించినా కూడా ఈ పథకం కింద రూ. 2లక్షలను బాధిత కుటుంబానికి అందిస్తారు. అయితే 50ఏళ్ళు దాటిన వారికి ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన వర్తించదు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన :- మరోవైపు కేంద్రం తెచ్చిన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనను కూడా ఏపీ ప్రభుత్వం అంగన్వాడీలకు వర్తింపజేయనుంది. ఈ పథకం లబ్ధి పొందడానికి ఏటా కేవలం 20రూపాయలు ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. ఈ పథకం కింద అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి వైకల్యం సంభవిస్తే బీమా డబ్బులు అందిస్తారు. ప్రమాదంలో పూర్తిస్థాయి వైకల్యం సంభవిస్తే రూ. 2లక్షలు, చనిపోతే రూ. 2లక్షలు అందిస్తారు. ప్రమాదం కారణంగా పాక్షిక వైపల్యం సంభవిస్తే లక్ష రూపాయలు అందిస్తారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల తనిఖీ



**అరకులోయ,ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:**అరకులోయ మండల పరిధిలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను పాడేరు డి.ఎస్.పి.అభిషేక్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఈనెల 23వ తేదీ నుంచి జరుగుతున్న నేపథ్యంలో అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి,స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి. గోపాలరావులతో కలిసి డీఎస్పీ తనిఖీలు చేపట్టారు. పకడ్బందీ ఏర్పాట్ల మధ్య ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైనప్పటికీ మాస్ కాపీయింగ్ నిరోధించేలా ముందు జాగ్రత్త చర్యగా పోలీసు ఉన్నతాధికారులు పరీక్షా కేంద్రాలను క్షుణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాడేరు డి.ఎస్.పి.అభిషేక్ పలు ముఖ్య సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ప్రజలు గుంపులు గుంపులుగా నిలబడరాదని, పరీక్ష సమయంలో లౌడ్ స్పీకర్లు,డిజెలు శబ్ద కాలుష్యం కలిగించే కార్యక్రమాలు స్టేజ్ ప్రోగ్రామ్స్ నిర్వహించరాదని, పరీక్షా కేంద్రాల వద్ద వాహనాలను అనవసరంగా నిలిపివేయ రాదని,ట్రాఫిక్ కు అంతర్యం కలగకుండా సహకరించాలని, జెరాక్స్ ఫోటో కాఫీ దుకాణాలను పరీక్ష సమయంలో మూసి వేయాలని,ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా చర్యలు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని,సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయరాదని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు,గస్తీ నిర్వహిస్తామని,ఈ మేరకుప్రజలు ఈ సూచనలను గమనించి వ్యవహరించాలని పాడేరు డిఎస్పి అభిషేక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పార్వతి పాల్గొన్నారు.

## అల్పపీడనం సందర్బంగా

## జి. మాడుగుల రహదారి బురదమయం



**హుకుంపేట. ఫిబ్రవరి 23.(మేజర్ న్యూస్ ):**అల్పపీడనం కారణంగా అల్లూరి జిల్లాలో జి. మాడుగుల, పాడేరు, హుకుంపేట, డుంబ్రిగుడ, అరకు మండలాల్లో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం వరకు కురిసిన వర్షానికి జి. మాడుగుల మండలంలో హైవే రహదారి నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో బురద మాయం కావడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు.

# తల్లిదండ్రులకు చేతులు జోడించి నమస్కరించి చేసుకుంటున్న విన్నపం

## - ఓ సబ్ ఇన్స్పెక్టర్ ఆవేదన




**హుకుంపేట. ఫిబ్రవరి 23.(మేజర్ న్యూస్):** క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే పాఠశాలల్లో విద్యార్థుల హెయిర్ స్టైల్ పై, వారి నడవడికపై ఎన్నిసార్లు హెచ్చరించినా, వారి ప్రవర్తనలో మార్పు రావడం లేదు. ఉపాధ్యాయులు చూస్తూ, ఏమిచేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నారు.తల్లిదండ్రులకు తమ పిల్లలపై శ్రద్ధ, నియంత్రణ లేకపోతే ఇలానే తయారవుతారు.క్రమశిక్షణ మాటలతో రాదు. కొద్దిపాటి దండన, భయభక్తులు ఉంటేనే వస్తుంది.పిల్లలకి బడిలో భయంలేదు,ఇంట్లో భయం లేదు.అందుచేతనే సమాజం ఈరోజు భయభ్రాంతులకి గురి అవుతున్నది.వాళ్ళే ఈరోజుల్లో రౌడీలుగా తిరుగుతున్నారు. అభం శుభం తెలియని వాళ్ళని పొట్టన పెట్టుకుంటున్నారు.ఆ తర్వాత పోలీసు వారి చేతుల్లో పడి కోర్టులలో శిక్షలకి గురవుతున్నారు.గురువుని గౌరవించని సమాజం వినాశకాలానికి గురవుతుంది.ఇది నిజం.గురువంటే భయం లేదు మరియు గౌరవం లేదు. ఇక చదువు, సంస్కారం ఎట్లా వస్తుంది?కొట్టొద్దు!తిట్టొద్దు! బడికి రానివాడ్ని ఎందుకు రావట్లేవు అని అడగొద్దు! చదవాలని, హోమ్ వర్క్ అని, కొట్టినా తిట్టినా టీచర్లదే తప్పు! 5వ తరగతి నుండే కటింగు స్టైలు, చినిగిన జీన్స్ గోడల మీద కూర్చోవడం. వెళ్ళే వారిని వచ్చే వారిని కామెంట్స్ చేయడం. అరేయ్ సార్ వస్తున్నారురా! అని అంటే, వస్తే రానియ్ అనే పరిస్థితి. దరిద్రం ఏంటంటే, కొంతమంది తల్లి దండ్రులే మావాడు చదవకున్నా ఏమి కాదు, మావాడిని మాత్రం కొట్టవద్దు అంటున్నారు. ఇంకొక విషయం ఏమిటంటే ఎవరు బాబు నీకు కటింగ్ చేయించినది అంటే మా నాన్న సార్ అంటున్నారు. పెన్ను ఉంటే పుస్తకం ఉండదు,పుస్తకం వుంటే పెన్ను వుండదు. కొనరు, తెచ్చుకోరు. భయం ఉండాలని రెండు దెబ్బలు వేద్దామంటే ఎటునుంచి పోయి ఎటువస్తాదో అని భయం. ఇవన్నీ చూస్తుంటే పిల్లల కంటే సార్లకే భయం ఎక్కువగా వుంది.కొట్టకుండా, తిట్టకుండా, భయం లేకుండా చదువు వస్తుందా...?భయం లేని కోడి బజారులో గుడ్డు పెట్టిందంట.అలానే ఉంది నేటి పిల్లల వ్యవహారం.స్కూల్లో తప్పుచేసినా కొట్టకూడదు, తిట్ట కూడదు, కనీసం మందలించ కూడదు ప్రేమతో చెప్పాలట.ఇదెలా సాధ్యమ్?మరి సమాజం ఎందుకు అలా చేయదు? మొదటి తప్పేకదా అని ఊరుకుంటుందా?మంచి నేర్పేవాళ్ళకి (స్కూల్లో) హక్కులుండవు. ప్రవర్తన మార్చుకో అని టీచర్ చిన్నప్పుడే కొడితే నేరం. వాడు పెద్దయ్యాక అదే తప్పు చేస్తే మరణం.తల్లిదండ్రులకు నా మనవి. పిల్లల్లో మార్పు కేవలం ఉపాధ్యాయుల తోనే జరుగుతుంది. ఎక్కడో ఒకటో అరో ఒకరిద్దరు టీచర్లు చేసిన తప్పులకు, అందరి ఉపాధ్యాయులకు ఆపాదించవద్దు. 90 శాతం టీచర్లు పిల్లలు బాగుండాలనే వ్యవహరిస్తారు.ఇది యదార్థం. ఇకనైనా ప్రతీ చిన్న విషయానికి టీచర్లను నిందించవలదు. మేము చదువుకునే రోజుల్లో కొంతమంది టీచర్లు మమ్మల్ని కొట్టేవారు.అయినా ఏనాడు మా పేరెంట్స్ వచ్చి టీచర్లను నిలదీయలేదు. మా బాగు కోసమే అని అనుకునేవారు. ముందుగా తల్లి దండ్రులు టీచర్ అంటే గౌరవం, భయం ఉండేటట్లు పిల్లలకు మానసిక తర్ఫీదు ఇవ్వాలని మనవి.తల్లి తండ్రులు ఒక్కసారి మీ పిల్లల భవిషత్ పై ఆలోచించండి..పిల్లలు చెడిపోవడానికి స్నేహితులు, ఫోన్లు, మీడియా 60 % , కానీ 40% మాత్రం తల్లి దండ్రులే..పిల్లల్ని గారాబం శృతిమించితే మొత్తానికే నష్టం వస్తుంది.. పిల్లల పట్ల మనం పాటిస్తున్న అజ్ఞానం, మూఢ నమ్మకాలు, స్వార్థం, అతి ప్రేమ వారిని చాలా వరకు బద్ధకస్తుల్ని చేస్తూ వారిని నాశనం చేస్తున్నారు.ఇప్పటి తరం 70% పిల్లలు..తల్లిదండ్రులు కారు, బండి శుభ్రం మంటే తుడవరు.మంచి నీళ్ళు, పాలు, కిరాణా సరుకుల కోసం బయటికి వెళ్ళమంటే వెళ్లరు.లంచ్ బ్యాగ్ లు, స్కూల్ బ్యాగులు శుభ్రం చేసుకోరు.కనీసం ఇంటి దగ్గర చిన్న చిన్న పనులలో సహాయం చేయరు.రాత్రి 10 గంటలలోపు పడుకుని, ఉదయం 6 లేదా 7 గంటలలోపు నిద్ర లేవరు.గట్టిగా మాట్లాడితే ఎదురు తిరగబడి సమాధానం చెబుతారు.తిడితే వస్తువులను విసిరి కొడతారు. ఎప్పుడయినా దాచుకోమని డబ్బులు ఇస్తే మనకు తెలియకుండా ఐస్ క్రీమ్స్, కూల్ డ్రింక్స్ , నూడుల్స్, ఫ్రెండ్స్ కి పార్టీలు, ఫ్రెండ్స్ కోసం గిఫ్ట్ కొనుగోలు చేస్తున్నారు.మైనర్ పిల్లలకి బైక్లు ఇవ్వడం వారు ఆక్సిడెంట్లకు చేయడం కేసులలో ఇరుక్కోవడం ఆడపిల్లలు అయితే తిన్న కంచం కూడా కడగటం లేదు.ఇల్లు ఊడ్చమంటే కోపాలు వచ్చేస్తున్నాయి.అతిథులు వస్తే కనీసం గ్లాసేడు మంచి నీళ్ళు ఇవ్వాలన్న ఆలోచన లేని అమ్మాయిలు కూడా ఉన్నారు.20 సంవత్సరాలు దాటినా చాలామంది ఆడపిల్లలకు వంట చేయడం రాదు.బట్టలు పద్ధతిగా ఉండాలంటే ఎక్కడలేని కోపం వీరికి.కల్చర్, ట్రెండ్, టెక్నాలజీ పేరిట వింత పోకడలు.వారిస్తే వెర్రి పనులు.మనమే పిల్లలచేత అవన్నీ చేయించడం లేదు.పై వాటికి కారణం మనమే. ఎందుకంటే మనకు అహం,పరువు మరియు ప్రతిష్టలు అడ్డొస్తున్నాయి.చూసేవాళ్లకు మనం మంచి హోదాలో ఉండాలి. రిచ్ లుక్, స్టేటస్ మెయింటైన్ చేయాలి అని భ్రమలో ఉన్నాం.గారాబంతో పెరిగిన వారు మధ్యలో మారమంటే మారడం అస్సలు జరగదు..వారిని కష్ట పెట్టమని కాదు ఇక్కడ చెప్పేది కష్టం గురించి తెలిసేలా పెంచండి.కష్టశీ, డబ్బు, సమయం, ఆరోగ్యం విలువ తెలియకపోతే.. వారికి జీవితం విలువ తెలియదు.ప్రేమతో, గారాబంగా మనం చేస్తున్న తప్పుల వలన కొందరు యువత 15 ఏళ్లకే ప్రేమ – దోమ అనటం,సిగరెట్స్, మందు, బెట్టింగ్, డ్రగ్స్, దొంగతనాలు, రేప్ లు, హత్యలు చేస్తున్నారు.మరికొంతమంది సోమరిపోతులా తయారవుతున్నారు..అభినయాలు కనపడడం లేదు, అణకువగా ఉండటం రాదు, సంస్కృతి, సంప్రదాయాలు పట్టించుకోవడం లేదు..ఇలాగే ఉంటే కొంత కాలానికి తల్లి దండ్రులను గౌరవించే పద్ధతి కూడా లేకుండా పోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు..భార్యకు వంట వండటం సరిగా రాదని నేటి యువత బిర్యానీలు, కర్రీ పాయింట్ ల వెంట పడుతూ చిన్న వయసులోనే గ్యాస్టిక్ అల్సర్, గాల్ బ్లాడర్ స్టోన్స్ , కిడ్నీ స్టోన్ ల బారిన పడుతున్నారు..మరొక ఫ్యాషన్ ఏమిటంటే పెరుగు మజ్జిగ తీసుకుంటే వాంతులు చేసుకోవడం. కొన్ని ఆహార పదార్థాలు ఎంత ఆరోగ్యకరమైన కూడా వాళ్లకు అనవసరం.కాలేజీ పిల్లలయితే సరిగ్గా ఒక పిడికిలి పట్టేంత టిఫిన్, లంచ్ చిన్న బాక్సు రైస్.. చాలామంది ఫ్రూట్స్ అసలు తినరు.గర్భవతులైన తరువాత వారి బాధలు వర్ణనా తీతం. టోటల్ మెడిసిన్ మీద డిపెండ్ అవ్వడం 100 లో 90 మంది సిజేరియన్ ద్వారా పిల్లల్ని కంటున్నారంటే వారి శారీరక పటుత్వం ఎంత పడిపోయిందో ఆలోచించండి. అలా ఉంటే పుట్టే పిల్లలు కూడాఏదో ఒక జన్యులోపంతో పుడుతున్నారు..3వ తరగతి పిల్లాడికి సోడాబుడ్డి లాంటి కళ్ళద్దాలు.5వ తరగతి వారికి అల్సర్, బీపీలు.10 వ తరగతి దాటేలోపు ఎన్నో ఆరోగ్య సమస్యలొస్తున్నాయి..వీటన్నిటికి కారణం మనం. మన పిల్లలను సరైన పద్ధతిలో పెంచక పోవడమే. అందుకే తల్లి దండ్రులు మారాలి.రేపటి సమాజానికి ఏమి నేర్పుతున్నామో ఒక్కసారి ఆలోచన చేయండి. సంస్కృతి సాంప్రదాయం అంటే ఏమిటి...?కేవలం గుడికి , దర్గాలకు వెళ్ళి పూజలు, ప్రార్థనలు చేసి మన సంస్కృతి సాంప్రదాయం అని పిల్లలకు అలవాటు చేస్తున్నాం అది మాత్రమే కాదు. సాంప్రదాయం అంటే అలా అనుకోవడం కొంత పొరపాటు..పిల్లలకు.. బాధ్యత, మర్యాద గౌరవం, కష్టం,నష్టం, ఓర్పు సహనం,దాతృత్వం,ప్రేమఅనురాగం, సహాయం,సహకారం,నాయకత్వం,మానసిక ధృఢత్వం,కుటుంబ బంధాలు అనుబంధాలు, దైవ భక్తి దేశ భక్తి కొంచెం కష్టమైనా సరే ఇవి తప్పక చిన్న వయసులోనే పిల్లలకు అలవాటు చేయాలి..మంది కోసం బ్రతకొద్దు మన ఆరోగ్యం, మన ఆనందం కోసం బ్రతుకుదాం.ఇవన్ని అలవాటు అయితే ఆరోగ్యం, మానసిక పరిస్థితి, సామాజిక స్పృహ, ఉత్తమ జీవన విధానం వారికి అందించిన వారమవుతాం..భావితరాల పిల్లల కోసం ,పిల్లలను మార్చే బాధ్యత మన అందరిపై కలదని ఓ సబ్ ఇన్స్పెక్టర్ తన బాధను వ్యక్తం చేశారు. కనీసం ఈ వార్త చదివి ఒక్కరు మారినా సంతోషమని ఆయన అన్నారు.

# అరకులోయలో అంగన్వాడీల రిలే దీక్ష



**అరకులోయ,ఫి బ్రవరి 23, మేజర్ న్యూస్:**సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం(ఐ సి డి ఎస్) అరకులోయ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడీలు సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ప్రధాన ద్వారం ముందు అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టిన అంగన్వాడీలు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టని పాలకులు, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అంగన్వాడీ వ్యవస్థను పటిష్టం చేయాలని 42 రోజులపాటు రిలే నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంలో అప్పటి ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దీక్ష శిబిరానికి వచ్చి ఇచ్చిన హామీ అమలు చేయాలంటూ నినాదించారు.అప్పటి హామీ అమలు కాకపోవడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 23, 24వతేదీల్లో నిరసన దీక్షలు చేపడుతున్నారని.రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రతిపక్ష హోదాలో ఇచ్చిన హామీ అధికారంలో వచ్చిన తర్వాత మర్చిపోయిన పరిస్థితి కనిపిస్తున్న నేపథ్యంలో ఇక్కడ రిలే నిరాహార దీక్ష చేపట్టిన చేపట్టినట్టు సిఐటియు మండల కార్యదర్శి జన్ని. భగత్ రాం తెలిపారు.పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీల వేతనాలు పెంచాలని,మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లు గా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అంగన్వాడి వ్యవస్థను పటిష్టం చేయాలని అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకుండా అంగన్వాడీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తుందని ఆయన విమర్శించారు. అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు రేయింబవళు కష్టపడి పని చేస్తున్నా వారి కష్టాన్ని గుర్తించి కనీస వేతనం చెల్లించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని భగత్ రామ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు దురియా. నిర్మల,కొర్రా. లక్ష్మి,పి .గౌరమ్మ ,కె.సీత ,టి.గౌరమ్మ,బి. భాగ్యలక్ష్మి,పి.లలితకుమారి,ఎస్.నాగమ్మ , ఎస్.శారధ తదితరులు పాల్గొన్నారు

## నషా ముక్త భారత్ అభియాన్ పై అవగాహన



**అరకులోయ,ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు నషా ముక్త భారత్ అభియాన్ పై సోమవారం అవగాహన కల్పించారు.జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్) ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కు మార్ నాయక్ సూచనల మేరకు మండలంలోని పద్మాపురం కూడలి వద్ద గల లీలాకుమారి బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ సెంటర్ ప్రధాన నిర్వాహకులు విద్యార్థినీ, విద్యార్థులకు నషా ముక్త భారత్ అభియాన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ ఎటువంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మాపురం మెడిటేషన్ సెంటర్ ప్రధాన నిర్వాహకురాలు లీలాకుమారి బ్రహ్మకుమారిస్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి విలువలతో కూడిన విద్య,మంచి ఆలోచన విధానం, ప్రముఖులు హర్షించే పనులు,మంచి గుణగణాలు, ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. వీటన్నిటిని మెడిటేషన్ ద్వారా సాధించగలమని చెబుతూ ఆమె అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు పి. నాగబాబు,వై.విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో హెవీ డ్రైవింగ్ లైసెన్స్ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### : జిల్లా ప్రజా రవాణా అధికారి ప్రవీణ

**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్టీసీ డిపో డ్రైవింగ్ స్కూల్ లో 12వ బ్యాచ్ హెవీ డ్రైవింగ్ లైసెన్స్ శిక్షణా కార్యక్రమం అనకాపల్లి జిల్లా ప్రజా రవాణా అధికారిని వి.ప్రవీణ చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. అనంతరం జిల్లా ప్రజా రవాణా అధికారి ప్రవీణ మాట్లాడుతూ ఈ డ్రైవింగ్ శిక్షణ ద్వారా రాబోయే రోజుల్లో డ్రైవింగ్ నందు మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చని, అత్యుత్తమ ఆధునిక సాంకేతికత తో కూడిన డ్రైవర్ల కొరతను అధిక మించడానికి ఆర్టీసీలో డ్రైవింగ్ స్కూల్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించుకుని మరింత మంది కి ఉపాధి పొందేటట్లు డ్రైవింగ్ నందు అత్యుత్తమ నైపుణ్యాలు నేర్పడం జరుగుతుంది అని తెలిపారు.రానున్న రోజులలో డ్రైవర్లుగా శిక్షణ పొందిన మహిళా డ్రైవర్లు మహిళా రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పొందడం లో అగ్రభాగాన నిలుస్తారని తెలిపారు. ఈ శిక్షణ లో మహిళలు ముందుకు రావడం శుభపరిణామమని,అందులో భాగంగా ట్రైనీ మహిళా డ్రైవర్ గా అనకాపల్లి డ్రైవింగ్ స్కూల్ లో శిక్షణ పొందుతున్న మణి అనే మహిళ ను అభినందించారు. ఇప్పుడు డ్రైవింగ్ శిక్షణ పొందబోయే మహిళలు మగవారికి ధీటుగా ఉపాధి పొందడంలో ముందు ఉంటారని కొనియాడారు.ఇప్పటి వరకు అనకాపల్లి ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ ద్వారా 173



మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని,వారు వివిధ చోట్ల ఉపాధి పొంది ఉన్నారని,ఇప్పుడు మరల 16 మందికి డ్రైవింగ్ నందు శిక్షణ పొందడానికి ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ కు రావడం శుభపరిణామమని తెలిపారు.ఇంకా ఎవరైనా ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ నందు శిక్షణ పొందడానికి ఆసక్తి ఉన్న యువతీ యువకులు అనకాపల్లి డిపో లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డిపో మేనేజర్ హనుమశ్రీ , అసిస్టెంట్ మేనేజరు గౌరి ,డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ రమణ ,డ్రైవింగ్ స్కూల్ అసిస్టెంట్ ఏ .వి. బాపునాయుడు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం పై అల్సత్వ్యం వద్దు..

**– సోమవారం పోలీసు పీజీఆర్ఎస్ కు 120 ఫిర్యాదులు – ఫిర్యాదుదారుల సమస్యను శ్రద్ధగా ఆలకించిన సిపి..శంఖబ్రత్రబాగ్చి – ప్రతి ఫిర్యాదును పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి – అధికారులకు స్పష్టమైన ఆదేశం**

విశాఖ క్రైం, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వేగవంతంగా పరిష్కరించడమే లక్ష్యంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నగర వాసుల్లో విశేష స్పందన వస్తుంది.సోమవారం పీజీఆర్ఎస్ వేదికలో నగర పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి మొత్తం 120 ఫిర్యాదులను స్వీకరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినిపించారు. భూ వివాదాలు,కుటుంబ తగాదాలు,మోసాలు, ఆన్‌లైన్ మోసాలు, బెదిరింపులు,ట్రాఫిక్ సమస్యలు,పాత కేసుల పురోగతిపై ఫిర్యాదులు వంటి అనేక అంశాలపై ప్రజలు తమ సమస్య ను వ్యక్తం చేశారు.ప్రతి ఫిర్యాదును సీపీ డా. శంఖబ్రతబాగ్చి వ్యక్తిగతంగా పరిశీలించి, ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడారు.సమస్యల స్వభావాన్ని తెలుసుకుని, సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేస్తూ,చట్టపరంగా వేగంగా పరిష్కారం చూపాలని సూచించారు.నిర్లక్ష్యం వహించినట్లయితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలే పోలీస్ శాఖకు ప్రథమ ప్రాధాన్యం. పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, నేరుగా కమిషనర్ కార్యాలయంలోనే సమస్యలకు పరిష్కారం చూపడమే ఈ వేదిక లక్ష్యం అని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అనేక పాత కేసులు మళ్లీ పరిశీలనకు వచ్చాయని,నిజమైన బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి





కార్యక్రమాలు ప్రజలు--పోలీసుల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డీసీపీ,ఏడీసీపీ లు,ఏసీపీలు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొని, ఫిర్యాదుల పరిష్కారంపై వెంటనే చర్యలు చేపట్టడానికి సంబత స్టేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# పరీక్ష రాసే విద్యార్థి అస్వస్థతకు గురి కావడంతో

**– వైద్యం చేయించిన డిఎస్పి శ్రీనివాసరావు – డ్రోన్ కెమెరాల పర్యవేక్షణ లోభారీ భద్రత మధ్య ఇంటర్ పరీక్షలులి**

నర్సీపట్నం ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్: నర్సీపట్నం జూనియర్ కళాశాలలో పరీక్ష రాసే విద్యార్థి అస్వస్థతకు గురికావడంతో డిఎస్పి శ్రీనివాసరావు వెంటనే స్పందించి తన సొంత వాహనంలో విద్యార్థిని ఆసుపత్రికి తీసుకెళ్లి ఆసుపత్రిలో జాయిన్ చేయించి వైద్య సేవలు అందించారు. కోలుకున్న వెంటనే విద్యార్థిని పరీక్ష హాలుకు తీసుకెళ్లి పరీక్ష రాసేటట్లు సహాయం చేశారు. నర్సీపట్నంలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష సెంటర్ల వద్ద పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశామని డిఎస్పి శ్రీనివాసరావు వెల్లడించారు.. అందులో భాగంగా పరీక్ష కేంద్రం చుట్టూ డ్రోన్ కెమెరాతో. పర్యవేక్షణ చేస్తున్నామని మాస్ కాపీ జరక్కుండా చర్యలు తీసుకుంటున్నామని నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు తెలియజేశారు. అందులో భాగంగా నర్సీపట్నం జూనియర్ కాలేజ్ వద్ద డ్రోన్ కెమెరా ద్వారా చుట్టుపక్కల పరిశీలించడం జరిగింది. విద్యార్థికి వైద్య సేవలు అందించి మానవత్వం చాటుకున్న డిఎస్పి శ్రీనివాసరావును విద్యార్థి తల్లిదండ్రులు. అక్కడ ఉన్న పలువురు డీఎస్పీను అభినందించారు.



# ఆక్రమణల నుంచి స్మశాన వాటికను కాపాడరూ!

**– జిల్లా కలెక్టరును కోరిన కొండుపాలెం గ్రామస్థులు**



సుమారు 50 ఏళ్లుగా వాడుకలో ఉన్న స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించుకొని, రెవెన్యూ రికార్డుల మాయతో దర్జాగా ఆక్రమించి సాగుచేసుకుంటున్న వారి నుంచి మా గ్రామ స్మశాన వాటికను కాపాడి తిరిగి శ్మశాన వాటికను ఏర్పాటు చేయాలని కొండుపాలెం గ్రామస్థులు సోమవారం జిల్లా కలెక్టరును ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) లో కోరారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 83 సబ్ డివిజన్ 30లోని స్మశానంలో పరిసర రైతుల కుటుంబాలు 50 నుంచి 60 ఏళ్ళ పైబడి నిర్వహించామని నేడు భూముల విలువ పెరగడంతో సదరు స్మశాన స్థలాన్ని రెవెన్యూ మాయచేసి ఆక్రమించేశారని వాపోయారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరపాలని రెవెన్యూ ఉన్నతాధికారులను ఆదేశించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో సుమారు 26 మంది రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం న్యాయవాదుల రక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**– బార్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్ట ప్రభాకర్**



**నర్సీపట్నం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. న్యాయవాది పవన్ కుమార్ పై పోలీసులు దాడిని నిరసిస్తూ సోమవారం నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం తమ విధులను బహిష్కరించారు. ఈ నెల 21 తేదీన ఒక కేసు విషయంలో కర్నూలు పట్టణ 4 వ పోలీసు స్టేషన్ కి వెళ్లిన తనపై సీఐ విక్రమ్ సింహా దాడి చేసి గాయపరిచారిని న్యాయ వాది పవన్ పై అధికారులు కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అద్యక్ష, కార్యదర్శులు మెట్టా ప్రభాకర్, అనిమిరెడ్డి శివ కృష్ణ మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో న్యాయ వాదిల పై దాడులు పెరగటం ఆందోళన కలిగిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం న్యాయ వాదులు కు రక్షణ కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో సీనియర్ న్యాయవాదిలు పొక్కునూరి నరసింహం,నాగేశ్వరరావు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కామిరెడ్డి సత్యనారాయణ, కె ఆర్ వి సత్యనారాయణ, బుల్లి దొర,అలివేలు మంగ తదితరులు పాలుగున్నారు.

# డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీకి 43 ఫిర్యాదులు

### - ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి



విశాఖపట్నం, ఫిబ్రవరి 23, విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమానికి 43 ఫిర్యాదులు వచ్చినట్లు సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కార్యక్రమంలో 43 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకువచ్చారు. ఇందులో ప్రధానంగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడిలో జాప్యం, విద్యుత్ కనెక్షన్ల ఎస్టిమేషన్లు, రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటులో ఇబ్బందులు, విద్యుత్ లైన్ల మార్పు, విద్యుత్ బిల్లులు, విద్యుత్ లైన్లు, స్తంభాల మార్పిడి, విద్యుత్ స్తంభాల మధ్య వైర్లు వేలాడుతుండడం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, తదితర సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా సీఎండీ పృథ్వీతేజ్ మాట్లాడుతూ 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు 9493681912 కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ టి.వనజ, సీజీఎంలు వి.విజయలలిత, ఎల్.దైవప్రసాద్, జీఎం ఎం.ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

### - డీఈఓ అప్పారావు నాయుడు



**అనకాపల్లి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థచే నిర్వహించబడుచున్న గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యాసంవత్సరానికి ప్రవేశ ప్రకటన విడుదల చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లాలో గల ఆంధ్రపదేశ్ గురుకుల పాఠశాల (బాలురు), నర్సీపట్నము, ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల (బాలికలు), అచ్చుతాపురంలో 80 సీట్లకు గాను, 6,7,8 తరగతులలో మిగులు సీట్లకు గాను, అదేవిధంగా రాష్ట్రంలో గల 10 గురుకుల కళాశాలలకు, 1 డిగ్రీ గురుకుల కళాశాలకు గాను దరఖాస్తులు ఆన్ లైనులో ఫిబ్రవరి 18 నుండి మార్చి 31వ తేది వరకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 24న జిల్లాలోగల వివిధ సెంటర్లలో నిర్వహించబడునని అన్నారు. మరిన్ని వివరాలకు 8712625026 ఫోను నెంబరు ను సంప్రదించగలరని తెలియజేశారు.

# సహకార సంఘాల ఉద్యోగుల నిరవధిక సమ్మె కొనసాగింపు



**ఆనందపురం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) పిలుపు మేరకు ఈ నెల 16వ తేదీ నుంచి సహకార సంఘాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఈ ఆందోళనకు సిఐటియు సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా ప్యాక్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జి. రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్. నారాయణరావు లు మాట్లాడుతూ జి.ఓ నెం.36ను వెంటనే అమలు చేసి 2019, 2024 సంవత్సరాలకు సంబంధించిన పెండింగ్ వేతన సవరణలు చేయాలని, అప్పటివరకు మధ్యంతర భృతి చెల్లించాలన్నారు. గ్రాట్యుటీ చట్టాన్ని అమలు చేసి చట్టప్రకారం గ్రాట్యుటీ చెల్లించడంతో పాటు ప్రస్తుతం ఉన్న రూ.2 లక్షల పరిమితిని తొలగించాలని, సహకార సంఘాల ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని, 2019 తర్వాత నియమితులైన సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, వారికి కూడా జి.ఓ నెం.36 అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగులకు కనీసం రూ.5 లక్షల ఆరోగ్య బీమా, ఉద్యోగి సర్వీస్‌లో మరణించిన పక్షంలో కుటుంబానికి రూ.20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరుతున్నారు. పలు సంఘాల్లో అమలు చేస్తున్న డ్యూటు పద్ధతిని రద్దు చేయాలని, పి.ఏ.సి.ఎస్‌లను బలోపేతం చేసి రైతులకు అందే సేవలను సహకార సంఘాల ద్వారానే అందించాలని పేర్కొన్నారు. షేరు ధనంపై కనీసం 6 శాతం డివిడెండ్ లేదా వడ్డీ చెల్లించాలని, సిబ్బంది బదిలీలను డి.ఎల్.ఎస్.ఎఫ్ ద్వారా పారదర్శకంగా నిర్వహించాలని, 'కెపాసిటీ టు పే' నిబంధనలకు సంబంధం లేకుండా జీతభత్యాలను డి.ఎల్.ఎస్.ఎఫ్ ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్స్, క్లర్కులు, కంప్యూటర్ ఆపరేటర్లను సీనియార్టీ ప్రాతిపదికన ఖాళీగా ఉన్న సీఈఓ పోస్టుల్లో భర్తీ చేయాలని, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్స్ నియామకాలను డి.ఎల్.ఈ.సి ద్వారా చేపట్టాలని కోరారు. పోరాటం ద్వారా తమ హక్కులను సాధించుకుంటామని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆనందపురం వేములవలస పిఏసిఎస్ చైర్మన్లు రౌతు నాగరాజు పాండ్రంకి అప్పలరాజు ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ప్యాక్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు జి. రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్. నారాయణరావు, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి టి. సన్యాసిరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు కె. కోటేశ్వరరావు, ఈసీ సభ్యులు ఎం. అప్పారావు, టి. కుమారి, కోశాధికారి డి.ఎం. జయరావు, అవతారం తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ యుగంలో పేరెంటింగ్ పై గీతంలో అవగాహన కార్యక్రమం



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గీతం ఉమెన్ ఎంపర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో " ఎంపవరింగ్ ఉమెన్ పేరెంటింగ్ ఇన్ ఎ డిజిటెల్ వరల్డ" అనే అంశంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ శిశు మానసిక వైద్య నిపుణుడు 40 సంవత్సరాలకు పైగా శిశు మానసిక ఆరోగ్య రంగంలో అనుభవం కలిగిన డాక్టర్ శేఖర్ శశిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తల్లిదండ్రులు పిల్లలతో భావోద్వేగపూర్వక సంబంంధం పెంపోందించుకుంటే వారి మొబైల్ స్క్రీన్ టైమ్‌ను తగ్గించవచ్చునని ఆయన పేర్కొన్నారు. పిల్లలు పై కఠిన నియంత్రణలు విధించడం కంటే స్కీన్ టైమ్‌కు బదులుగా ఇతర సృజనాత్మక కార్యకలాపాలను అలవాటు చేయాలని ఆయన సూచించారు. బయట క్రీడలు, సరైన నిద్ర, కుటుంబ సభ్యులతో మరియు స్నేహితులతో పరస్పర సంబంధాలు చదువులు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలు పిల్లల సమగ్ర ఆరోగ్యానికి అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. నిపుణులు సూచనలు ప్రకారం ఈస్ట్ 2 సంవత్సరాల లోపు పిల్లలకు ఎలాంటి స్క్రీన్ పరిచయం ఇవ్వకూడదు, 24-59 నెలల పిల్లలకు రోజుకు గరిష్టంగా ఒక గంటపాటు, అదీ తల్లిదండ్రుల పర్యవేక్షణలో మాత్రమే స్క్రీన్ టైమ్ ఇవ్వాలి. 7-12 సవంత్సరాల పిల్లలకు రోజుకు రెండు గంటలకు లోపుగా మాత్రమే స్క్రీన్ వినియోగం ఉండాలని ఆయన తెలిపారు. పిల్లలతో గౌరవప్రదమైన భాషలో మాట్లాడి, వారి భావోధ్వాగాలను గౌరవిస్తూ, నిరంతర స్క్రీన్ వినియోగం వల్ల జరిగే నష్టాల పై అవగాహన కల్పించాలని సూచించారు. మూడు సంవత్సరాల వయస్సు నుంచే పిల్లలలో గ్రహించే శక్తి ఉంటుందని ఈ కారణంగా ఆట పాటల వంటి ఇతర వ్యాపకాలపై దృష్టి మరలేటట్లు చూడాలని ఆయన సూచించారు. కార్యక్రమానికి గీతం మహిళా సాధికారిక విభాగం అధ్యక్షురాలు డాక్టర్ టి.తళ్లూరి మాధవి అధ్యక్షత వహించగా డాక్టర్ నివేధిత, డాక్టర్ స్వాతి చిక్కాల సంధానకర్తలుగా వ్యవహరించారు.

# భీమిలి జోనల్ కమిషనర్ గా విజయ్ కుమార్



**భీమిలి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా భీమునిపట్నం జోన్ 1కమిషనర్ గా మేకల విజయ్ కుమార్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతన కమిషనర్ కు సహచర సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. 2007 వ సంవత్సరంలో గ్రూప్ 1 బ్యాచ్ కి చెందిన విజయ్ కుమార్ ముంచంగిపుట్టు ఎంపీడీవో గా వృత్తి బాధ్యతలు చేపట్టారు.ఏడున్నర నెలలు అనంతరం భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ రూర్బన్ మిషన్ అరకు వ్యాలీ ఎంపిడిఓగా బదిలీ అయ్యారు. జాతీయ రూర్బన్ మిషన్ లో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు పంచాయతీలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. అరకులోయ మండలం పెదలబుడు గ్రామపంచాయతీ రాష్ట్రంలో ఎన్ఆర్ యుయం కు ఎంపికైంది. గ్రామీణ ప్రాంతాలను పట్టణ తరహా సదుపాయాలతో అభివృద్ధి చేసి వలసలను తగ్గించే ధ్యేయంగా చేపట్టిన జాతీయ రూర్బన్ మిషన్ కు పెదలబుడు గ్రామ పంచాయతీ అభివృద్ధికి వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పట్లో పెదలబుడు ప్రాంతాన్ని దత్తత తీసుకోవడం మరో విశేషం.తదనంతరం విజయనగరం జిల్లా ఎస్ కోట, విశాఖ జిల్లా పాడేరు మండలాలలో ఎంపీడీవో గా విధులు నిర్వర్తించారు. పాడేరు నుండి ఎన్నికలవేళ జిల్లా పరిషత్ కు తాత్కాలిక బదిలీపై ఏఓగా వెళ్లారు. స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ జిల్లా కోఆర్డినేటర్, ఇంచార్జ్ డిప్యూటీ సీఈవోగా బాధ్యతలు చేపట్టారు. 2022 సంవత్సరంలో జడ్పీ సీఈఓ గా జిల్లాల పునర్విభజన సమయంలో విధులు నిర్వర్తించారు. అక్కడనుండి పద్మనాభం ఎంపీడీవో గా పనిచేసి ఎన్నికల సమయంలో కాకినాడ జిల్లా శంఖవరం ఎంపీడీవో గా బదిలీపై వెళ్లారు. ఎన్నికల అనంతరం పద్మనాభం ఎంపీడీవో గా పనిచేస్తున్న సమయంలో 2025 సెప్టెంబర్ లో డిడిఓ గా పదోన్నతి పొంది వైఎస్ఆర్ జిల్లా ప్రస్తుత పోలవరం జిల్లా చింతూరు కు బదిలీపై వెళ్లారు. సుమారు అయిదు నెలల అనంతరం విశాఖ జిల్లా భీమ్నిపట్నం జోన్ వన్ కార్యాలయం కమిషనర్ గా బదిలీపై వచ్చారు. విధులు నిర్వర్తించిన సమయంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని అంచెలంచెలుగా ముందుకు సాగుతున్న విజయ్ కుమార్ సేవలు పలువురు ఆదర్శంగా తీసుకుని ప్రజలకు సేవలు అందించాలని కోరుతున్నారు.

# పోలీసుల అప్రమత్తతతో బాధితుడు కు న్యాయం..!

## - ద్వారక క్రైం పోలీసుల పనితీరు పై ప్రసంశలు





**విశాఖ క్రైం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** విశాఖ ద్వారక క్రైం పోలీసుల అప్రమత్తతతో విలువైన ఆభరణాలు సురక్షితంగా యజమానికి చేరాయి. రాజాం నివాసి పెరుమళ్ల ప్రసాద్ (36), తండ్రి సూరప్పడు, రాజాం నుండి విశాఖ వస్తున్న ఆర్టీసీ కాంప్లెక్స్‌కు చేరుకున్నారు. అక్కడి నుండి ఒక ఆటోరిక్షాలో ద్వారక బస్ స్టాప్ వరకు వెళ్లి దిగారు. అయితే దిగేటప్పుడు అనుకోకుండా తన సూట్‌కేస్‌ను ఆటోలోనే మర్చిపోయారు. ఆ సూట్‌కేస్‌లో సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు, దుస్తులు మరియు ఇతర వ్యక్తిగత వస్తువులు ఉండటంతో విషయం గుర్తించిన వెంటనే తీవ్ర ఆందోళనకు గురైన ఆయన ద్వారక క్రైమ్ పోలీస్ స్టేషన్ కు బాధితుడు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే మహిళ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ డిస్ప్యూట్స్ కానిస్టేబుల్ ఎన్. రాజు తక్షణమే స్పందించి బాధితుడిని సంప్రదించారు. సమీప ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించి ఆటో నంబర్‌ను గుర్తించారు. అనంతరం ఆటో డ్రైవర్‌ను ప్రశ్నించగా స్వచ్ఛందంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి సూట్‌కేస్‌ను అప్పగించారు. పరిశీలనలో 6 తులాల బంగారు ఆభరణాలు సహా అన్ని వస్తువులు యథాతథంగా ఉన్నట్లు నిర్ధారించబడింది. అనంతరం స్వాధీనం చేసిన ఆస్తిని ఫిర్యాదుదారునికి అప్పగించారు. పోలీసుల వేగవంతమైన చర్యలు, నిబద్ధతతో వ్యవహరించిన తీరుకు పెరుమళ్ల ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ద్వారక క్రైమ్ సబ్ డివిజన్ సీఐ చక్రధర్ ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# రీ సర్వేలో సర్వేయర్ల మాయాజాలం

## - కాసులిస్తే యాజమాన్యపు హక్కులు సైతం మార్పు
## - న్యాయం కోసం కలెక్టర్ను ఆశ్రయించిన బాధితులు



**అనకాపల్లి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** మండలంలోని సత్యనారాయణపురం గ్రామ రెవెన్యూ పరిధిలో నిర్వహిస్తున్న రీ సర్వే పనుల్లో సదరు సచివాలయ సర్వేయర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. తాతతండ్రుల నుంచి వారసత్వంగా వస్తున్న భూములను సైతం కాసులకు కక్కుర్తిపడి వారసులను కాదని మరొకరి పేరును నమోదు చేసేయడం గమనార్హం. వారసులు వారిస్తున్నా, అడ్డుచెబుతున్నా వేరొకరు పేరును రికార్డులలోకి తీసుకోవడం వెనుక లక్షల రూపాయల చేతులు మారాయని భాదితులు ఆరోపిస్తున్నారు. గ్రామ సర్వే నెంబర్ 378, 379, 380/2 లో గత 3 తరాల నుండి రికార్డు పరంగా పంపకం కాని సుమారు 5 ఎకరాల భూమిని మూడు కుటుంబాలకు చెందిన 12 మంది వారసులం భాగాలుగా విభజించుకొని ఎటువంటి విభేదాలు లేకుండా సాగుచేసుకుంటున్నామన్నారు. కాగా మా వాటాకు సంబంధించిన భూమికి సంబంధించి రియల్ ఎస్టేట్ బ్రోకర్ లు చనిపోయిన మా అమ్మ వారి వద్ద అప్పు తీసుకొని వేలి ముద్ర వేసినట్టు ఒక పేపరు సృష్టించి దాని ఆధారంగా మా బదులు అతని పేరు రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసుకోవడానికి కుట్ర పన్నారన్నారు. అసలు చట్ట బద్దంగా ఏవిధంగా కూడా పనికిరాని ఒక పేపర్ ఆధారంగా మా భూమిని అతనికి కట్టబెట్టడానికి సర్వేయర్ వరలక్ష్మి ప్రయత్నిస్తున్నారని, గత శుక్రవారం మా భూమినీ రీ సర్వే చేసే క్రమంలో సర్వేయర్ వరలక్ష్మి, మరొక బ్రోకర్ తో కలసి మమ్మల్ని బెదిరిస్తున్నారన్నారు. ముఖ్యంగా సర్వేయర్ వరలక్ష్మి దళారులను, రియల్ ఎస్టేట్ వారితో చేతులు కలిపి మా భూమీనీ వారికి కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. సుమారు 12 మంది వారసులం, మూడు కుటుంబాలు కలిసి నేటికి సాగు చేసుకుంటున్నామని, ఇప్పటివరకు ఎవరికి ఎటువంటి అమ్మకాలు చేయలేదని అడంగళ్ లో మూడోవ్యక్తి పేరును ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించినా సర్వయర్, వీఆర్వోలు స్పందించకపోవడంతో ఉన్నతాధికారుల దృష్టికి మా సమస్యలు వివరించుకునే అవకాశం కల్పించాలని, రీ సర్వేలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతున్నామన్నారు.

## బావికొండపై ఇమేజినోవేట్ కంపెనీకి కేటాయించిన భూములను వెనక్కి తీసుకోవాలి

### - కలెక్టర్ కు బుద్ధిష్టు మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** బావికొండ బౌద్ధ క్షేత్రం పై ఇమేజినోవేట్ క్యాంపస్ కు కేటాయించిన భూములను వెనక్కి తీసుకోవాలని కోరుతూ బుద్ధిష్టు మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధుల బృందం సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్ )లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. క్రీస్తుపూర్వం మూడవ శతాబ్దానికి చెందిన బావికొండపై ఆ కంపెనీకి భూములు కేటాయించడం వల్ల చారిత్రక ఆధారాలు కనుమరుగవుతాయని కలెక్టర్ కు తెలిపారు. బావికొండపైన, పరిసర ప్రాంతాల్లోనూ చారిత్రక ఆధారాలను వెలికితీసే నిమిత్తం ఎలాంటి పరిశోధనలు ప్రభుత్వం చేపట్టలేదని ఆయన దృష్టికి తెచ్చారు .దాన్ని కాపాడాల్సిన బాధ్యత పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్ పాల్గుణరావుకు ఉన్నప్పటికీ ఆయన చర్యలు చేపట్టడం లేదని తెలిపారు. ప్రైవేట్ కంపెనీలు ఎలాంటి తవ్వకాలు జరుపకుండా చర్యలు చేపట్టాలని పురాతన బౌద్ధ క్షేత్రాలను టూరిజం శాఖ పరిధి నుండి పూర్తిగా పరావస్తు శాఖకు అప్పగించాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ మాట్లాడుతూ బావికొండ క్షేత్రానికి పొడవునా సరిహద్దులో ఇమేజినోవేట్ కంపెనీ నిర్మాణాలను చేపట్టిందని, ఆ నిర్మాణాల కోసం భారీ వాహనాలు రాకపోకలు జరుగుతున్నాయన్నారు. దీనివల్ల చారిత్రక ఆధారాలు దెబ్బతింటాయన్నారు. ఇప్పటికే తొట్లకొండపై అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని , దానిపై హైకోర్టు స్టే ఉన్నప్పటికీ తగిన చర్యలు ప్రభుత్వం చేపట్టడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల ప్రతినిధులు రాంప్రభు , విజ్ఞానంద్ , మధుబాబు, బి. అప్పారావు, అల్లు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పటిష్ట పోలీస్ బందోబస్తు

## - ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలను విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో రాసేలా జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఒక ప్రకటనలో తెలిపారు. ?ఈ సందర్భంగా ఎస్పీ పరీక్షల నిర్వహణపై జిల్లాలోని పోలీస్ అధికారులకు, ఎస్.హెచ్.ఓ లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని 34 థియరీ పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడమైనదన్నారు. ?ప్రతి కేంద్రం వద్ద మహిళా అభ్యర్థుల తనిఖీ కోసం కచ్చితంగా ఒక మహిళా పోలీస్ కానిస్టేబుల్/హెడ్ కానిస్టేబుల్‌ను నియమించడమైనదన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత మండల మెజిస్ట్రేట్ల ద్వారా 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. ?పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జెరాక్స్ సెంటర్లను పరీక్షా సమయంలో మూసివేయాలని స్పష్టం చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిబ్బందిని మోహరించారు. ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఏకాగ్రత దెబ్బతినకుండా పరీక్షా కేంద్రాల సమీపంలో లౌడ్ స్పీకర్లు, డీజేలు, ఆర్కెస్ట్రాలు, బహిరంగ సభలకు అనుమతి లేదని ఎస్పీ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. పరీక్షలు ముగిసిన తర్వాత పేపర్లను భద్రంగా స్ట్రాంగ్ రూమ్‌లకు చేర్చే ప్రక్రియలో ఎస్కార్ట్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. సుమారు 26,644 మంది విద్యార్థులు హాజరవుతున్న ఈ పరీక్షల నిర్వహణలో ఏ విధమైన నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజినల్ డీఎస్పీ శ్రావణి, టౌన్ సీఐ ప్రేమ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మల్లవరంలో ‘ఉపాధి హామీ’ పనులు ప్రారంభం



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** మండలంలో మల్లవరం, నరేంద్ర పురం గ్రామంలో ఉపాధి హామీ పనులను సోమ వారం సర్పంచ్ పిన్నమరాజు వాసు, కూటమి నాయకులు ప్రారంభించారు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గర్ అండ్ అజీవికా మిషన్ ద్వారా చేపట్టిన కూలీలకు ఉపాధి లభిం చడమే కాక భూగర్భ జలాలు నిల్వ ఉండటానికి దోహద పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రావి కాసుబాబు, గొందేసి రమణ, చందక శివ, బాబి, వి ఆర్ పి రాజు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు



**పద్మనాభం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో సర్వేనెంబర్ 60-1 లో గత ప్రభుత్వ హయాంలో వేసినటువంటి ప్రభుత్వ కాలనీలో 275 ప్లాట్ లతో ఒక లేఔట్ వేయడం జరిగింది. అయితే ఇదే లేఔట్ లో సురాల శివన్నారాయణ భార్య అయినటువంటి సురాల దుర్గాభవాని అనే లబ్ధిదారునికి 54వ నెంబర్ గల ప్లాట్ లో ప్రభుత్వం ఒక పట్టా మంజూరు చేయడం జరిగింది. 54వ నెంబర్ ప్లాట్ లో నిర్మాణానికి అనుకూలంగా ఉన్నప్పటికీ, మాకు నిర్మాణానికి అనుకూలంగా లేదని, దానికి బదులుగా వేరే ప్లాట్ ని కేటాయించవలసిందిగా అప్పటి తహశీల్దార్ వేణుగోపాలరావుకి దరఖాస్తు చేసుకోవడంతో 276వ నెంబర్ గల ప్లాట్ నెంబర్ వేసి ఒక పట్టాను సృష్టించారు. అయితే 276వ నెంబర్ గల పట్టాలో 72 గజాలతో ఒక ప్లాట్ ని మంజూరు చేసినట్లు ఉండగా, 72 గజాలకు బదులుగా సుమారు 150 గజాల వరకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టి ఉన్నారు. నిర్మాణం పూర్తి చేసినప్పటికీ గృహ నిర్మాణ శాఖ అధికారులు ఈ 276వ నెంబర్ గల ప్లాట్ కు సంబంధించి ఎటువంటి జియో ట్యాగింగ్ చేయకపోగా, ప్రభుత్వం నుంచి లభించే సహాయం కూడా ఒక్క రూపాయి కూడా వాళ్లకు మంజూరు కాలేదు. అంతేకాకుండా పంచాయతీ నుండి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగిందని పంచాయతీ పన్ను కూడా వేయలేదు. ఈ అక్రమ కట్టడం అనధికార నిర్మాణం జరిగిందని, లేఔట్ లో ఈ 276వ నెంబర్ గల ప్లాట్ లేదని అధికారులు వెల్లడించారు. ఇందులో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే సురాల దుర్గాభవానికి కేటాయించిన 54వ నెంబర్ గల పట్టాను నిర్మాణానికి అనుకూలంగా లేదని 276వ నెంబర్ గల పట్టాను మంజూరు చేయడం అనేది కనీసం పంచాయితీలో సర్పంచ్ దృష్టికి తీసుకురాకపోగా, కనీసం గ్రామసభ కూడా నిర్వహించలేదు. పంచాయతీ నుండి ఎటువంటి తీర్మానం లేకుండా ఇలా రాజకీయ ఒత్తిళ్లకు లొంగి అధికారులు రికార్డులు తారుమారు చేసినట్లు స్థానికులు వాపోతున్నారు. దీనిపై పలు దఫాలుగా మండల తహశీల్దార్ కాకర ఆనందరావు, భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారి సంగీత్ మాథుర్, జిల్లా కలెక్టర్ కు పలు దఫాలుగా స్థానికులు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇది వాస్తవంగా అనధికారి నిర్మాణం అని రిపోర్ట్ రాయవలసిన రెవెన్యూ అధికారులు అంతా కలిసి కుమ్మక్కై, అనధికార నిర్మాణం చేపట్టినటువంటి సురాల దుర్గాభవానికి అనుకూలంగా రిపోర్ట్ రాయడం విశేషం. ఇలా అనధికార నిర్మాణాలకు కొమ్ము కాస్తున్న రెవిన్యూ అధికారులపై, నిబంధనలకు విరుద్ధంగా పట్టా ను మార్చినటువంటి అప్పటి తాసిల్దార్ వేణుగోపాలరావు లపై తగు చర్యలు తీసుకోవాలని సోమవారం విశాఖపట్నం కలెక్టర్ కు కంటుబోతు సత్యవతి ఫిర్యాదు చేశారు. ఎండార్స్మెంటు కూడా సూరాల దుర్గాభవానికి అనుకూలంగా ఇచ్చారని, వాస్తవంగా 72 గజాలకు బదులుగా సుమారు 15 గజాల వరకు నిర్మాణం చేపట్టగా, కేవలం 91 గజాలలో మాత్రమే నిర్మాణం చేపట్టారని రెవిన్యూ అధికారులు ఎండార్స్మెంట్ ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అది కూడా వాళ్లకు నోటీసు ఇచ్చామని అక్రమంగా కట్టినటువంటి 19 గజాల వరకు కాంపౌండ్ వాల్ తీసుకుంటే సరిపోతుందని, అధికారులే సలహా ఇస్తున్నారని ఫిర్యాదుల పేర్కొన్నారు.ఇలా అక్రమ కట్టడాలకు అధికారులు సహకరించటం వలన ఇదే లేఔట్ లో చాలా ఆక్రమణలు జరుగుతున్నాయని ఫిర్యాదులు పేర్కొన్నారు.

# మార్చి 14న మెగా లోక్ అదాలత్...

**– జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బెంచీల ఏర్పాటు – మెగా లోక్ అదాలత్ కు సన్నాహాలు పూర్తి – ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎల్ఎస్ఏ పిలుపు – వర్చువల్‌గా పాల్గొననున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి**




**క్రైం బ్యూరో, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ రాజీ కేసులు, బ్యాంకు రికవరీలు, మోటార్ ప్రమాద పరిహారాలు, చెక్కు బౌన్స్ తదితర వివాదాలకు త్వరిత పరిష్కారం చూపేందుకు వచ్చే నెల మార్చి 14న మెగా లోక్ అదాలత్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ ప్రకటించింది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని పరస్పర రాజీ ద్వారా వివాదాలకు ముగింపు పలకాలని అధికారులు కోరారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో జిల్లా న్యాయసేవా ప్రాధికార సంస్థ కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించనున్నారు. ఇందులో న్యాయవాదులు, ప్రభుత్వ శాఖల ప్రతినిధులు, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొని ప్రజలకు చట్టపరమైన సూచనలు అందించనున్నారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ప్రత్యేక లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేసి వివిధ రకాల కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించనున్నారు. ముఖ్యంగా బ్యాంకు రుణాలు, ట్రాఫిక్ చలానాలు, విద్యుత్ బకాయిలు, చెక్కు బౌన్స్ కేసులు, కుటుంబ వివాదాలు, మోటార్ ప్రమాద పరిహార దావాలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. మధ్యాహ్నం 4.30 గంటలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వర్చువల్ విధానంలో పాల్గొని అధికారులకు మార్గనిర్దేశం చేయనున్నారు. రాజీ ద్వారా పరిష్కరించిన కేసులకు తుది ఉత్తర్వులు జారీ చేసి సంబంధిత పక్షాలకు అందజేయనున్నారు. జిల్లాలో 14-03-2026న జరగనున్న ఈ మెగా లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించే లక్ష్యంతో అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు తమ కేసులకు సంబంధించి అవసరమైన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మునగపాక చెరువు కాలువ కు సిసి రోడ్ శంకుస్థాపన



**మునగపాక, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక చెరువు కాలువ సంబంధించి సిసి రోడ్ కి సత్తెమ్మ తల్లి గుడి నుండివెలగా వెంకట అప్పారావు గారి చేలో వరకు సిసి రోడ్డు వేయుటకు 13 లక్షల రూపాయలు సుందరపు విజయ్ కుమార్ గారి ఆశీస్సులతో నిధులు మంజూరు చేయడం జరిగినది ఈ యొక్క వర్కు గ్రామ ఉప సర్పంచ్, జనసేన నాయకులు బొడ్డేడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న వర్కును ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనసేన టెక్కలి పరశురాం,కాండ్రేకుల సంధ్య, మొల్లేటి సత్యనారాయణ,ఆడారి గణేష్,ఆడారి శ్రీకాంత్, మరియు చెరువుకాలవ రైతులు పాల్గొన్నారు

# సుమోటో సర్టిఫికెట్లు జారీ వేగవంతం చేయాలి



**రావికమతం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** సుమోటో సర్టిఫికెట్లు జారీ వేగవంతం చేయాలని డిప్యూటీ తాసిల్దార్ జి. అప్పలనాయుడు ఆదేశించారు. తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం వీఆర్వోలకు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమోటో సర్టిఫికెట్ జారీపై జిల్లా కలెక్టర్ నిశితంగా పరిశీలిస్తున్నందున వీలైనంత వేగంగా సర్టిఫికెట్లను పంపిణీ చేయాలని తెలిపారు. నీటి తిరువ నిర్దేశించిన సమయంలో గా వసూలు చేయాలని చెప్పారు. రీ సర్వేలో సరైన సమాచారం లేక పట్టాదారుగా నమోదైన ఎల్ పి ఎం నెంబర్లకు సంబంధించి హక్కుదారులను నిర్ధారించుకుని ఆన్లైన్లో నమోదుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్వై రమణబాబు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం

**– బ్లూ జెడ్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమానికి వస్తున్న నారా లోకేష్ కు ఘన స్వాగతం పలకాలి – రాష్ట్ర రహదారుల కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగు పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అధ్యక్షతన ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన మన యువ నాయకులు , యువగళం రథసారథి , తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ రాంబిల్లి మండలం లాలం కోడూరు పంచాయతీ లో సీతాపాలెం గ్రామంలో ఏర్పాటు కాబోతున్న బ్లూజెట్ పరిశ్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈనెల 28వ తేదీన విచ్చేయుచున్నారని, ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ విజయవంతం చేయాలని, కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, ముఖ్యంగా ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తెలుగుదేశం పార్టీ జిల్లా అనుబంధ కమిటీలను ఈ వారం రోజుల్లో పూర్తిచేసి, తెలుగుదేశం పార్టీ నీ ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ విధి విధానాలు వివరించాలని, తెలుగుదేశం పార్టీ మరింత బలంగా తయారు చేసేందుకు మరియు స్థానిక సంస్థలలో గెలిపియంగా పనిచేసేందుకు అధిష్టానం ఆదేశాల ప్రకారం గ్రామాల్లో పర్యటన చేస్తామని, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ పటిష్టంగా చేసేందుకు ఏర్పాటుచే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ , మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, లాలం భరత్, పెంటకోట విజయ్, గొర్లి శివన్నారాయణ మూర్తి, తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా కమిటీ సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్లు, ప్రధాన కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు

## గాజువాక రోడ్డులో చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ చంద్రశేఖర్ రావు



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:**పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అచ్యుతాపురం జంక్షన్ లో చోడపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యుడు ధర్మిరెడ్డి సన్యాసి నాయుడు (బాబు) తన తండ్రి జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక సీఐ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం రామన్నపాలెం గ్రామానికి చెందిన సూర్య ఆగ్రో ఏజెన్సీ షాపు అధినేత కీర్తిశేషులు ధర్మిరెడ్డి సూర్యనారాయణ ఎర్రబ్బాయి ప్రథమ వర్ధంతి సందర్భంగా గాజువాక రోడ్లో చలివేంద్రాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మిరెడ్డి డ్రీమ్స్ నాయుడు, చోడపల్లి ఎంపిటిసి లాలం శ్రీను, టిడిపి సీనియర్ నాయకులు సన్యాశి నాయుడు, 84 సన్నిబాబు, లాలం సత్తిబాబు, రఘు, వెంకటస్వామి నాయుడు, సుబ్రహ్మణ్యం, రాము, నాయుడు బాబు , గొలగాన అప్పారావు తదితరుల పాల్గొన్నారు.

## పూడిమడకలో బాల్య వివాహాల నిర్మూలనపై ఐసీడీఎస్ అవగాహన ర్యాలీ



**అచ్చుతాపురం ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్**..చిన్నారుల భవిష్యత్తు రక్షణ మనందరి బాధ్యత" -- సూపర్వైజర్ సుహాసినిఅచ్యుతాపురం:బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా పూడిమడక గ్రామంలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల్లో నినాదాలతో సాగిన ఈ ర్యాలీలో తల్లిదండ్రులు, మహిళా సంఘాల సభ్యులు, అంగనవాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సుహాసిని మాట్లాడుతూ, బాల్య వివాహాలు పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. చిన్న వయసులో వివాహం చేయడం వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, మానసిక వికాసంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు.చదువుకుని స్వయం సాధికారత సాధించాల్సిన వయసులో బాలికలను వివాహ బంధంలోకి నెట్టడం వారి భవిష్యత్తును చీకటిలోకి నెట్టడమేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని, బాల్య వివాహాల నిషేధ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

## సిరసపల్లి రమణ కుటుంబ సభ్యులనుపరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



**అచ్చుతాపురం ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:**మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ఈరోజు అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో నిర్వహించిన స్వర్గీయులు సిరసపల్లి రమణ గారి (వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు) పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, మరణించిన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబానికి ఈ కష్టకాలంలో పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దేశమశెట్టి శంకరరావు, ఎంపీపీ కోన బుజ్జి, సర్పంచ్ గంగిరెడ్డి లక్ష్మీ రాము, భీముని వెంకటేశ్వరావు, కో-ఆప్షన్ సభ్యుడు నర్మల కుమార్, జెడ్పీటీసీ లాలం రాంబాబు సిరసపల్లి సత్యనారాయణ,సిరసపల్లి రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం



**అచ్చుతాపురం ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్**బీప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని తల్లిదండ్రులు నమ్మకంతో తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించి మన ఊరి బడిని కాపాడుకుందాం అని తిమ్మరాజుపేట గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి శివబాపు నాయుడు అన్నారు. సోమవారం నాడు తిమ్మ రాజుపేట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వారి పోస్టర్ను ఆవిష్కరించారు. సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిలర్ మారిశెట్టి వెంకట అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలు ఉన్నాయని, కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించి ఉన్నత చదువులు చదివించాలని సూచించారు.గ్రామసభలు, గోడపత్రికల ద్వారా తల్లిదండ్రులలో అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఆలేటి వరలక్ష్మి, ఆడారి అనంతరావు, కర్రిఆదిబాబు, ఎల్లపు గోవిందు, ఆడారి నర్సింగరావు, శరగడం నాగార్జున, కర్రి నాయుడు చినబాబు

## అచ్చుతాపురంలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:**అచ్యుతాపురం ప్రశాంతి విద్యాసంస్థలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలను సజావుగా పూర్తి చేశారు. అచ్యుతాపురం ప్రశాంతి కాలేజ్, అచ్యుత కాలేజ్, ఏపీ రెసిడెన్షియల్, క్రైట్స్ కాలేజ్, అచ్యుపుతాపురం మునగపాక కేజీబీవీ కాలేజ్, ఉషోదయ, ఫస్ట్ ఇయర్ పరీక్షలకు మొత్తం 500 మంది విద్యార్థులు హాజరై ప్రశాంతంగా పరీక్షలు రాశారు. పరీక్షా కేంద్రంలో పర్యవేక్షణ కట్టుదిట్టంగా ఉండటంతో ప్రక్రియ అంతా నియమ నిబంధనలకు అనుగుణంగా జరిగింది. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతి యాజమాన్యం, అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. పరీక్షలు ముగిసిన అనంతరం విద్యార్థులు ఆనందంతో బయటకు వచ్చారు. ప్రశ్నాపత్రాలు సులభంగా ఉన్నాయని, సమయం సరిపడిందని పలువురు విద్యార్థులు తెలిపారు. కేంద్రాల వద్దకు వచ్చిన తల్లిదండ్రులు తమ పిల్లలను అభినందించారు.

## అప్పికొండ సాయి కుటుంబానికి వై ఆర్ ఏం యూత్ ఆర్థిక సాయం



**అచ్చుతాపురం ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:**ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన అప్పికొండ సాయి గారి కుటుంబానికి సాంత్వనగా వై ఆర్ ఏం యూత్ ఆధ్వర్యంలో రూ.21116/- ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ సహాయ కార్యక్రమం గ్రామంలో నిర్వహించబడగా, సాయి కుటుంబ సభ్యులు, గ్రామ యువత, స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబానికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు.వై ఆర్ ఏం యూత్ సభ్యులు స్వచ్ఛందంగా నిధులు సేకరించి ఈ సహాయాన్ని అందించడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. అప్పికొండ సాయి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ధైర్యం కలగాలని అందరూ ప్రార్థించారు.

## తాగునీటి కోసం స్మశానంలోని బోరు వద్దకు గ్రామ మహిళలు



**- పట్టించుకోని పంచాయతీ**

**- సంబందించిన అధికారులు**

**అచ్చుతాపురం ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:**అచ్చుతాపురం మండలం, దోప్పర్ల పంచాయితీ శివారు తిమ్మయ్యపేట గ్రామం గ్రామంలో తాగునీటి సదుపాయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిస్థితి ఎంత దయనీయంగా ఉందంటే, గ్రామస్తులు ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న స్మశానంలో ఉన్న బోరు వద్దకు వెళ్లి మంచినీరు తెచ్చుకుంటున్నారు.ఎండలు మండిపోతున్న వేళ మహిళలు, వృద్ధులు బిందులు మోసుకుని దూరం నడవాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు గ్రామానికి వచ్చి పరిస్థితి చూసి వెళ్లిపోవడమే తప్ప సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా వైసిపి గ్రామ అధ్యక్షులు బండారు రమణ మాట్లాడుతూ,"గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రమైంది. స్మశానంలో ఉన్న బోరు దగ్గరకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి రావడం బాధాకరం. అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో శాశ్వత తాగునీటి సదుపాయం కల్పించాలి. లేని పక్షంలో గ్రామస్తులతో కలిసి ఆందోళనకు దిగుతాం" అని హెచ్చరించారు. గ్రామ మహిళలు మాట్లాడుతూ మా తమ్మయ్య పేట గ్రామంలో 140 రేషన్ కార్డులు కలిగి ఉన్నారని జనాభాతో పోలిస్తే సుమారుగా 300 మంది ఉంటామని అయినా ఈ తాగునీటి సమస్య పది సంవత్సరాల నుండి ఉండేదని ముందు ప్రభుత్వంలో రెండు లక్షల వేలు నిధులు మంజూరు అయ్యే నిధులు సరిపోకపోతే మా గ్రామస్తులంతా ఏకమై మిగతా డబ్బులను ఏర్పాటు చేసుకొని మా ఊర్లో వాటర్ ట్యాంకు ఏర్పాటు చేసి వాటర్ ప్రాబ్లం లేకుండా చేసుకున్నామని కానీ గత కొన్ని సంవత్సరాలుగా పంచాయతీ సంబంధించి కట్టవలసిన కరెంటు బిల్లులను చెల్లించకపోవడంతో కరెంటు వైర్లు స్తంభం నుంచి తొలగించారని అప్పటినుండి ఇన్ని ఫిర్యాదు చేసిన సెక్రెటరీ పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఓ 15 రోజుల క్రితం స్థానిక ఎంపీడీవో చిన్నారావు కరెంటు ఏఈ శ్రీనివాసరావు ఇద్దరు కలిసి మా గ్రామంలో పర్యటించి సమస్యను పరిష్కారం చేస్తామని చెప్పి అధికారులు కూడా రాజకీయ నాయకులు మాటలు విని మా గ్రామానికి తాగునీరు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు ఇకనైనా సంబంధించిన అధికారులు దీనిపై దృష్టి సాధించి ఈ సమస్యకు పరిష్కారం చేసి మహిళలకు కష్టాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు ఈ సమస్య పరిష్కారం చేయవలసిందిగా గ్రామస్తులు కోరుచున్నారుగ్రామ ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యపై సంబంధిత శాఖలు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఖాజీపాలెంలో వైభవంగా ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్** :ఖాజీపాలెం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సాయంత్రం పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ

## జివిఎంసి పీజీఆర్ఎస్ లో 140 వినతులు

**– జివిఎంసి కమిషనరు కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 140 వినతులు వచ్చాయని జివిఎంసి కమిషనరు కేతన్ గార్గ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరం లో అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ లతో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న“ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 140 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 01, మధురవాడ జోన్ కు 28, ఈస్ట్ జోన్ కు 26, వెస్ట్ జోన్ కు 05, నార్త్ జోనుకు 08, సౌత్ జోన్ కు 13, పెందుర్తి జోన్ కు 10, అగనంపూడి జోన్ కు 04, గాజువాక జోన్ కు 11, అనకాపల్లి జోన్ కు 01, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 33 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జివిఎంసి అడ్మినిస్ట్రేషన్, అకౌంట్సు విభాగమునకు 19, రెవెన్యూ విభాగమునకు 13, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 72, ఇంజినీరింగు విభాగమునకు 25, మొక్కల విభాగమునకు 04, యుసిడి విభాగమునకు 02 కలిపి మొత్తంగా 140 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం కమిషనర్ అందరు జోనల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనరు పి.నల్లనయ్య, ప్రధాన ఇంజనీర్ పి వి సత్యనారాయణ రాజు,వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిసిపి ఏ.ప్రభాకర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి వాసుదేవ రెడ్డి,డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, కార్యదర్శి బి.వి.రమణ, ఎడిహెచ్ వాసుకి, స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, డిసీపీ లు, ఏసీపీ లు, యు సి డి ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. ప్రసన్న వాణి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ శాంతి కుమారి, ఎస్టేట్ ఆఫీసర్ పి.సన్యాసినాయుడు, బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపాలెంలో వైభవంగా ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** ఖాజీపాలెం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం నుండి స్వామివారికి అభిషేకాలు పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల భక్తులు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సాయంత్రం పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పీలా నర్సింగరావు, ఎంపీటీసి పీలా ధనలక్ష్మి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్ పీలా తులసీరామ్, సందీప్ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం సర్పంచ్ బి ఆర్ బి నాయుడు



**ఆనందపురం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలో తర్లువాడ పంచాయతీ యస్సి కోలనీ,పకృతివాని పాలెం లో ప్రజలు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని పంచాయతీ సర్పంచ్ బి.ఆర్.బి నాయుడు ని కోరడంతో ఆయన మండల పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు లు కలిసి విషయాన్ని భీమిలి యంయల్ఏ గంటా శ్రీనివాసరావు కి వివరించడం జరిగింది.యంయల్ఏ వెంటనే స్పందించి సిసి రోడ్డు నిర్మాణం పూర్తి చేయుటకై నిదులు విడుదల చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.మహాత్మా గాందీ జాతీయ ఉపాధి హామీ పథకం నిదులు క్రింద సిసి రోడ్డు నిర్మాణం కోసం పకృతివాని పాలెం కు 3 లక్షలు,ఎస్సి కోలనీ కి 10 లక్షలు నిదులు మంజూరు చేయడం జరిగింది.సోమ వారం నాడు సర్పంచ్ బి ఆర్ బి నాయుడు ,నాయకులు సిసి రోడ్డు నిర్మాణం కై కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేసారు.భీమిలి నియోజకవర్గం లో పాలన పై దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం లో స్థానిక యంయల్ఏ గంటా శ్రీనివాసరావు సంక్షేమం ,అభివృద్ధి రెండు కళ్ళు గా చేసుకొని ముందుకు నడిపించడం ఆయన చిత్తశుద్ధి పాలనకు నిదర్శనం అని పంచాయతీ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమం లో కాంట్రాక్టర్ బంకు రాజు,ఉప సర్పంచ్ పిల్లా సూరిబాబు,వార్డు సభ్యులు అక్కరమాని ఆది నారాయణ, పైలా వెంకట్రావు,నాయకులు సూర శివాజీ,తాట్రాజు అప్పల రామస్వామి,బాలి సన్నిబాబు,మజ్జి సన్యాసిరావు,కోండ్రు గణేష్,చందల నారప్ప,ఆంబోతు రాంబాబు,పల్లి రమణ ,మాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## భూములు ధరలు పెంచాలని మత్స్యకారులు వినతి



**నక్కపల్లి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్:** నక్కపల్లి మండలం రాజయ్య పేట గ్రామంలో ఏపీఐఐసీ వారు 2016లో భూములు సేకరించారు. అప్పుడు జిరాయితి భూమి 18 లక్షలు నష్ట పరిహారం చెల్లించారు. ఇప్పుడు కూడా అదే జిరాయితిభూమికి 18 లక్షలు నష్టపరహారం చెల్లిస్తానంటున్నారు. రాజయ్య పేట గ్రామంలో పది ఎకరాల జరాయితి భూమి ఉంది, దానికి ప్రస్తుతం ఉన్న రేటు 32 లక్షలు చెల్లిం చాలనీ ఆర్డిఓ కువినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు 10 వార్డ్ మెంబర్ మైలపల్లి మహేష్ బాబు,బి అప్పలరాజు, డి వీర్రాజు, డి స్వామి, డి తాతలు తదితరులు పాల్గొన్నారు.

## పొరపాట్లకు తావులేకుండా పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ

**– సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 23, మేజర్‌న్యూస్:** మార్చిలో నిర్వహించనున్న ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పరీక్షలు మార్చి 16 నుంచి ఏప్రిల్ 01వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, జిల్లాలో ఏర్పాటు చేసిన 133 పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్ తదితర ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేయాలని సూచించారు. ప్రతి కేంద్రం వద్దా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పర్యవేక్షణకు నియమించిన ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి నకిలీ, అక్రమాలకు తావులేకుండా చూడాలని ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రశ్నాపత్రాల భద్రత, సమాధాన పత్రాల సురక్షిత తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇదిలా ఉండగా పరీక్షలకు మొత్తం 30,633 మంది విద్యార్థులు హాజరవుతున్నారని పేర్కొన్నారు.

**– ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణకూ పక్కా ఏర్పాట్లు...**

ఇంటర్మీడియట్, ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షలతో పాటు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు కూడా పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 02 నుంచి 13వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరగనున్నాయని, ఈ పరీక్షలకు మొత్తం 1,247 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం 16 ప్రాథమిక కేంద్రాలు, 6 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఏఅలాగే ఎస్సెస్సీ ఓపెన్ స్కూల్ పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి 28వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లాలో మొత్తం 1,141 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, ఇందుకోసం 16 ప్రాథమిక సెంటర్లు, 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్షల నిర్వహణకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని, సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలు, భద్రత, మౌలిక సదుపాయాలు, ఇన్విజిలేషన్ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, నిబంధనల ప్రకారం నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు, ఏడీసీపీ అడ్మిన్ రాజ్ కమల్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, డీఎంఅండహెచ్వో జగదీశ్వరరావు, విద్యుత్ శాఖ ఈఈ లక్ష్మణరావు, ఐడపీఆర్ డీడీ సదారావు, ట్రెజరీ, పోస్టాఫీసు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.